రోజా మొక్కకు ముళ్లు, మొగ్గలుంటాయి. ముల్లు గుచ్చుకున్నప్పుడు నొప్పి కలుగుతుంది. మొగ్గలు లభ్యమైనప్పుడు ముఖం వికసిస్తుంది. ఈ వికార వికాసాలు ఆయా వ్యక్తుల మనోభావాలపై ఆధారపడి ఉంటాయి. పాలకులు చేసే చట్టాలు కొందరికి బాధ కలిగించవచ్చు. మరికొందరికి ఎంతో ఊరట కలిగించవచ్చు. అందుకే ఇలాంటి విషయాల్లో సమగ్రమైన అధ్యయనం చేసి తాము చేసే చట్టాల వల్ల ఎవరికి ఉపయోగం? మరెవరికి నష్టం? నష్టపోయిన వారిని ఎలా ఆదుకోవాలి? అమలులో సాధకబాధకాలు, సాధ్యా సాధ్యాలు, అసలు ఆ చట్టం అమలు చేసే సామర్థ్యం, అందుకు తగిన సిబ్బంది ఉందా? తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని పరిశీలించి చట్టం చేయాలి. పొగా కు ఉత్పత్తులను నియంత్రించే దిశగా కేంద్రం చేపడుతున్న చర్యలు, చేస్తున్న చట్టాలు ఏమేరకు అమలవుతాయనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మద్యపానం, ధూమ పానం రెండూ మానవజాతిని పట్టిపీడిస్తున్న భూతాలు. మద్యపానాన్ని పెంచి పోషిస్తూ యేడాది యేడాదికి పెంచుతూ ఆదాయ వనరుగా మల్చుకుంటున్న పాలకులు ధూమపానం విషయంలో కొన్ని చర్యలు చేపట్టేందుకు నడుం కట్టడం ఆహ్వానించ దగ్గ పరిణామమే. ఊపిరితిత్తుల కేన్సర్, కిడ్నీలకు సంబంధించిన ఎన్నో రోగాలకు ధూమపానం కేంద్ర బిందువని ఎందరో వైద్యనిపుణుల అధ్యయనాల్లో తేలింది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు నూట నలభైకోట్ల మంది ధూమపానంలో మునిగి తేలుతున్నారు. భారత దేశానికి సంబంధించి ఇరవైఐదు కోట్లకు పైగా రకరకాల పొగాకు ఉత్పత్తులకు అలవాటుపడ్డారు. ఇందులో బీడీ తాగేవారే ఎక్కువ ఉన్నారు. బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై, ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల వయసులోనే ఇది ఆరంభం కావడం ఆందోళన కలిగించే అంశం. దేశవ్యాప్తంగా కోట్లాది మంది ఇందువల్ల రోగాలబారిన పడుతుంటే లక్షలాది మంది అసువులు బాస్తున్నారు. ఈ పొగాకును పారద్రోలేందుకు గత రెండు, మూడు దశాబ్దాలుగా కేంద్ర పెద్దలు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. అందుకు అభినందించాల్సిందే. కానీ అందువల్ల జీవనోపాధి కోల్పోతున్న వారి కుటుంబాల గురించి పట్టించుకోకపోవడం దురదృష్టకరం. గతంలో బీడీ కట్టల మీద భయం కొల్పే పుర్రెబొమ్మ, శవం బొమ్మ ముద్రించాలని ఉత్తర్వులుజారీ చేశారు. దీంతో లక్షలాది మంది బీడీ కార్మికుల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. జీవనోపాధి కోల్పోతున్నామని ఆందోళనకు దిగి రోడ్లపైకి వచ్చారు. బీడీ పరిశ్రమ నేటికీ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాది మందికి బతుకుతెరువు ఇస్తున్నదనేది కాదనలేని సత్యం. అడవుల్లో ఉన్న లక్షలాది మంది గిరిజన కుటుంబాలకు బీడీ ఆకుల సేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటి. ఈ వాస్తవాలు పట్టించుకోకుండా బీడీ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నం చేయడం అవివేకం అనిపిస్తుంది. దీంతో వారంతా సంఘటితమై ఎదురు తిరగడం, రాజకీయ ఒత్తిడిలు తోడుకావడంతో విరమించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. మళ్లీ 2003లో ఒకసారి బహిరంగ ప్రదేశాల్లో ధూమపానాన్ని నిషేధిస్తూ చట్టానికి రూపకల్పన చేశారు. హోటళ్లు, ఆఫీసులు, ఇంకా ఎన్నో ఈ బహిరంగ ప్రదేశాల్లో చేర్చారు కానీ రోడ్ల విషయం విస్మరించారు. అంతేకాదు ఈ చట్టాన్ని ఎవరు అమలు చేయాలో? తదితర అంశాలు స్పష్టత లేకపోవడంతో కాగితాల్లోకే పరిమితమైపోయింది. ఇక ఇటీవల కాలంలో వీటన్నింటి కంటే అత్యంత ప్రమాదకరమైన హుక్కా కేంద్రాలు పెరిగి పోతున్నాయి. పొగాకుతోపాటు వీటిలో మత్తు మందులు కూడా కలుపుతున్నారు. పోలీసుల దాడుల్లో అప్పుడప్పుడు బయటపడుతూనే ఉన్నాయి. కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారు. అయినా ఇవి ఆగడంలేదు. సిగరెట్, బీడీ తది తర వినియోగంవల్ల ఎన్ని అనారోగ్య సమస్యలు వస్తాయో హుక్కాతో అంతకు మించిన భారీ నష్టం తప్పదని ప్రపంచ ఆరోగ్యసంస్థ పదేపదే హెచ్చరిస్తున్నది. నలభై ఐదు నిమిషాల పాటు హుక్కా పీలిస్తే వంద సిగరెట్లకు సమానమని అమెరికాకు చెందిన వ్యాధి నియంత్రణ కేంద్రం చేసిన పరిశోధనలో వెల్లడయింది. సిగరెట్ తాగిన వ్యక్తి కంటే హుక్కా పీల్చిన వ్యక్తి తొమ్మిది రెట్లు ఎక్కువగా కార్బన్ మోక్సైడ్ 1.7 రెట్లు నికోటిన్ ప్రభావానికి గురవుతున్నట్లు ఆ పరిశోధనల్లో బయటపడింది. హుక్కా పీల్చడం వల్ల నోరు, ఊపిరితిత్తులు, మూత్రాశయ కేన్సర్లు, గుండెసంబంధిత సమస్యలు తలెత్తే ప్రమాదం ఉన్నట్లు డాక్టర్లు చెబుతున్నారు. హుక్కా కేంద్రాలు ప్రస్తుతం నగరాలు, పట్టణాలను దాటి మండలాలను చేరుకుంటుండడం ఆందోళన కలిగించే అంశం. ఇంటర్మీడియేట్, డిగ్రీస్థాయి విద్యార్థులు కూడా ఈ హుక్కా కేంద్రాలకు ఆకర్షితులవుతున్నారు. భారత్‌లో హుక్కా వినియోగం గత పదేళ్లలో విపరీతంగా పెరిగినట్లు అధికార వర్గాలు కూడా అంగీకరిస్తున్నాయి. హుక్కాపై నిషేధం ఉన్నా అమలు చేయడంలో త్రికరణ శుద్ధి లేకపోవడంతో విస్తరిస్తుంది. చివరకు కొంతమంది శుభకార్యాల్లో జరిపేవిందుల్లో కూడా హుక్కాను ఏర్పాటు చేస్తున్నారు. ప్రభుత్వం ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. అంతేకానీ అమలు చేయలేని ఆచరణ సాధ్యంకాని చట్టాలుచేస్తే పెద్ద ప్రయోజనం ఉండదు. ధూమపానం విషయంలో కూడా అందువల్ల జీవనోపాధి కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయం చూపి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి.

# పౌర సమాజమే భ్రూణహత్యలపై పోరాడాలి!

**ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన గ్లోబల్ గోల్స్‌లో ఐదవదైన లింగ సమానవత్వం, మహిళా సాధికారత సాధ్యం కావాలంటే పాలకులు ఈ అమానవీయమైన పిండస్థ శిశు హత్యలనుసనేమిరా జరగకుండా అవస రమైన, చట్టపరమైన చర్యలను తీసుకోక తప్పదు. మహిళలపై వివక్ష చూపకుండా వారికిసమాన హక్కులను కల్పించినప్పుడు ఏ దేశ జిడిపిలోనైనా ఇరవైశాతం వృద్ధి సాధ్యమ వుతుందని ప్రపంచబ్యాంకు స్పష్టంగా చెప్తున్నవేళ మహిళలకు పుట్టుకలోనే సమాన హక్కులు లేకుండా చేస్తున్న భ్రూణహత్యలను నిరోధించడంతోపాటు మహిళలపై పెచ్చుమీరుతున్న అమానవీయ హింస, లైగింక దాడులను అరికట్టడానికి ప్రభుత్వాలు అన్నిచట్టపరమైన చర్యలు తీసుకోవాలి.**


డాక్టర్ నీలం సంపత్

స్త్రీ లేని మానవ జాతి జననమే లేదు. స్త్రీ లేకుండా ఈ జగానికి గమనమే లేదు. స్త్రీ లేకుండా అసలు సృష్టికి జీవమే లేదు. స్త్రీ లేకుండా అసలు సృష్టే లేదు. ప్రపంచంలో మానవ జాతి సృష్టికి మూలంగా భావించే స్త్రీ పురుషుల్లో ఒకరైన స్త్రీ సృష్టి కార్యంలో సగభాగం కాదు అంతకన్నా ఎక్కువగా మారి నవమాసాలు మోసి నూతన ప్రపంచ సృష్టిలో ప్రధాన భూమికను పోషిస్తున్న వైనం లోకవిదితమే. ఇటీవలే ప్రచురితమైన యూనిసెఫ్ నివేదిక ప్రకారం దేశంలో రోజుకు రెండువేలకుపైగా ఇల్లీగల్‌గా జరుగుతున్న గర్భస్థశిశు లింగనిర్ధారణ పరీక్షల ఫలితంగా కొనసాగుతున్న భ్రూణహత్యల నేపథ్యంలో 50 మిలియన్ల బాలికలు పిండస్థ దశలోనే ప్రాణాలు కోల్పోయి దేశ జనాభాలో చేరలేకపోతున్నారు. ఫలితంగా దేశంలో ప్రతి వెయ్యి మంది పురుషులకు 943 మంది స్త్రీలతో, స్త్రీ,పురుషుల నిష్పత్తిలో పెరుగుతున్న అంతర్యం అత్యంత ఆందోళన కలిగిస్తోంది. అదే మిగతా ప్రపంచ దేశాలలో వెయ్యి మంది పురుషులకు 1050మంది స్త్రీలతో అభిలషణీయమైన స్త్రీ పురుష నిష్పత్తి కొనసాగుతుండడం గమనార్హం. దీనికి కారణం పురుషాధిక్య పునాదులపై నిర్మించబడ్డ భారతీయ సమాజమే.ఆ ఆధిపత్య భావజాలమే ప్రధాన అవరోధంగా మారి బాలికల జననాన్ని అడ్డుకుంటుందనేది నిర్వివాదాంశమే. మనుధర్మస్మృతి ఆలంబనగా పుత్రులే వంశోద్ధారకులంటూ,మరణానంతరం వారు చితికి నిప్పంటిస్తేనే పుణ్యలోకాలు లభిస్తాయనీ లేనిపక్షంలో పున్నామ నరకం తప్పదనే భావజాలమొకవైపు, పెరిగి పెద్దదైంతర్వాత పరాయి ఇంటికి వెళ్లి అక్కడే జీవితాంతం గడుపుతూ అత్తారింటి సేవకే అంకితమయ్యే స్త్రీలు, పుట్టింటికి వరకట్నం రూపంలో అప్పులకు కారణమవుతారే తప్ప కుటుంబ అభివృద్ధికి ఏమాత్రం దోహదపడరనీ, ఫలితంగా వారు కుటుంబానికి ఆస్తిగా ఏనాడూ మారరనే భావన మరోవైపు, కుటుంబాలలో బాలికల పుట్టుకతోపాటు వారి శారీరక, మానసిక ఎదుగుదలకు అవసరమైన పోషణకు అడ్డొస్తున్నాయి.ఆధునిక వైద్యశాస్త్ర విజ్ఞానం పిండస్థ దశలోనే గర్భస్థ శిశువు ఆరోగ్యస్థితిని తెలుసుకోవడం కోసం చేసే స్కానింగ్ పరీక్ష అయిన ప్రి కన్సీవ్ అండ్ ప్రి నాటల్ డయాగ్నోసిస్ టెస్ట్ గర్భస్థ శిశువులకు ఆరోగ్యాన్ని ప్రసాదించే అపూర్వమైన వరంగా భావించక తప్పదు. కాని ఆచరణలో వ్యాపార దృక్పథంతో వ్యవహరిస్తూ వైద్య రంగంలో మానవీయ విలువలను సమాధి చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ వైద్యసంస్థలు, స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు డబ్బుల కోసం దొడ్డిదారిన గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలను చేస్తున్న నేపథ్యంలో పరీక్షలో పిండంగా ఉన్నది బాలికేనని నిర్ధారించిన మరుక్షణమే గర్భస్రావంతో అత్యంత కిరాతకంగా భ్రూణహత్యకు గురవుతూ బాలికలపట్ల శాపంగా మారుతుందని చెప్పక తప్పదు.ఈ అత్యంత హేయమైన హత్య నిస్సహాయురాలైన స్త్రీ గర్భంలోనే జరుగుతోంది. దానికి అత్తరూపంలో ఉన్న మరో స్త్రీ ఒత్తిడే ప్రధాన కారణంగా మారుతోంది. సదరు అమానవీయ చర్యపై కనీసం ఫిర్యాదు కూడా చేసే సాహసం చేయడానికి భయపడే మరో స్త్రీ అసహాయత కూడా దీనికి తోడవుతున్న నేపథ్యంలో ముగ్గురు స్త్రీలపై ఒత్తిడితో తల్లిగర్భంలోనే గర్భస్థ శిశువులపై పురుష ప్రపంచం కొనసాగిస్తున్న పాశవికహత్యాకాండ మానవతా వాదుల గుండెల్ని చిదిమేస్తోంది.నిజానికి గర్భస్థశిశువు ఏదైనా రోగంబారినపడి దాని ఎదుగుదల ఆగినప్పుడుసదరు రుగ్మతను శోధించడం కోసం మాత్రమే స్కానింగ్ చేయాల్సి ఉంటుందని వైద్యశాస్త్ర విలువలు తెలియచేస్తున్నాయి. ఈ క్రమంలో సదరు స్కానింగ్‌లో గర్భస్థశిశు లింగనిర్ధారణచేయడానికి ససేమిరా వీల్లేదు. మెడికల్ ఎథిక్స్ ప్రకారం కూడా ఏ గైనకాలజిస్ట్‌గాని, రేడియాలజిస్ట్ కానీ స్కానింగ్ సెంటర్



గాని గర్భస్థ శిశులింగ నిర్ధారణ చేసి బాలికో లేదా బాలుడోనని తల్లిదండ్రులకు చెప్పడానికి వీల్లేదు.ఆధునిక వైద్యశాస్త్ర విజ్ఞానంలో భాగంగా గర్భస్థశిశు ఆరోగ్యస్థితిని తెలుసుకోవడం కోసం మానవ మేధస్సు కనుగొన్న వైద్యపరికరాలలో ఓ వినూత్న పరికరమే అల్ట్రాసౌండ్ స్కానింగ్ మెషిన్.తల్లిగర్భంలో పిండంగా ఉన్న గర్భస్థ శిశువులు మానవ శరీర నిర్మాణ శాస్త్రంప్రకారం ఎదుగుతున్నాయో లేదో తెలుసుకోవడంకోసం స్కానింగ్ తప్పని సరైనప్పుడు స్త్రీ వైద్యనిపుణుల రిఫరెన్స్ ప్రకారమే స్కానింగ్ సెంటర్లలో గర్భిణీస్త్రీలకు స్కానింగ్ చేయడం పరిపాటి.రోగాన్ని శాస్త్రీయమైన పద్ధతిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కనుక్కోవడంద్వారా సదరు రోగంపై మెరుగైన చికిత్సతతో పోరాడే అద్భుతమైన అవకాశాన్నిస్తున్న ఈ స్కానింగ్ మిషన్లను ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ వైద్యసంస్థలు అనివార్యంగా తమ స్కానింగ్ సెంటర్లలో నెలకొల్పక తప్పడం లేదు. కాని ఆచరణలో మాత్రం మెజారిటీ వైద్యసంస్థలు, స్కానింగ్ సెంటర్లు గర్భస్థ శిశువు ఆరోగ్య స్థితిని తెలుసుకోవడం కోసంకాకుండా తమ డబ్బుల సంపాదన కోసమే గర్భస్థ శిశువుల లింగనిర్ధారణ చేసి తల్లిదండ్రులకు తెలియచేస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. కొన్ని చోట్ల గర్భస్థ శిశులింగనిర్ధారణ కోసం తల్లిదండ్రులు హాస్పిటల్స్‌పై స్కానింగ్ సెంటర్లపై భౌతిక దాడులకు పాల్పడుతుండడం బాధాకరం. ఫలితంగా గర్భస్థ శిశువులు బాలికలేనని నిర్ధారణ జరిగినతక్షణమే అబార్షన్ల రూపంలో భ్రూణహత్యలకు పూనుకుంటున్నారు. మానవజాతి మనుగడ పట్ల మహోపద్రవంగా మారిన ఈ గర్భస్థ శిశు హత్యాకాండను ఆపాలనే దృఢసంకల్పంతో ప్రభుత్వం 1994లోనే ఓ సమగ్ర చట్టాన్ని రూపొందించడం జరిగింది. ఈ చట్టాన్నిఉటంకిస్తూ అన్ని హాస్పిటల్స్, స్కానింగ్ కేంద్రాల్లో ఈ చట్ట ఉల్లంఘనపై పెద్దమొత్తంలో విధించబోయే జరిమానాలు, కఠిన శిక్షలు తెలియచేస్తూ హెచ్చరికల బోర్డులు పెట్టాలని ఆదేశాల నివ్వడం గమనార్హం. కానీ స్కానింగ్‌సెంటర్ల యజమానులు చట్టాన్నియథేచ్ఛగా ఉల్లంఘించడంతోపాటు మెడికల్ ఎథిక్స్‌ను తుంగలో తొక్కుతున్నారు.గర్భస్థ శిశుదశ నుండే జెండర్ వివక్షతో పోరాడుతున్న మహిళలు తమ పెంపకంలోనూ, పోషణలోనూ కుటుంబంలో అత్యంత దురదృష్టకరమైన వివక్షకు గురైనా తిరుగులేని పోరాటపటిమతో వాటన్నింటిని తోసిరాజంటూ ఓవైపు తల్లిగా,అత్తగా కూతురుగా, కోడలుగా కుటుంబపరమైన తమ సామాజిక బాధ్యతను విజయవంతంగా నిర్వర్తిస్తూనే మరోవైపు అత్యున్నత విద్యను ఆర్జిస్తూ బ్యాంకింగ్, బీమా లాంటి సేవా రంగాలతోపాటు కార్పొరేట్ రంగంలో శాస్త్ర సాంకేతిక రంగాలలో, రోదసీలో, క్రీడల్లో, రాజకీయ రంగంలో, పాలనా రంగంలో చివరకు సైన్యంలో సైతం అత్యున్నతస్థాయి ఉద్యోగాలు చేస్తూ పురుషులకు తామేమాత్రం తీసిపోమనే సత్యాన్ని రుజువు చేసుకుంటూ విజేతలుగా తమను తాము ఆవిష్కరించుకోవడం అభినందనీయమే. ఓవైపు సాంప్రదాయ ఉక్కు కౌగిలిలో చిక్కి విలవిల్లాడుతూ, మరోవైపు మనీఆకర్షణతో మానవీయ విలువలను సమాధి చేస్తున్న ఈ భ్రూణహత్యల తంతు ఆధునిక సమాజంలో పెట్రేగిపోవడానికి ప్రధానమైన కారణం నేటికీ మహిళలు అత్యంత హేయమైన జెండర్ వివక్షతో ద్వితీయ శ్రేణి పౌరులుగా కొనసాగుతుండడమేనని చెప్పక తప్పదు. అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా దూసుకెళ్లుతున్న మహిళలను గౌరవిస్తూ స్త్రీ పురుషుల నిష్పత్తిని అభిలషణీయమైన స్థాయికి చేరుకునేలా చర్యలు తీసుకోవాలి. లేని పక్షంలో మహిళల కొరతతో ఒక స్త్రీతో ఒకరికంటే ఎక్కువ మంది పురుషులు వైవాహిక బంధాన్ని పంచుకునే విపత్కర పరిస్థితులు సృష్టించబడి, సంఘజీవనం విధ్వంసానికి గురయ్యే ప్రమాదం లేకపోలేదు. భ్రూణహత్యలను నిరోధించే బాధ్యత ప్రభుత్వానిదేనని భావించకుండా కుటుంబమేకేంద్ర బిందువుగా పౌర సమాజం కూడా ఈ సామాజిక రుగ్మతపై ఓ నిర్మాణాత్మకమైన పోరాటానికి పూనుకోవాల్సిందే. ఇది జరిగినప్పుడే స్త్రీపురుషుల సమానవత్వంతో ఓఆదర్శ సమాజ నిర్మాణం జరుగుతుందని ప్రజలూ,ప్రజాస్వామికవాదులూ కలగంటున్నారు. మరోవైపు ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన గ్లోబల్ గోల్స్‌లో ఐదవదైన లింగ సమానవత్వం, మహిళా సాధికారత సాధ్యం కావాలంటే పాలకులు ఈ అమానవీయమైన పిండస్థ శిశు హత్యలనుసనేమిరా జరగకుండా అవసరమైన, చట్టపరమైన చర్యలను తీసుకోక తప్పదు. మహిళలపై వివక్ష చూపకుండా వారికిసమాన హక్కులను కల్పించినప్పుడు ఏ దేశ జిడిపిలోనైనా ఇరవైశాతం వృద్ధి సాధ్యమవుతుందని ప్రపంచబ్యాంకు స్పష్టంగా చెప్తున్నవేళ మహిళలకు పుట్టుకలోనే సమాన హక్కులు లేకుండా చేస్తున్న భ్రూణహత్యలను నిరోధించడంతోపాటు మహిళలపై పెచ్చుమీరుతున్న అమానవీయ హింస,లైగింక దాడులను అరికట్టడానికి ప్రభుత్వాలు అన్నిచట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ●

నొప్పించే మాటలు, అసూయ, దురాశ, కోపం వంటి దుర్లక్షణాలు మానండి. అదే న్యాయ సంగతమైన మార్గం అవుతుంది.



తిరుక్కురళ్

మీలో మార్పురావడం అన్నది ఎంత కఠినమైన విషయమో తెలుసుకోండి. అప్పుడు ఇతరుల్ని మార్చడం అన్నది ఎంత కష్టమైనదో మీకు తెలుస్తుంది.



జాకబ్ బ్రౌనీ

# ప్రజావాక్కు



### ఎస్జీటీ ఉపాధ్యాయులకు పరీక్ష విధులు వద్దు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలలో అధిక భాగంస్కూళ్లలో ఒకరులేదా ఇద్దరు ఎస్జీటీ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. ఈ ఎస్జీటీ ఉపాధ్యాయులకు మార్చ్, ఏప్రిల్‌నెలల్లో ఇంటర్మీడియేట్ పరీక్షల ఇన్విజిలేషన్ డ్యూటీలు,పదవ తరగతి పరీక్షల ఇన్విజిలేటర్,స్పాట్ వాల్యూయేషన్ విధులు కేటాయిస్తున్నారు. అందువల్ల ప్రాథమిక పాఠశాలలు సింగిల్ టీచర్స్ స్కూల్స్ అవుతాయి. దీంతో ఆయా ప్రాథమిక పాఠశాలల్లో విద్యాబోధనకు ఆటంకం కలుగుతున్నది. ఇదిగమనించిన రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఇంటర్మీడియేట్ పరీక్షల విధుల నుంచి ఉపాధ్యాయులను తొలగించి ప్రాథమిక పాఠశాలల్లో విద్యాబోధనకు ఆటంకాలులేకుండా చేశారు. రాబోవు రోజుల్లో ఎస్జీటీ ఉపాధ్యాయులను పదవ తరగతి పబ్లిక్ పరీక్షల విధులకు ఉపయోగించడం వల్ల ఆయా ప్రాథమిక పాఠశాలల్లో విద్యాబోధనకు ఆటంకం కలుగుతుంది.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### అతని కంటే ఘనుడు

చిరంజీవి తాను స్థాపించిన ప్రజారాజ్యం పార్టీని నడిపించలేకపోయారు.ఎన్నికలలో గెలిపించలేకపోయారు. ఆ తరువాత కాంగ్రెస్‌పార్టీలో చేరి ఆపార్టీకి కూడా ఉపయోగపడలేకపోయారు. ఇక చేసేదేమీలేక రాజకీయాల నుంచి తప్పుకుని మళ్లీ సినిమాల్లో నటిస్తూ బిజి అయిపోయారు. చిరంజీవి తమ్ముడు తాను పోటీచేసిన రెండు చోట్లా దారుణంగా ఓడిపోయారు.అయితే ఏంటి?2024 ఎన్నికలలో తన తఢాకా చూపిస్తానంటున్నారు. జగన్‌పై నిత్యం విమర్శలు చేస్తూ దూసుకుపోతున్నాడు. జగన్‌మోహన్ రెడ్డిని ఓడించడం, జనసేనను గెలిపించటమే పవన్ లక్ష్యంగా పెట్టుకుని ముందుకుసాగిపోతున్నారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### జోలికి పోకూడదు

మత్తుపదార్థాలవాడకంతో మెదడునియంత్రణ కోల్పోతుంది. నేరాలకు పాల్పడే పరిస్థితి ఏర్పడుతుంది. ఒకసారి వినియోగించినా ప్రమాదమే. దాన్నుంచి బయటపడటం ఎవరికి సాధ్యంకాదు. మాదకద్రవ్యాలకు ఎవరూ బానిసలు కాకూడదు. బానిసలుగా మారితే జీవితాలే దుర్భరమవుతాయి. ఎవరూ వాటి జోలికి పోకూడదు.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### అధికార యావ

తెలంగాణ శాసనసభ ఎన్నికల ప్రచారంకోసం ఢిల్లీనుంచిబిజెపి అగ్రనేతలు,ఆ పార్టీకి చెందిన ముఖ్యమంత్రులు ఒకరి తరువాత మరొకరు రాష్ట్రానికి క్యూకట్టారు.తమ పార్టీని గెలిపించుకోవటం కోసం ఎన్నో ప్రయత్నాలు చేశారు. టక్కుటమార గజకర్ణ,గోకర్ణ విద్యలెన్నిటినో ప్రదర్శించారు. అప్పటి బిఆర్ఎస్ సర్కార్‌ని తీవ్ర పదజాలంతో విమర్శించారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చేస్తోందన్న ప్రసంగాలు చేశారు. అదంతా అయిపోయింది. ఇక ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల హడావుడి మొదలయింది. ఢిల్లీ నుంచి బిజెపి అగ్రనేతలు, ఆపార్టీ ముఖ్యమంత్రులు మరోకసారి రాష్ట్రానికి రావటానికి రెడీ అవుతున్నారు. ఆ పార్టీకి చెందిన రాష్ట్ర నాయకులు చాలా రోజుల క్రితమే విజయం పేరుతో గ్రామాల్లో, నగరాల్లో పట్టణాల్లో తిరుగుతూ ప్రచారం చేసుకోవడం మొదలు పెట్టారు. ఇదే పాదయాత్రలు, బస్సుయాత్రలు, రథయాత్రలుచేస్తూ పార్టీగెలుపు కోసంతీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### హిందీ అభ్యర్థులకు న్యాయం చేయాలి

డిఎస్సీ ఉపాధ్యాయ నియామకాలకు కావలసిన విద్యార్థులకు సంబంధించి తెలంగాణ విద్యాశాఖ జీవో ఎంఎస్‌ను విడుదల చేసింది. ఇందులో హిందీ ఉపాధ్యాయులకు సంబంధించిన విద్యార్హతలలో హిందీకోర్సులను పేర్కొనకపోవడం వల్ల వేలాది హిందీ పండిత అభ్యర్థులు డిఎస్సీ రాయడానికి అవకాశం కోల్పోతున్నారు.వాస్తవానికి ప్రభుత్వమేహిందీ పండిత శిక్షణకు హిందీకోర్సులు అయినటువంటి విద్వాన్, ప్రవీణ,ఇతర కోర్సులను అర్హతగా పేర్కొని ఇప్పుడు వారిని అనర్హతగా పేర్కొనడం వల్ల వేలాది హిందీ అభ్యర్థులకు జీవో ఎంఎస్ శాపంగా మారింది.అందరిని డిఎస్సీ రాయడానికి అర్హులుగా పేర్కొని వారికి న్యాయం చేయాలి.

-జాకీర్ పాషా, మహబూబ్‌నగర్‌జిల్లా

### బస్సు షెల్టర్లకు పేర్లు పెట్టాలి

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్న సిటీబస్సు ప్రయాణికుల కోసం నగరవ్యాప్తంగా బస్సు షెల్టర్లు ఏర్పాటు గావించబడినవి. ప్రయాణికులకు ప్రదేశం ప్రాంతం తెలియక అయోమయానికి గురి కావాల్సి వస్తుంది. ఈ షెల్టర్లకు ప్రదేశం, ప్రాంతం సూచించే పేర్లతోపాటు ఇరువక్కల ఉన్నప్రదేశం, ప్రాంతం సూచికలు ఏర్పాటు చేస్తేచేరవలసిన గమ్యస్థానాల గురించి అవగాహన కలుగటమే కాకుండా ప్రస్తుతం ఉన్న ప్రదేశం గురించి తెలుస్తుంది.

-దండంరాజు రాంచందర్ రావు, పాతబోయినపల్లి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఉద్యోగుల భద్రత యజమానుల బాధ్యత

డి.జె.మోహన్‌రావు

మనదేశంలో ప్రతి సంవత్సరం మార్చి నాలుగు నుండి పది వరకు జాతీయ భద్రతా వారోత్సవాలు జాతీయ భద్రతా మండలి (నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ యన్.యస్.సి) ఆధ్వర్యంలో నిర్వహించబడతాయి. కార్యాలయ భద్రత, మానవ ఆరోగ్య భద్రత, పర్యావరణ భద్రతతో సహా అన్ని రంగాల్లో భద్రతా ప్రమాణాలు గురించి అవగాహన కల్పిస్తారు. సామాజిక, పాలన ఎక్సలెన్స్‌కోసం సేఫ్టీ లీడర్‌షిప్‌పై దృష్టి పెట్టండి అనే థీమ్ ఈ సంవత్సరం తీసుకోబడింది. రాష్ట్ర ప్రభుత్వాలు, యజమానుల సంస్థలు, కార్మిక సంఘాలు, సంబంధిత సంస్థల సహకారంతో భారత ప్రభుత్వ కార్మిక,ఉపాధిమంత్రిత్వ శాఖ 1965 డిసెంబరు 11 నుండి 13 వరకు ఢిల్లీలో నిర్వహించిన పారిశ్రామిక భద్రతపై మొదటి సదస్సుధృవీకరించింది. జాతీయ రాష్ట్ర భద్రతా మండలి ఏర్పాటుకు అనుకూలంగా నిర్ణయం తీసుకున్నారు. జాతీయ స్థాయిలో భద్రత, ఆరోగ్యం, పర్యావరణంపై స్వచ్ఛంద ఉద్యమాన్ని రూపొందించడానికి, అభివృద్ధి చేయడానికి, కొనసాగించడానికి 1966 మార్చి 4న భారత ప్రభుత్వ కార్మిక మంత్రిత్వశాఖ జాతీయభద్రతా మండలిని ఏర్పాటు చేసింది. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో ఒకటైన పరిశ్రమ,ఆవిష్కరణ, మౌలిక సదుపాయాలు అనే లక్ష్యాన్ని సాధించడానికి నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రాధాన్యత ఇస్తుంది. ప్రాణ నష్టం, మానవ బాధలను నివారించడానికి, తగ్గించడానికి ఇది ప్రధానంగా అగ్నిభద్రత, విద్యుత్ భద్రత, నిర్మాణ భద్రతతో సహా భద్రతా ఆడిట్, ప్రమాద అంచనా డిజైన్, ఇంజినీరింగ్ సమస్యల అధ్యయనం అత్యవసర నిర్వహణ ప్రణాళిక, సేఫ్టీ రేటింగ్ సిస్టమ్ రంగాలలో కన్సల్టెన్సీ సేవలను అందిస్తుంది. ఒకదేశం ఆర్థికాభివృద్ధికి అక్కడ పరిశ్రమలు ఊతం ఇస్తాయి. ఒక పరిశ్రమల లేదా సంస్థలో పనిచేస్తున్న కార్మికులు లేదా ఉద్యోగులు అన్నివిధాలుగా భద్రంగా ఉంటే నాణ్యమైన ఉత్పత్తి లేదా సేవలు అందుబాటులోకి వస్తాయి.గాయాలు, ప్రమాదాలు లేని పనివాతావరణం ఉద్యోగులను ఆకర్షిస్తుంది. ఉత్పాదకతను మెరుగుపరచడానికి సురక్షితమైన పని వాతావరణాన్ని సృష్టించడం యాజమాన్యాలబాధ్యత.ఎక్కడైనా భద్రత,ముందు జాగ్రత్త చర్యలు అత్యంత ప్రాధాన్యతనిస్తాయి.ధైర్యాన్ని, సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి మంచి సురక్షితమైన పని వాతావరణాన్ని నిర్వహించడానికి ఉద్యోగుల భద్రతముఖ్యం.ఇది కంపెనీ వృద్ధికి, లాభదాయకతకు దోహదంచేస్తుంది. భద్రతకు ప్రాధాన్యత ఉన్నప్పుడు ఉద్యోగి పనితీరు,కంపెనీ వృద్ధిలో బూస్ట్‌ను చూస్తాం.ఉద్యోగుల భద్రత అనేది కార్మికుల భద్రతను నిర్ధారించడానికి కార్యాలయంలో సురక్షితమైన పరికరాలు, సురక్షితమైన విధానాలను చేర్చడం ద్వారా ఉద్యోగులకు సురక్షితమైన పని వాతావరణాన్ని అందించడాన్ని సూచిస్తుంది.ఉద్యోగులకు భద్రతా విధానాలులేకపోవడం చట్టపరమైన,ఆర్థిక పరిణామాలను కలిగి ఉంటుంది. ఉద్యోగులు, యజమానులు ఇద్దరికీ సురక్షితమైన పని వాతావరణం అవసరం. కార్యాలయాల్లో భద్రతను కలిగి ఉండటం ఉద్యోగులందరి హక్కు. ●

# శాస్త్ర జ్ఞానాభివృద్ధే దేశానికి ఊపిరి


డా॥ కత్తి పద్మారావు

భారతదేశంలో శాస్త్రజ్ఞాన ఉద్యమం ఊపందుకుంది. దానికి కారణం దేశంలో పెరుగుతున్న విద్యాస్ఫూర్తి. శాస్త్రజ్ఞానాభివృద్ధి మనదేశఆర్థిక సంపదకు జీవనాడి అవుతుంది.నేడువిద్యార్థులలో శాస్త్రజ్ఞానం పట్ల ఎంతోఆసక్తి పెరుగుతుంది. భారతదేశంలో అనాధిగా భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం, జీవశాస్త్రం, వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం అభివృద్ధి చెందుతున్నాయి. భారత దేశంలో జ్ఞానం అంటే ఆధ్యాత్మికం అనుకుంటున్నారు.అది సరైన ఆలోచనకాదు. మనంమనల్ని సరిగా నిర్మించుకోవాలంటే భౌతికవాద అవగాహనే ముఖ్యమైంది. జ్ఞానేంద్రియాలకు పదును పెట్టడం అంటే మనలో ఉన్న ఒక జిజ్ఞాసను మేల్కొల్పవలసి ఉంది. ప్రతి మనిషిలో ఒక వివేచనాపరుడు ఉంటాడు.ఒక జిజ్ఞాసువు, ఒక తాత్వికుడు ఉంటాడు. ఓ కళాకారుడు, ఓ కవి, ఓ విద్వాంసుడు ఉంటారు. వాళ్లను నిద్రలేపాలి. వారికి కావాల్సిన ఉపపత్తులు ఇవ్వగలగాల్సి ఉంది. ప్రతి తల్లితండ్రి నా కొడుకు గొప్ప ఇంజినీర్, డాక్టర్, ఐఎఎస్, ఐపిఎస్ కావాలి అనుకోవడం సహజ విషయమైతే ప్రతి మనిషిలోనూ ఉండే సహజ గుణాల గురించిఅవగాహన కలగాలంటే భారతీయ తత్వశాస్త్రంలోని చార్వాక, సాంఖ్య, జైన, బౌద్ధదర్శనాలు చదవ వలసి ఉంది.మనిషిలో ఎక్కువప్రతిభలు నిక్షిప్తమై ఉంటాయి. వాటిని బయటకు తీయకుండా క్రోధము,మాత్సర్యం, బీభత్సం, ద్విగుణాలను ఉద్దీపన చేయడంవలన వారు నేరస్తులవుతున్నారు. మరొక మనిషిని పీడించే గుణాలు వస్తున్నాయి. భారతదేశంలో శాస్త్రజ్ఞానాభివృద్ధికి విద్యార్థుల్లో ఉన్న ఆసక్తికి తగిన నిధులు కేటాయించడంలేదు. ఈ నిధులు కేటాయించడమే కాక అన్ని జిల్లా,మండల, గ్రామ,కేంద్రాలలో విజ్ఞాన మందిరాలు నిర్మించవలసిన అవసరం ఉంది. మరోపక్క కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల శాస్త్రీయ జ్ఞానానికి భిన్నంగా పాఠ్యాంశాలలో డార్విన్, పరిణామ సిద్ధాంతాన్ని తొలగించడం ఆందోళన కలిగించే విషయం. ఈ విషయంగా శాస్త్రజ్ఞానాన్ని బోధించే ఉపాధ్యాయులు,అధ్యాపకులు ఆందోళన చెందుతున్నారు. ఈ లక్ష్యంతోనే జాతీయ విద్యావిధానం 2020 సైతం పాఠశాల విద్యలోపాఠ్యాంశాల సవరణలు చేయవచ్చునని సూచించింది.పాఠశాల విద్యను నవీకరించడానికి జాతీయ విద్యాపరిశోధన శిక్షణమండలి ఎప్పటికప్పుడు అవసరమైన సలహాలు, సూచనలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అందిస్తుంది. కొవిడ్ అనంతరం విద్యార్థులపై భారాన్ని తగ్గించడానికి పాఠ్యాంశాల హేతుబద్ధీకరణ కసరత్తు జరిగింది. ఈక్రమంలో పదోతరగతి విజ్ఞానశాస్త్ర పాఠ్యపుస్తకం నుంచి చార్లెస్, డార్విన్ జీవపరిణామ సిద్ధాంతాన్ని ఎన్‌సిఇఆర్‌టి తొలగించింది. దేశవ్యాప్తంగా ప్రముఖ వైజ్ఞానిక సంస్థలు,ఆచార్యులు,శాస్త్రవేత్తలు, అధ్యాపకులు దానిపై తమ నిరసన తెలిపారు.ఏ దేశంలో అయితే లైబ్రరీలు పరి



శోధనా కేంద్రాలు, సైన్స్‌ల్యాబ్‌లు విజ్ఞానమందిరాలు ఉంటాయో ఆ దేశంలో ఎక్కువ మంది శాస్త్రవేత్తలు తత్వవేత్తలు పరిశోధకులు ఆవిర్భవిస్తారు. ప్రపంచాన్ని మార్చే శాస్త్ర జ్ఞానాన్ని అందిస్తారు.అందుకే లండన్ మ్యూజియమ్ లైబ్రరీలోనే మార్క్స్ ప్రపంచాన్ని మార్చే సూత్రాలు అందించారు. ఇకపోతే భౌతికవాద, పరిణామవాద సిద్ధాంతాల వల్ల దేశం అభివృద్ధి చెందుతుంది. ఒక్క సౌరఇంధన శాఖలోనే ఎంతో అభివృద్ధి మనకు కనిపిస్తుంది. ఈ విషయాన్ని శాస్త్ర జ్ఞాన విశ్లేషకులు ఇలా వివరించారు.2010 జవహర్‌లాల్ నెహ్రూ నేషనల్ 'సోలార్ మిషన్' ఆ తరువాత 'సోలార్‌ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియన్'ను స్థాపించింది. ఫలితంగా ప్రస్తుతం 61.97 వేల మెగావాట్ల సౌరవిద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నది. ఆ రంగంలోనే భారత్‌ప్రపంచంలోనే 4వ స్థానాన్ని ఆక్రమించింది. 2030నాటికి ఈ సామర్థ్యాన్ని 2.8లక్షల మెగావాట్లకు పెంచుకోవాలని సంకల్పించింది. సూర్యకాంతిని పగటిపూట ఒడిసిపట్టి, నిల్వ చేసుకొని రాత్రివేళ్లలో వాడుకోవాలి. సౌర విద్యుత్‌ను బ్యాటరీల్లో నిల్వచేసుకునే సౌలభ్యం అందుబాటులో ఉన్నా అందుకు భారీగా ఖర్చవుతోంది.ఈ సమస్యకు ప్రధాని మోడీ 2018 లో అంతర్జాతీయ సౌర కూటమి సమావేశ సందర్భంగా మేలిమి పురస్కారం సూచించారు. 'ఒకే సూర్యుడు, ఒకే ప్రపంచం, ఒకే గ్రిడ్' భావనతో దేశాలన్నీ ముందడుగు వేయాలని ఆయన ఉద్బోదించారు. ప్రపంచ దేశాలు ఎప్పుడైనా ఎక్కడైనా వాడుకునే విధంగా సౌర విద్యుత్ కేంద్రాలను అనుసంధానిస్తూ అంతర్జాతీయ విద్యుత్‌సరఫరా లైన్‌ను నిర్మించాలని ప్రధాని సూచించారు. ఇప్పటికీ ఈ విధానాన్ని 37 దేశాలు అనుసరిస్తున్నాయి. భారత్‌కు, నేపాల్, శ్రీలంక, భూటాన్,బంగ్లాదేశ్, మయన్మార్‌లతో కూడిన విద్యుత్ సరఫరా వ్యవస్థ ఉంది. కేంద్ర పునరుత్పాదక ఇంధన వనరుల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో 2019లో ఏర్పాటైన ప్రత్యేక కమిటీ నివేదికను అనుసరించి 140దేశాల మధ్య సౌర విద్యుత్ పరస్పర సరఫరానిమిత్తం అంతర్జాతీయ లైన్ ఏర్పాటు చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించారు.2021 గ్లాస్కోలో జరిగిన కాప్ 26 వాతావరణ సదస్సు సందర్భంగా ఐరోపా, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, అమెరికాలతో కలిసి అంతర్జాతీయ సౌర కూటమిని మరింత ముందుకు తీసుకువెళ్లాలని భారత్ పిలుపునిచ్చింది. ప్రపంచ బ్యాంక్ సహకారంతో 'ఒకే సూర్యుడు, ఒకే ప్రపంచం, ఒకే గ్రిడ్'కోసం కార్యాచరణప్రణాళికలను ప్రకటించింది. ఆ మేరకు 2022లో జరిగిన ప్రపంచ సౌర సాంకేతిక సమ్మేళనంలో భారత్ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సైన్స్ మరొక పక్క అభివృద్ధి చెందుతున్న సందర్భంలో భారతదేశంలో పర్యావరణ విప్లవానికి కూడా ఈ శాస్త్రీయ అభివృద్ధి దోహదం చేస్తుందని పరిశోధకులు చెబుతున్నారు. ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ 2017-22 మధ్య సగటు అంతర్జాతీయ పరిశోధనాభివృద్ధి 22 శాతం నుంచి అది 54 శాతం భారత్‌లో చేరింది. అల్ఫర్ డాడ్జర్ శాస్త్రీయ సూచీ 2023లో అగ్రశ్రేణిలో ఉన్న రెండు శాతం అగ్రశ్రేణి శాస్త్రవేత్తలలో అమెరికన్లు 4,935 మంది 2023 భారత్‌లో ప్రతి లక్షజనాభాకు 255మంది శాస్త్ర పరిశోధకులున్నారు. అమెరికాలో ఈ సంఖ్య 4,300. భారత్‌లో పరిశోధనా పత్రాల ప్రచురణ సంఖ్యపెరుగుతున్నా వాటిలో నాణ్యత మరెంతో మెరుగుపడాల్సి ఉంది. ●

# అబార్షన్ మహిళల రాజ్యాంగ హక్కు

## ఫ్రాన్స్ చరిత్రాత్మక నిర్ణయం



**పారిస్, మార్చి 5:** అబార్షన్‌ను మహిళల రాజ్యాంగ హక్కుగా నిర్ణయిస్తూ తీసుకొచ్చిన చరిత్రాత్మక బిల్లును ఫ్రాన్స్ పార్లమెంట్ ఆమోదించింది. ఉభయసభల సంయుక్త సమావేశంలో ఈ బిల్లుకు ఆమోదం లభించింది. బిల్లుకు మద్దతుగా 780 ఓట్లు రాగా వ్యతిరేకంగా 72 ఓట్లు వచ్చాయి. ఆమోదం అనంతరం సభ్యులంతా లేచి నిలబడి కరతాళ ధ్వనులతో సంఘీభావం తెలిపారు. దీంతో ప్రపంచంలో అబార్షన్‌ను రాజ్యాంగ హక్కుగా గుర్తించిన మొదటి దేశంగా చరిత్ర సృష్టించింది. పలు వర్గాల నుంచి వ్యతిరేకించినా ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ వెనక్కి తగ్గలేదు. బిల్లు ఆమోదం పొందడంతో ఫ్రాన్స్ అంతటా సంబరాలు జరిగాయి. పారిస్ వీధుల్లో ఈఫిల్ టవర్ వద్ద సామాజిక కార్యకర్తలు 'మైబాడీ మైఛాయిస్' అనే నినాదాలు రాసి ఉంచిన ప్లకార్డులను ప్రదర్శించారు. అబార్షన్ హక్కులను ఫ్రాన్స్ వ్యాప్తంగా పెద్ద ఎత్తున మద్దతు లభించింది. చట్టబద్ధత కోసం నిర్వహించిన ఓటింగ్‌లో 80 శాతం మంది మద్దతు తెలిపారు. మేము మహిళలందరికీ సందేశం పంపాం.. మీ శరీరం మీదే.. ఎవరూ మిమ్మల్ని నిర్ణయించలేరు అని ఓటింగ్‌కు ముందు ఫ్రాన్స్ ప్రధాని గాబ్రియేల్ అట్టల్ అన్నారు. అబార్షన్ హక్కు కోసం 1974 నుంచి ఫ్రాన్స్‌లో మహిళలు పోరాడుతున్నారు. కానీ, దీనిపై పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. కానీ, 2022లో అమెరికా సుప్రీంకోర్టు అబార్షన్‌ను రాజ్యాంగ హక్కుగా గుర్తిస్తూ ఇచ్చిన తీర్పు చట్టం చేయడంలో ఫ్రాన్స్‌కు మార్గదర్శకంగా నిలిచింది. ఈ హక్కు అమెరికాలో వెనక్కి తగ్గింది. కాబట్టి ఫ్రాన్స్ ఈ ప్రమాదం నుంచి మినహాయింపు ఇచ్చిందని ఆలోచించడానికి మాకు ఏమీ అధికారం ఇవ్వలేదు అని హక్కుల సంస్థ ఫాండేషన్ డెస్ ఫెమ్మెస్ చైర్మన్ వ్యాఖ్యానించారు. స్త్రీవాదిగా, మహిళగా కూడా చాలా ఉద్వేగంగా ఉందని స్లిమాని అన్నారు. ఫ్రాన్స్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 34లో అబార్షన్‌ను ఆశ్రయించడానికి మహిళకు హామీ ఇచ్చే స్వేచ్ఛ ఉన్న పరిస్థితులను చట్టం నిర్ణయిస్తుంది పార్లమెంట్ ఆమోదించిన బిల్లులో పొందుపరిచారు. ఫ్రాన్స్ ముందంజలో ఉంది అని మెక్రాన్ సెంట్రిస్ట్ పార్టీకి చెందిన పార్లమెంటు దిగువ సభ స్పీకర్ యేల్ బ్రాన్ పివెట్ అన్నారు. దేశంలో అబార్షన్ హక్కుకు పెద్ద ఎత్తున మద్దతు ఉన్నందున రాజకీయ లబ్ధి కోసం మెక్రాన్ దీనిని వాడుకుంటున్నారని అతివాద నేత మెరైన్ లే పెన్ అన్నారు. మేము రాజ్యాంగంలో చేర్చడానికి ఓటు వేస్తాం ఎందుకంటే దానితో మాకు ఎటువంటి సమస్య లేదు. అయితే దీనిని చారిత్రాత్మక చర్య అని పిలవడం అతిశయోక్తి. ఎందుకంటే ఫ్రాన్స్‌లో అబార్షన్ హక్కును ఎవరూ ప్రమాదంలో పడేయరు అని వ్యాఖ్యానించారు.

# జ్ఞానవాపిలో శివలింగానికి పూజలపై 8 వారాల్లో తేల్చండి

## అలహాబాద్ హైకోర్టు



**లక్నో, మార్చి 5:** జ్ఞానవాపి మసీదు ప్రాంగణంలో మే 2022న గుర్తించిన శివలింగానికి పూజలు విషయంలో ఎనిమిది వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని వారణాసి జిల్లా కోర్టును అలహాబాద్ హైకోర్టు ఆదేశించింది. వారణాసిలోని కాశీ విశ్వనాథుడి ఆలయానికి సమీపంలోని జ్ఞానవాపి మసీదును హిందూ ఆలయంపై నిర్మించినట్లు ఇటీవల ఆర్కియాలాజికల్ సర్వే నివేదిక స్పష్టం చేసిన విషయం తెలిసిందే. మసీదు వాజుఖానాలో శివలింగం ఆకారం బయటపడటంతో దానికి పూజలు నిర్వహించేందుకు అనుమతించాలని హిందూ పక్షాలు కోర్టును ఆశ్రయించాయి. భోగం, ప్రసాదం, శయనహారతి, మంగళహారతి, దుగ్ధ అభిషేకం, దండలు వేయడం, కీర్తనలతో సహా శివలింగాన్ని ఆరాధించడంలో అంజుమన్ ఇంతేజామియా మసీదు జోక్యం చేసుకోకుండా నిరోధించడంపై శాశ్వత నిషేధం విధించాలని కోరుతూ వారణాసి సివిల్ జడ్జి ముందు వివేక్ సోని, మరో వ్యక్తి పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ 2022 నుంచి పెండింగ్‌లో ఉందని, విచారణను త్వరగా పూర్తి చేసేలా ఆదేశాలు ఇవ్వాలని ఇరువురూ అలహాబాద్ హైకోర్టుకు వెళ్లారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ మనీశ్‌కుమార్ నిగమ్ ఉత్తర్వులు వెలువరించారు. ఇక జ్ఞానవాపి మసీదును నిర్మించడానికి ముందు అక్కడ ఒక హిందూ దేవాలయం ఉండేదని ఆ ప్రాంగణంలో సర్వే నిర్వహించాలని నిరుడు జులైలో వారణాసి జిల్లా కోర్టు ఎఎస్ఐను ఆదేశించింది. దీంతో నాలుగు నెలల పాటు శాస్త్రీయంగా అధ్యయనం చేసి పురాతన శిథిలాలు, కళాఖండాలు, శాసనాలు, శిల్పాలు వంటి వాటిని పరిశీలించి ఎఎస్ఐ నివేదిక తయారు చేసింది. వీటన్నింటిని పరిశీలించిన తర్వాత ప్రస్తుతం ఉన్న నిర్మాణానికి ముందు హిందూ ఆలయం ఉండేదని తేలిగ్గానే నిర్ధారించవచ్చని నివేదికలో పేర్కొంది.

# డికె శివకుమార్‌కు సుప్రీం కోర్టులో ఊరట

## అక్రమాస్తుల కేసు



**బెంగళూరు, మార్చి 5:** లోక్‌సభ ఎన్నికలకు ముందు కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు భారీ ఊరట లభించింది. ఆయనపై 2018లో నమోదైన మనీ లాండరింగ్ కేసును సుప్రీం కోర్టు కొట్టి వేసింది. పన్ను ఎగవేత, హవాలా లావాదేవీల ఆరోపణల ఆరోపణలతో ఆయనపై మోపిన అభియోగాలు మనీలాండరింగ్ నిరోధక చట్టం నిబంధనలకు అనుగుణంగా లేవని పేర్కొంది. ఈ కేసుకు సంబంధించి సెప్టెంబర్ 2019లో డీకేను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ సీనియర్ నేత డీకే. శివకుమార్‌తోపాటు ఆయన సన్నిహితుల నివాసాలపై 2017లో ఆదాయ పన్ను శాఖ దాడులు జరిపింది. దేశవ్యాప్తంగా చేసిన ఆ దాడుల్లో భారీ నగదు ఐటీ శాఖ గుర్తించింది. దీంతో రంగంలోకి దిగిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆయనపై కేసు నమోదు చేసింది. ఈ క్రమంలో ఈడీ ఇచ్చిన సమన్లు కొట్టి వేయాలని కోరుతూ కర్ణాటక హైకోర్టును డీకే ఆశ్రయించారు. అక్కడ ఆయనకు ఊరట లభించ పోవడంతో 2019లో సుప్రీం కోర్టు తలుపు తట్టారు. ఈ కేసును విచారించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం.. రికవరీ చేసిన నగదు మనీ లాండరింగ్‌కు సంబంధించిందని నిరూపించడంలో దర్యాప్తు సంస్థ విఫలమైందని పేర్కొంటూ ఈ కేసులను కొట్టివేసింది. ఈ కేసును ఈడీ విచారణ చేస్తోన్న సమయంలోనే డీకే ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు అనుమతించాలని కోరుతూ సీబీఐ గతంలో కర్ణాక ప్రభుత్వాన్ని కోరింది. అందుకు అప్పటి ప్రభుత్వం సమ్మతి తెలిపింది. అయితే, ఇటీవల ఏర్పడిన కర్ణాటక ప్రభుత్వం ఈ కేసునుసీబీఐకి అప్పగించే నిర్ణయాన్ని ఉపసంహరించుకుంది. ఇలా తనపై నమోదైన కేసుపై గతంలో పలుమార్లు స్పందించిన శివకుమార్ తప్పుడు అభియోగం మోపారని, ఇది బీజేపీ ప్రతికారరాజకీయాల్లో భాగమేనని ఆరోపించారు.



## 'ఎన్నికలు రావచ్చు, పోవచ్చు' మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు

**కోల్‌కతా, మార్చి 5:** పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాష్ట్రంలో తమ పార్టీ ఆధిపత్యాన్ని గురించి వివరిస్తూ ఎన్నికలు రావచ్చు, పోవచ్చు కానీ తృణమూల్ కాంగ్రెస్ మాత్రం అధికారాన్ని కొనసాగిసునతందని ఉద్ఘాటించారు. తూర్పు మేదినీపూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మమతా బెనర్జీ మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలతో సంబంధం లేకుండా రాష్ట్రంలో తృణమూల్ కాంగ్రెస్ అధికారంలో కొనసాగుతుందని ప్రజలకు హామీ ఇచ్చారు. ఎన్నికల ముందు నినాదాలు చేసే వారు కూడా రాష్ట్రంలో తృణమూల్ కాంగ్రెస్ తప్పకుండా అధికారంలో కొనసాగుతుందని గుర్తుంచుకోవాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఢిల్లీ నుంచి కొందరు వస్తుంటారు, ఎన్నికల తరువాత మళ్లీ కనిపించరని, ఎవరైనా చనిపోయినా రారు అని బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వాన్ని మమతా బెనర్జీ టార్గెట్ చేస్తూ వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా లోక్‌సభ ఎన్నిలకు ముందు తృణమూల్ కాంగ్రెస్‌కు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది, ఆ పార్టీ సీనియర్ నాయకుడు రాయ్ తన పదవికి, పార్టీకి రాజీనామా చేశాడు. పార్టీలో తనకు గౌరవం లేదని భావించి రాజీనామా చేసినట్లు రాయ్ స్పష్టం చేశారు.

# భారత్ ఎప్పటికి మిత్రదేశమే మరోసారి ప్రకటించిన రష్యా



**మాస్కో, మార్చి 5:** భారత్ ఎప్పటికీ తమ చిరకాల మిత్రదేశమేనని రష్యా మరోసారి ప్రకటించింది. ఉక్రెయిన్‌తో యుద్ధం నేపథ్యంలో రష్యా చమురు కొనుగోలుఅంశంలో యూరోప్ నేతల నుంచి వచ్చిన విమర్శలను భారత్ తిప్పికొట్టిన తీరును గుర్తుచేసింది. రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ భారత్ సమర్థతను ప్రశంసించారు. సోచిలో జరిగిన వరల్డ్ యూత్ ఫోరమ్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిగిన ప్రశ్నలకు లావ్రోవ్ బదులిచ్చారు. రెండేళ్లుగా ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం సాగిస్తోంది. ఈ నేపథ్యంలో నాడు యూరోప్ దేశాలు రష్యాపై పలు ఆంక్షలు విధించాయి. ఏ దేశం కూడా రష్యా నుంచి చమురు కొనుగోలు చేయకూడదంటూ ప్రకటించాయి. అయినప్పటికీ రష్యాతో భారత్ చమురు కొనుగోళ్లను కొనసాగించింది. ఈ అంశంపై తలెత్తిన ప్రశ్నకు లావ్రోవ్ స్పందించారు. 'యుద్ధసమయంలో ఐక్యరాజ్యసమితి లో జరిగిన సమావేశంలో నా స్నేహితుడు, భారత విదేశాంగ మంత్రి సుబ్రమణ్యం జైశంకర్ ప్రసంగించారు. రష్యా నుంచి చమురు కొను గోళ్లను ఎందుకు ప్రారంభించారని పశ్చిమ దేశ నేతలంతా ఆయన్ను ప్రశ్నించారు. 'మీ పని మీరు చూసుకోండి' అంటూ అక్కడున్న వారికి జైశంకర్ సూచించారు. ఇక అప్పటి నుంచి పాశ్చాత దేశాలు సైతం రష్యానుంచి చమురు కొనుగోలును ప్రారంభించాయి. ఇది జాతీయ గౌరవం' అంటూ లావ్రోవ్ గుర్తుచేసుకున్నారు. మాస్కో దండయాత్ర కారణంగా తలెత్తిన భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలవేళ భారత్ చమురు దిగుమతి చేసుకోవడం రష్యాకు అనుకూల అంశం. 2022-2023 మధ్య రోజుకు 1.27 మిలియన్ బ్యారెళ్ల చమురు దిగుమతులు జరిగాయి. భారత్‌కు అప్పటివరకు గల్ఫ్‌దేశాల నుంచి చమురు దిగుమతులు ఉండగా వాటిని అధిగమించి రష్యా అతిపెద్ద ఎగుమతిదారుగా నిలిచింది.

## గగనతలంలో మహిళకు పురిటినొప్పులు..

# డెలివరీ చేసిన పైలట్

**వాషింగ్టన్, మార్చి 5:** విమానంలో పురిటి నొప్పులతో బాధపడుతున్న ఓ మహిళకు పైలట్ విజయవంతంగా డెలివరీ చేశాడు. ఈ అనూహ్య ఘటన వీట్‌జెట్‌కు చెందిన విమానంలో చోటు చేసుకొంది. తైవాన్ నుంచి బ్యాంకాంక్‌కు బయలుదేరిన విమానంలో ఒక గర్భిణి కూడా ఉన్నారు. టేకాఫ్ అయిన కాసేపటికి ఆమెకు పురిటి నొప్పులు మొదలయ్యాయి. బాత్‌రూంలో ఆమెను చూసిన సిబ్బంది విషయాన్ని పైలట్ జాకరిన్‌కు తెలియచేశారు. ల్యాండింగ్‌కు ఇంకా సమయం ఉండడంతో డెలివరీ చేయాల్సిన పరిస్థితి నెలకొంది. సమయానికి విమానంలో వైద్యులు కూడా లేకపోవడంతో పైలట్ తల్లి బిడ్డలను కాపాడే ప్రయత్నం చేశాడు. ముందుగా తన బాధ్యతలను కో-పైలట్‌కు అప్పగించాడు. సెల్‌ఫోన్‌ద్వారా వైద్యులను సంప్రదించిన పైలట్ వారి సూచనలతో పురుడు పోశాడు. పైలట్ చర్యను తోటి ప్రయాణికులంతా ప్రశంసించారు. విమానంలో జన్మించిన ఈ చిన్నారికి సిబ్బంది ముద్దుగా 'స్కై' అని పేరు పెట్టారు. ల్యాండింగ్ అనంతరం తల్లిబిడ్డలను వైద్య సిబ్బంది పరీక్షించి ఆరోగ్యంగాఉన్నట్లు తెలిపారు. 28 యేళ్లుగా పైలట్‌గా వ్యవహరిస్తున్న జాకరిన్ గతంలో ఎప్పుడు ఈ పరిస్థితిని ఎదుర్కోలేదని తెలిపాడు.

# హైకోర్టు జడ్జి రాజీనామా..ఇక రాజకీయాల్లోకి!

**కోల్‌కత్తా, మార్చి 5:** కోల్‌కత్తా హైకోర్టు న్యాయమూర్తి పోస్టుకు జస్టిస్ అభిజిత్ గంగోపాధ్యాయ్ రాజీనామా చేశారు. తన రాజీనామాను రాష్ట్రపతికి పంపించానని వెల్లడించారు. మంగళవారం మధ్యాహ్నం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలుస్తానని చెప్పారు. జస్టిస్ గంగోపాధ్యాయ్ చివరి పనిరోజు సోమవారంతో ముగిసింది. పశ్చిమ బెంగాల్‌లో విద్యారంగానికి సంబంధించి జస్టిస్ అభిజిత్ గంగోపాధ్యాయ్ ఇటీవల ఇచ్చిన పలు తీర్పులు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమయ్యాయి. ముఖ్యంగా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో బోధన, బోధనేతర సిబ్బంది నియామకాల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణపై విచారణ జరపాలంటూ సిబిఐ, ఇడిలను ఆదేశించారు. ఆయన తీర్పులపై అధికార పార్టీ నేతల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైనట్లు వార్తలు వినిపించాయి. 2018 మే నెలలో కోల్‌కత్తా హైకోర్టు అదనపు జడ్జిగా బాధ్యతలు చేపట్టిన జస్టిస్ అభిజిత్ గంగోపాధ్యాయ్, 2020 జులైలో శాశ్వత జడ్జిగా పదోన్నతి పొందారు. ఈ యేడాది చివర్లో పదవీ విరమణ ఉన్నపటికీ ముందస్తుగానే రాజీనామా చేస్తున్నట్లు రెండు రోజుల క్రితమే ప్రకటించారు.

దీంతో ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లోకి రానున్నారనే కథనాలు వెలువడ్డాయి. ఈ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమైనట్లు సమాచారం.



## గాల్లో ఢీ కొన్న రెండు విమానాలు

# ఇద్దరు మృతి

**కెన్యా, మార్చి 5:** రెండు విమానాలు గాల్లో ఢీకొన్న ఘటనలో ఇద్దరు మృతి చెందారు. కెన్యాలోని నైరోబీ జాతీయ పార్కు గగనతలంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం సఫారీలింక్ ఏవియేషన్‌కు చెందిన ఫ్లైట్‌లో ఐదుగురు సిబ్బంది సహా 44 మందితో మంగళవారం ఉదయం నైరోబీలోని విల్సన్ ఎయిర్‌పోర్టు నుంచి టేకాఫ్ తీసుకుంది. అప్పటికే అక్కడి నుంచి బయేల్దేరిన ఓ చిన్నపాటి శిక్షణ విమానం గాల్లో చక్కర్లు కొడుతుంది. ఈ క్రమంలో నైరోబీ జాతీయ పార్కు గగనతంలో ఉన్నశిక్షణ విమానాన్ని మరొకటి వచ్చి ఢీ కొన్నట్లు పోలీసులు తెలిపారు. దీంతో చిన్న విమానం నేల కూలగా.. ఒదులోని ఇద్దరు పైలట్లు మృతిచెందినట్లు చెప్పారు. టేకాఫ్ అయిన కొద్ది సేపటికే భారీ శబ్దం వినిపించింది. దీంతో సిబ్బంది వెంటనే ఫ్లైట్‌నువెనక్కి మళ్లించింది. సురక్షితంగా ల్యాండ్ చేశారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు'అని సఫారీలింక్ తెలిపింది. ఈ ఘటనపై విచారణ జరుపుతున్నట్లు అధికారులు వెల్లడించారు.




## పాక్, అఫ్గాన్‌లో హిమపాతం

# డజన్ల సంఖ్యలో మృతులు

**ఇస్లామాబాద్, మార్చి 5:** పాకిస్థాన్‌లో ఇటీవల కురిసిన మంచువాన డజన్ల సంఖ్యలో ప్రజల ప్రాణాలను బలిగొన్నాయి. ఈఘటనలో మృతులు సంఖ్య 36కి చేరింది. మరో 43మంది గాయపడ్డారని డాన్ పత్రిక పేర్కొంది. మృతుల్లో 22 మంది వరకు చిన్నారులున్నారు. చాలా మంది మంచు పెళ్లల కింద చిక్కుకుపోయి చనిపోయినట్లు అధికారులు చెబుతున్నారు. సాధారణంగా మార్చిలో పాక్ మార్చిలో పాక్ పశ్చిమ, ఉత్తర భాగాల్లో వేడి ఉక్కపోత అధికంగా ఉంటుంది. పర్యావరణ మార్పుల్లో భాగంగానే ఇలా జరిగినట్లు వాతావరణ శాఖ మాజీ డైరెక్టర్ జనరల్ ముస్తాక్ అలీషా వెల్లడించారు. కొన్ని క్షణాలపాటు వడగళ్ల వాన పడటం, సాధారణమే. కానీ, ఈసారి 30 నిమిషాల పాటు అది కొనసాగడం ఆశ్చర్యకరంగా ఉందని పేర్కొన్నారు. బజార్, మలనకండ్, స్వాత్, ఖైబర్, పెషావర్, లక్కీ మర్వాత్, చిత్రాల్, మర్దాన్ ప్రాంతాల్లో దీని తీవ్రత నమోదైంది. బజార్‌లో అధికారులు నష్టాన్ని అంచనా వేసే కార్యక్రమం మొదలు పెట్టారు. గత 25 ఏళ్లలో ఖైబర్ ప్రాంతంలో ఒక్కసారి మాత్రమే హిమపాతం చూశామని స్థానికులు చెబుతున్నారు. తాజాగా గడగళ్ల వానకారణంగా ఖైబర్, బోచిస్థాన్ ప్రావిన్సుల్లో 150ఇళ్లు ధ్వంసం కాగా.. దాదాపు 500 గృహాలు పాక్షికంగా దెబ్బ తిన్నాయి. ఇక్కడ కొన్ని జిల్లాకు విద్యుత్తు సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. ఇక అఫ్గానిస్థాన్‌లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. అక్కడ 39మంది మరణించగా మరో 30 మంది గాయపడినట్లు సమాచారం. దీనిపై అక్కడి ప్రతిస్పందన నిర్వహణశాఖ ప్రతినిధి జనాన్ సయిక్ మాట్లాడుతూ 637 ఇళ్లు కూలిపోగా .. 14,000 పశువులు మరణించాయన్నారు. 2022లో పాకిస్థాన్‌లోని ప్రముఖ హిల్‌స్టేషన్ ముర్రేలో భారీగా మంచు కురిసిన 22మంది మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ ప్రాంతాన్ని ఒక్క రాత్రిలోనే నాలుగు అడుగుల మేర మంచు దుప్పటి కప్పేసింది.

# షాజహాన్ షేక్‌ను సీబీఐకి అప్పగించండి

## బెంగాల్ పోలీసులకు హైకోర్టు ఆదేశాలు!



**కలకత్తా, మార్చి 5:** సందేశ్‌ఖాలీ వివాదరంలో బెంగాల్ పోలీసులు అరెస్టు చేసిన టీఎంసీ నేత షాజహాన్‌షేక్‌ను సీబీఐ తన కస్టడీలోకి తీసుకోనుంది. సందేశ్‌ఖాలీలో ఇటీవల ఈడీ అధికారులపై జరిగిన దాడి కేసును కలకత్తా హైకోర్టు కేంద్ర దర్యాప్తు సంస్థ బదిలీ చేసింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న తృణమూల్ కాంగ్రెస్ బలమైన నాయకుడు షాజహాన్ షేక్‌ను సీబీఐ కస్టడీకి అప్పగించాలని బెంగాల్ పోలీసులు న్యాయస్థానం ఆదేశించింది. 'రేషన్ బియ్యం కుంభకోణం కేసుల్లో నిందితుడిగా ఉన్న షాజహాన్ షేక్ ఇంట్లో తనిఖీల కోసం వెళ్లన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ బృందంపై ఆయన అనుచరులు జనవరి 5న దాడి చేసిన విషయం తెలిసిందే ఈ ఘటన తర్వాత ఆయన పరారయ్యారు. ఈ క్రమంలో షాజహాన్‌పై అత్యాచార ఆరోపణలు చేస్తూ సందేశ్‌ఖాళీ మహిళలు చేసిన ఆందోళన దుమారం రేపింది. తీవ్ర వివాదస్పదంగా మారిన ఈ కేసును హైకోర్టు తీవ్రంగా పరిగణంచడంలో చివరకు ఫిబ్రవరి 29న ఆయనను పోలీసులు అరెస్టు చేశారు. అయతే, ఈడీ అధికారులపై షాజహాన్ అనుచరులు జరిపిన దాడి కేసులో దర్యాప్తు నిమిత్తం సీబీఐ, రాష్ట్ర పోలీసుల సంయుక్త సిట్‌ను ఏర్పాటు చేయాలని హైకోర్టు జనవరి 17న తీర్పు నిచ్చింది. దీన్ని సవాల్‌చేస్తూ ఈ బెంగాల్ ప్రభుత్వం విడివిడిగా పిటిషన్లు ఇవ్వాలని టీఎంసీ సర్కారు అభ్యర్థించింది. దీనిపై తాజాగా విచారణ జరిపిన కలకత్తా హైకోర్టు.. సీబీఐకి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో నామినేషన్ దాఖలు చేసిన సీఎం నితీష్‌కుమార్



**పాట్నా, మార్చి 5:** ఎమ్మెల్సే ఎన్నికల నేపథ్యంలో బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తన నామినేషన్‌ను ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల అధికారికి మంగళవారం సమర్పించాడు. ఈ ఏడాది మే తొలివారంలో నితీశ్‌కుమార్ ఎమ్మెల్సీ పదవీ కాలం ముగియనుంది. ఎన్డీయేకు చెందిన పలువురు నేతలు హాజరయ్యారు. వారిలో రబ్రీదేవి, సయ్యద్ షానవాజ్, జేడీయూకు చెందిన ఖలీద్, మంగళ్ పాండే, రామ్ చంద్ర పుర్వే, రామేశ్వర్ మహతో, సంజయ్ పాశ్వాన్ పేర్వే, అన్వర్, జితిన్ రామ్ మాంఝీ కుమారుడు సంతోష్ సుమన్ సైతం శాసన మండలికి నామినేషన్లు దాఖలు చేశారు. వీరిపదవీకాలం మే నెలలో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఎన్నికలు నోటిఫికేషన్ వెలువడింది. ఈనెల 11వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు చివరితేదీ మార్చి 14 మార్చి 21వ తేదీన ఉదయం నుంచి 9నుంచి సాయంత్రం 4గం.వకు ఓటింగ్ జరగనుంది. అదే రోజు ఫలితాలు వెల్లడిస్తారు.

## ఎన్నికల ప్రక్రియపై ఐక్యరాజ్యసమితిలో వ్యాఖ్యలు..

# ధీటుగా బదులిచ్చిన భారత్

**న్యూఢిల్లీ, మార్చి 5:** కొద్దివారాల్లో మనదేశంలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల ప్రక్రియపై ఐక్యరాజ్యసమితి మానవహక్కుల విభాగం అధిపతి చేసిన వ్యాఖ్యలపై భారత్ ధీటుగా బదులిచ్చింది. అది అసంబద్ధ ఆందోళన




అని వ్యాఖ్యానించింది. జెనీవాలో జరిగిన మానవ హక్కుల మండలి 55వ సమావేశంలో మానవ హక్కుల విభాగం అధిపతి వోకర్ టర్క్ మాట్లాడుతూ, మైనార్టీలపై వివక్ష, మానవ హక్కుల పరిరక్షకులు, పాత్రికేయులపై పరిమితులు, విమర్శకుల లక్ష్యంగా దాడి ఘటనలు పెరుగుతున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై జెనీవాలోని ఐక్యరాజ్యసమితి కార్యాలయంలో శాశ్వత రాయబారి అరిందమ్ బాగ్చి స్పందించారు. 'ఈ ఆందోళనలు అసంబద్ధమైనవి. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశ వాస్తవికతను ప్రతిబింబించడం లేదు. ప్రజాస్వామ్యంలో వాదనలు సహజమే. ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు మా అనుభవాల నుంచి నేర్చుకోవాలని, అనుకరించాలని కోరుకుంటున్నాయి. భారత ప్రజలు తమ ఆకాంక్షలకు అనుగుణంగా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకుంటారు. గతంలో మాదిరిగానే ఈ ప్రక్రియ జరుగుతుండడంలో ఎలాంటి అనుమానాలుఅక్కర్లేదు'అని బాగ్చి వెల్లడించారు.

## ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంపై భారత్ కీలక నిర్ణయం

# ఇరు ప్రాంతాల పరిష్కారానికి మద్దతు ఇస్తాం




**జెరూసలేం, మార్చి 5:** గాజాలో ఇజ్రాయెల్, హమాస్ మధ్య దాగదాపు ఐదు నెలలుగా వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో భారత్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ రెండు ప్రాంతాల పరిష్కారానికి తమ మద్దతు ఇస్తామని భారత్ వెల్లడించింది. ఐదు నెలలుగా కొనసాగుతున్న యుద్ధాన్ని ఆపేందుకు అనేక దేశాలు ప్రయత్నిస్తున్నాయి. అందుకోసం కొత్త ప్రతిపాదనలు తీసుకొస్తున్నాయి. అయితే పరిస్థితి మాత్రం ఇంకా మెరుగుపడలేదు. ఈ క్రమంలోనే భారతదేశం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ రెండు ప్రాంతాల పరిష్కారానికి మద్దతు ఇవ్వడానికి భారత్ కట్టుబడి ఉందని ఐరాస (యుఎన్‌ఒ)లో భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్ పేర్కొన్నారు. వీటో వినియోగంపై సోమవారం జరిగిన ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో కాంబోజ్ ఈ మేరకు వెల్లడించారు. ఈ వివాదంపై భారతదేశం వైఖరి స్పష్టంగా ఉందని చెప్పారు. రెండు పక్షాల మధ్య ప్రత్యక్ష, అర్థవంతమైన చర్చల ద్వారా మాత్రమే శాశ్వత శాంతి లభిస్తుందని ఆమె అన్నారు. ఇజ్రాయెల్ భద్రతా అవసరాలను గౌరవిస్తూ సురక్షితమైన సరిహద్దులలో స్వతంత్ర దేశంలో పాలస్తీనా ప్రజలు స్వేచ్ఛగా జీవించగలిగే రెండు రాష్ట్రాల పరిష్కారానికి మద్దతు ఇవ్వడానికి భారతదేశం కట్టుబడివ ఉందని వెల్లడించారు. ఈ సందర్భంగా ఉద్రిక్తతలను తగ్గించాలని భారత శాశ్వత రాయబారి అభ్యర్థించారు. శాశ్వత పరిష్కారం చేసుకునేందుకు హింసను మానుకోవాలని, బందీలందరినీ విడుదల చేయాలని కోరారు. రెచ్చగొట్టే చర్యలను నివారించాలని, ప్రత్యక్ష శాంతి చర్చలను త్వరగా పునఃప్రారంభించేలా కృషి చేయాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నామని రుచిరా కాంబోజ్ అన్నారు. అంతేకాదు ఈ ఘర్షణలో పౌరులు మరణించడాన్ని తాముతీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. హింస, శత్రుత్వం మరింత పెరగకుండా నిరోధించడం చాలా ముఖ్యమని ఈ సందర్భంగా అన్నారు. ఎలాంటి ఘర్షణ జరిగినా సామాన్యుల ప్రాణాలను కాపాడటం ముఖ్యమని గుర్తుచేశారు. గాజాలో ఇజ్రాయెల్, హమాస్ మధ్య దాదాపు ఐదు నెలలుగా వివాదం కొనసాగుతోంది. గత అక్టోబరు 7న దక్షిన ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి తర్వాత మొదలైన యుద్ధంలో 30 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.

# కర్ణాటక సిఎం, డిప్యూటీలకు బాంబు బెదరింపు మెయిల్!

**బెంగళూరు, మార్చి 5:** కర్ణాటక ప్రభుత్వానికి బాంబు బెదరింపుమెయిల్ వచ్చింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సోమవారం షాహిద్‌ఖాన్ అనే వ్యక్తి పేరుతో మెయిల్ వచ్చినట్లు తెలిపారు. రామేశ్వరం కేఫ్ ఘటన మరువకముందే బాంబు బెదరింపులు రావడంపై పోలీసుశాఖ అప్రమత్తమైంది. శనివారంమధ్యాహ్నం2.48గంటలకు బెంగళూరు లోని రద్దీప్రాంతాలురెస్టారెంట్లు, దేవాలయాలు, బస్సులు, రైళ్లలో పేలుళ్లు జరుగుతాయని హెచ్చరించినట్లు సమాచారం. సిఎం సిద్ధ రామయ్య, డిప్యూటీసిఎం డికె శివకుమార్, హోంమంత్రి, నగరపోలీస్ కమిషనర్‌లను లక్ష్యంగా చేసుకున్నట్లుఅందులో పేర్కొన్నారు. బాంబుపేలుళ్లకు పాల్పడకుండా ఉండేందుకు 2.5మిలియన్ డాలర్లు చెల్లించాలని డిమాండ్ చేసినట్లు వెల్లడించారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## శాంతి భద్రతల అదుపు కోసం సిబ్బందికి నిత్యం డ్రిల్ నిర్వహణ తప్పనిసరి : ఐజి అశోక్
### -ఏలూరులో ఎస్పి కార్యాలయాన్ని వార్షిక తనిఖీ చేసి సంతృప్తి సంతృప్తి వ్యక్తం :

ప్రభాతవార్త-ఏలూరు : శాంతి భద్రతలకు విఘాతం కలిగినప్పుడు వాటిని అదుపులోకి తెచ్చేందుకు నిత్యం లాఠీ డ్రిల్, వెపన్ డ్రిల్ మరియు మాబ్ డ్రిల్ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని ఏలూరు రేంజ్ ఐజి జివిజి.అశోక్ కుమార్ అన్నారు. ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయాన్ని మంగళవారం ఐజి వార్షిక తనిఖీలు నిర్వహించారు. ఏలూరు జిల్లా ఎస్పీ కార్యాలయానికి చేరుకున్న ఐజి అశోక్ కుమార్ కు ఎస్పీ డి.మేరీ ప్రశాంతి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఇందులో భాగంగా సాయుధ బలగాల గౌరవ వందనాన్ని ఐజి స్వీకరించారు. ఈ సందర్భంగా ఐజి మాట్లాడుతూ ముద్దాయిల ఎస్కార్ట్స్ మరియు లాంగ్ ఎస్కార్ట్ విషయంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఈవీఎం ఎస్కార్ట్ లలో సిబ్బంది అత్యంత కట్టుదిట్టంగా భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకునే



విధంగా భద్రత కల్పించాలన్నారు. భవిష్యత్తులో ప్రతి ఒక్కరూ విధి నిర్వహణలో ఎటువంటి రిమార్క్ లేకుండా తమ ఉద్యోగాలు నిర్వర్తించాలని ఆశించారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎక్కడ ఎటువంటి అపోహలకు తావు



లేకుండా సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వర్తించి పోలీస్ శాఖకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఎస్పి ఆకాంక్షించారు. ఎన్నికల్లో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఐజి జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో గల వివిధ ఆర్మ్ డ్ రిజర్వ్ విభాగాలైన బెల్ ఆఫ్ ఆర్మ్స్, డాగ్ స్క్వాడ్, బీడీ టీం, ఎంటీవో, ఆర్ఐ స్టోర్స్ విభాగాల రికార్డులను పరిశీలించగా వార్షిక పనితీరును ఆర్మ్ డ్ రిజర్వ్ అడిషనల్ ఎస్పీ ఎస్ఎస్.శేఖర్ వివరించారు.

## కాలసర్ప దోష నివారణ పూజ లో
## డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ, సౌధనీకుమారి దంపతులు.

తాడేపల్లిగూడెం, మార్చి 5: ప్రభాతవార్త : పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో కృష్ణా జిల్లా మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన కాలసర్ప దోష నివారణ సామూహిక పూజలకు భక్తులు పోటెత్తారు. తాడేపల్లిగూడెం పరిసర ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ సారథ్యంలో తాడేపల్లిగూడెంలో గత రెండు నెలలుగా ధర్మ ప్రచార మహోత్సవములు జరుగుతున్నాయి. దేవదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ధార్మిక పరిషత్తు వీటిని నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం కృష్ణా జిల్లా మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో కాలసర్ప దోష నివారణ పూజలు జరిగాయి. డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ, సౌదని కుమారి దంపతులు ఈ పూజలో పాల్గొన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గ వ్యాప్తంగా వేలాదిమంది అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ పూజలో పాల్గొన్నారు. స్థానిక బలుసులమ్మ గుడి వద్ద ధర్మ ప్రచార మహోత్సవాల కోసం వేసిన భారీ పందిళ్ళలో కాలసర్ప దోష నివారణ పూజలు నిర్వహించారు. మోపిదేవి దేవస్థానంలో ఏ రీతినైతే కాలసర్ప దోష నివారణ పూజలు నిర్వహిస్తారో అదే రీతిన ఇక్కడ కూడా శాస్త్రోక్తంగా నిర్వహించారు. మోపిదేవి నుంచి వచ్చిన వేద పండితులు, ప్రధాన అర్చకులు, అర్చక స్వాములు వేద పఠనం, మంత్రోచ్ఛరణలతో కాలసర్ప దోష నివారణ పూజలు నిర్వహించారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి లింగాకృతిలో ఉండే భారతదేశంలోని ఏకైక ఆలయం మోపిదేవి ఆలయం అని ఈ సందర్భంగా మంత్రి కొట్టు సత్యనారాయణ తెలియజేశారు. అక్కడ స్వామి వారు స్వయంగా పుట్టలో నుంచి బయటకు వచ్చి ఇప్పటికి దర్శనం ఇస్తుంటారని పేర్కొన్నారు. అంతటి మహత్యం కలిగిన మోపిదేవి శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని తాడేపల్లిగూడెం తీసుకువచ్చి



ధర్మ ప్రచార మహోత్సవాలలో కాలసర్ప దోష నివారణ పూజలు నిర్వహించడం, అందులో మనందరం పాల్గొనే అవకాశం రావడం మనందరి అదృష్టంగా భావించాలన్నారు. రాష్ట్రంలో దేవాలయాలను పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. 152 కోట్లతో కాణిపాకం దేవస్థానం, 225 కోట్లతో విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానం, 215 కోట్లతో శ్రీశైలం దేవస్థానం ఇలా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రధాన ఆలయాలను కొన్ని వందల కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నామని మంత్రి కొట్టు వివరించారు. దేవాదాయ మంత్రిగా భగవంతుడు తనకు అవకాశం కల్పించడంతో ఆ అదృష్టాన్ని మన నియోజకవర్గ ప్రజలకు కూడా కలిగించాలని ఉద్దేశంతో ధర్మ ప్రచారంలో భాగంగా రాష్ట్రంలోని అన్ని ప్రధాన దేవాలయాలను ఇక్కడకు తీసుకువచ్చి విశేషమైన పూజలు, కళ్యాణాలు, హెూమాలు వంటివి నిర్వహిస్తున్నామన్నారు.



## సాగునీటి ఎద్దడి రాకూడదు :కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ

భీమవరం మార్చి 5 ప్రభాతవార్త : సాగునీటి ఎద్దడి తలెత్తే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి, సాగునీటికి ఇబ్బంది లేని విధంగా పగడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక స్పందన సమావేశం మందిరం నందు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కైగాల సత్యనారాయణ అధ్యక్షతన జిల్లా వ్యవసాయ సలహా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని శివారు ప్రాంతాల్లో రబీ పంట సాగుకు సాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తుగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. సాగునీరు విడుదల తగినంతగా ఉన్న కూడా కొన్ని ప్రాంతాల్లో ప్రవాహానికి క్రనాచు అడ్డుగా ఉండటంతో నీటిపారుదల తగ్గుతుందన్నారు. ఇటువంటి ప్రాంతాలను గుర్తించి క్రనాచు తొలగింపుకు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వెంటనే గ్రామ కమిటీని వీఆర్వో, లస్కర్, పోలీస్, వ్యవసాయ శాఖ సిబ్బందితోను, మండల కమిటీలను తాహాసిల్దార్, ఇరిగేషన్, ఎస్సై, వ్యవసాయ శాఖ అధికారులతో ఏర్పాటు చేయాలన్నారు. ఆయా టీంలు ప్రతిరోజు ఒక గంట కాలువల పర్యవేక్షణతో పాటు, కనీసం ఐదు మంది రైతులను కలిసి వారి ఇబ్బందులను తెలుసుకొని పరిష్కరించాలన్నారు. సాగునీటికి ఇబ్బందులు ఏర్పడుతున్న ప్రాంతాలను గుర్తించి అంచనాలను వెంటనే అందజేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. జిల్లాలో




ఎరువులు కొరత లేకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాగునీటి ఏద్దడి కారణంగా ఒక్క ఎకరా పంటకు కూడా ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బంది రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. తొలుత మండలాలు వారీగా వ్యవసాయ అధికారులతో ఆయా ప్రాంతాల సాగునీటిపై సమీక్షించారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కైగాల శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వర రావు, నీటిపారుదల శాఖ ఇఇ యం.దక్షిణామూర్తి, సివిల్ సప్లై జిల్లా మేనేజరు టి.శివరామ ప్రసాదు, జిల్లా సివిల్ సప్లై అధికారి యన్.సరోజ, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.కె. మురళీ కృష్ణ, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజరు ఏ.నాగేంద్ర ప్రసాదు, నాబార్డు డిడియం టి.అనిల్ కాంత్, ఇంచార్జి మార్క్ పెడ్ డియం సి.హెచ్.యల్. డి.వి. ప్రసాద గుప్త, జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి సభ్యులు కొట్టి కుటుంబ రావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఫోర్జరీ సంతకంతో...!భూ కబ్జా

పెనుమంట్ర ప్రభాతవార్త : పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండల భట్లమాగుటూరులో ప్రభుత్వ సర్వే నెంబర్ ను వైఎస్ఆర్ సీపీ నాయకులు విఆర్ఓ సంతకం ఫోర్జరీ చేసిన సంఘటన మంగళవారం ఆలస్యం వెలుగులోకి వచ్చింది. విఆర్ఓ జి నాగేశ్వరి వివరాలు ఇలా ఉన్నాయి. ప్రభుత్వ 178/6 సర్వే .నెం లో 6 సెంట్లు భూమిని తమ పేరు మీద వైస్ ఎంపీపీ ఈది అనిత భర్త ఈది ప్రవీణ్ తన పేర రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని అన్నారు . నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్ చేయించారని పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. ఆ సంతకాలు నావికాదని విఆర్ఓ జి నాగేశ్వరి అంటూ లబోదిబోమంటున్నారు.ఉన్నత అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరుతున్నారు .

## దళారీ వ్యవస్థ లేని సంక్షేమ పథకాలు అందిస్తున్న జగన్కు మరోసారి పట్టం కట్టండి : ఆళ్ల నాని పిలుపు

ప్రభాతవార్త-ఏలూరు : దళారీ వ్యవస్థ లేకుండా సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకే అందిస్తున్న జగన్మోహన్ రెడ్డికి రాబోయే ఎన్నికల్లో ప్రజలంతా తమ విలువైన ఓటు హక్కును వేసి మరోసారి పట్టం కట్టాలని మాజీ ఉపముఖ్యమంత్రి, ఏలూరు జిల్లా వైయస్ఆర్సిపి అధ్యక్షులు, ఏలూరు శాసనసభ్యులు ఆళ్ల నాని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్థానిక 44వ డివిజన్ పరిధిలోని గన్ బజార్ ప్రాంతంలో గల మీ సేవ కేంద్రం ఎదురుగా మహమ్మద్ నూర్ ఇంటి వద్ద వైయస్ఆర్సిపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆలనాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆళ్లనాని మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో సంక్షేమ పథకాలు ప్రజలకు నిస్వార్థపూరితంగా నేరుగా చేరవేసిన వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ఎన్నుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో 44వ డివిజన్ కార్పోరేటర్ పోలిమేర దాస్, వైయస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## ఓటు హక్కు పై అవగాహనా కార్యక్రమం



ప్రభాతవార్త నరసాపురం : స్థానిక శ్రీ వై.ఎన్.కళాశాల లోని ఎన్.ఎస్.ఎస్.యూనిట్ I & II మరియు సామాజిక సేవా విభాగం సంయుక్త ఆధ్వర్యంలో రాజుల్లంక, ఎల్.బి.చర్ల, బైనపాలెం గ్రామాలలో 'ఓటు హక్కుపై అవగాహన' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆఫీసర్ యాకోబు, సామాజిక సేవా విభాగ సమన్వయకర్త బి. ప్రసాద్ పాల్గొని, ముందుగా రాజుల్లంక సర్పంచ్ ముదునూరి మాద్రాజు గారిని కలసి కరపత్రాన్ని అందించి , అటుపిమ్మట ఆయా గ్రామ ప్రజలకు 'ఓటు హక్కును ఏ విధంగా సద్వినియోగ పరచుకోవాలి, నిజాయితీగా ఓటు వేయాలని, ప్రలోభాలకు, ప్రచారాలకు లోబడకూడదని, ప్రజాస్వామ్య రక్షణకి, ప్రభుత్వ నిర్మాణానికి ప్రధాన ఆయుధం ఓటని, దేశాభివృద్ధికి ఓటు ఒక ఆయువు పట్టని, ప్రతీ ఒక్కరూ ఆలోచనతో ఓటు హక్కును వినియోగించుకోవాలని, యువత ముందుండి తన కర్తవ్యాన్ని నిర్వర్తించి, అవినీతి రహిత నవ్య భారతదేశ నిర్మాణానికి ఇదే సరైన సమయమని, కాబట్టి, మనకు లభించిన ఈ ఓటు వేయడమనే రాజ్యాంగ హక్కును వృధా చేసుకోవద్దని' కర పత్రాలను పంచి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డా. గంధం శ్రీ రామ కృష్ణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అభ్యర్థి ఎవరైనా కూటమిని గెలిపించండి
## తూర్పు తాళ్లలో నాయకర్



ప్రభాతవార్త నర్సాపురం.: రాష్ట్రాన్ని అంధకారం నుండి బయటికి తీసుకురావాలంటే ఎంతో అనుభవం ఉన్న చంద్రబాబు ప్రజా సమస్యలపై అంకితభావం గల పవన్ కళ్యాణ్ కూటమిగా గల తెలుగుదేశం జనసేన ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలని జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు బొమ్మిడి నాయకర్ అన్నారు. మంగళవారం ఆయన తూర్పు తాళ్ల గ్రామంలో విలేకరులతో మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి ఒక్క అవకాశం అని చెప్పి రాష్ట్రాన్ని పూర్తిగా దివాలా తీయించారని ఏ రంగం కూడా ఇవాళ కచ్చితంగా నడవడం లేదని రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే కూటమి అధికారంలోకి రావాలని ప్రజలను కోరారు. అభ్యర్థి ఎవరైనా కూటమిని ఆశీర్వదించమని ఆయన అన్నారు. ప్రజా సమస్యలపై పోరాటంలో ముందున్నామన్నారు. కొత్త ప్రభుత్వం వస్తే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని ప్రజలు ఆలోచించి ఓటు వేయాల్సిన సమయం ఇదే అన్నారు.నరసాపురం నియోజకవర్గం తూర్పుతాళ్ళు గ్రామం కొండేటి వారి మెరక రామాలయం(కరింశెట్టి పాలెం) నుండి "జనంలోకి జనసేన" పేరుతో ఎన్నికల ప్రచారం మొదలుపెట్టిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బొమ్మిడి నాయకర్. ఈ సందర్భంగా రాబోయే ఎన్నికల్లో జనసేన – టీడీపీ ఉమ్మడి అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి అని నాయకర్ కోరారు. ఈ కార్యక్రమంలో జక్కం బాబ్జి, వలవల నాని, ఆకన చంద్రశేఖర్, కోటిపల్లి వెంకటేశ్వరరావు, కొల్లాటి గోపీకృష్ణ, డా. మాధంశెట్టి కోటేశ్వరరావు, బందెల రవీంద్ర, నిప్పులేటి తారకరామారావు, గుబ్బల మాద్రాజు, గంటా కృష్ణ, రావూరి సురేష్, చామకూరి సుబ్రమణ్యం, కడలి పద్మారావు, పులపర్తి నాగరాజు, బళ్ల హనుమంతు, పులపర్తి రాంబాబు, పులపర్తి వంశీ, పులపర్తి రామారావు, కేవీఆర్ మరియు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు భారీగా పాల్గొన్నారు.





## మహాశివరాత్రి మహోత్సవాలకు ముస్తాబైన భోగేశ్వరం

కలిదిండి మార్చి 5 (ప్రభాతవార్త) స్థానిక భోగేశ్వర లంకలో స్వయంభుగా కొలువై ఉన్న శ్రీ పార్వతీ సమేత శ్రీ పాతాళ భోగేశ్వర స్వామి వారి మహాశివరాత్రి మహోత్సవాలు ఈనెల 6వ తేదీ నుండి 10వ తేదీ వరకు అత్యంత వైభవపేతముగా నిర్వహించడానికి ఆలయ చైర్మన్ అడివి వెంకట గంగాధర్ శర్మ మరియు ధర్మకర్తల మండలి పర్యవేక్షణలో ఆలయ కార్య నిర్వహణఅధికారి శింగనపల్లి శ్రీనివాసరావు సారధ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారు.నేడు అనగా 6వ తేదీ అంకురార్పణతో కార్యక్రమాలు ప్రారంభం అవుతాయని, గురువారం అనగా 7వ తేదీ రాత్రి 1?20 నిమిషాలకు శ్రీ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం ఆలయ వ్యవస్థాపక కుటుంబ సభ్యులు మరియు చైర్మన్ అడివి వెంకట గంగాధర శర్మ దంపతులచే నిర్వహించబడునని,8వ తేదీ శుక్రవారం మహాశివరాత్రి తీర్ధం శ్రీ స్వామివారి దర్శనార్థం సుమారు లక్షమంది భక్తులు విచ్చేయుదురుని అంచనా తో అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఈవో సింగనపల్లి చెప్పారు.ప్రధానంగా ఉచిత దర్శనం, ప్రత్యేక దర్శనం, విఐపి దర్శనం ద్వారా భక్తుల శ్రీ స్వామివారిని త్వరగా దర్శించుకోగలరని స్నానాలు ఆచరించే భక్తులను దృష్టిలో ఉంచుకొని పంచభాగ్గల కోనేరులో స్నానం ఆచరించుటకు పగడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ప్రత్యేకంగా మరుగుదొడ్లు, మహిళలు బట్టలు మార్చుకోవడానికి ప్రత్యేక వసతి తో పాటు భక్తులు సహకారంతో ఉచిత ప్రసాదం, ఉచిత మజ్జిగ, పాలు వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేయనున్నట్లు, రాత్రులు అనగా7వ



తేదీ 8వ తేదీ భక్తులు శ్రీ స్వామివారి ఆలయ ఆవరణలో జాగరణ ఉండటం దృష్టిలో ఉంచుకొని పలు ఆధ్యాత్మిక పౌరాణిక నాటక ప్రదర్శనను ఏర్పాటు చేసారు. 8వ తేదీ మహాశివరాత్రి సందర్భంగా తవన్సు చెరువు నందు తెప్పోత్సవ కార్యక్రమం నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవమునకు కైకలూరు శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు దంపతులు ఉత్సవాలను ప్రారంభించి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పిస్తారని వివరించారు.మహాశివరాత్రి మహోత్సవాలకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు కొట్టి సత్యనారాయణ, ఏలూరు పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్,శాసనమండలి సభ్యులు జయ మంగళ వెంకటరమణ,మాజీ మంత్రివర్యులు చెరుకువాడ రంగనాథ రాజులు ప్రత్యేక అతిథులుగా విచ్చేయున్నారని తెలిపారు.దేవాదాయ ధర్మాదాయ శాఖ తరపున కాకినాడ ఉప కమిషనర్ మేడిపల్లి విజయ రాజు, స్థానిక ప్రజాప్రతినిధులు విచ్చేయనున్నారని దర్శనార్థం విచ్చేసే భక్తులకు వివిధ సంఘాల ద్వారా అన్న ప్రసాదం వితరణ ఉ



ందన్నారు.దర్శనార్థం విచ్చేసే భక్తులకు వాహన పార్కింగ్, విషయంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు, ఈ సంవత్సరం ప్రకాష్ లైటింగ్ యామగిరి వారు చే లైటింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు భారీ ఎత్తున తాటిక పందిర్లు,షామియానా పందిర్లు, పూల డెకరేషన్, మొదలగు అవసరాలను ముందస్తు చర్యలుగా తీసుకున్నారు. ఏలూరు ఎస్పీ పరివేక్షణలో డి.ఎస్.పి, కైకలూరు సీఐల నిర్వహణలో స్థానిక ఎస్సై భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు వారి వారి శాఖల ద్వారా భక్తులకు సేవ చేయుటకు అందుబాటులో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉత్సవాల ప్రత్యేక అధికారిగా ఏలూరు జిల్లా దేవాదాయ శాఖ అధికారి సిహెచ్ సుధాకర్ ని నియమించినదన్నారు. భక్తులు అత్యధికంగా విచ్చేసి శ్రీ స్వామి వారిని దర్శించి అనుగ్రహం పొందవలసినదిగా ఆలయ ఈవో శ్రీనివాసరావు కోరారు.

## పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్

భీమవరం టౌన్ మార్చి 5 ప్రభాతవార్త :మంగళవారం జిల్లా కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి జిల్లా పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ బుక్కులెట్స్ను జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్ కైగాల శ్రీనివాసరావు, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టరు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ నాబార్డు భారత దేశంలోని అన్ని జిల్లాలకు ప్రతి ఏటా పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్లను ప్రచురిస్తోందన్నారు. తద్వారా వాస్తవిక, అమలు చేయగల క్రెడిట్ అవసరాలను రూపొందించడంలో బ్యాంకర్లకు సహాయంగా ఉంటాయని కలెక్టర్ తెలిపారు. ఇది ఫైనాన్స్ స్థాయి, యూనిట్ ఖర్చులు, గ్రౌండ్ లెవల్ క్రెడిట్ ఫ్లో యొక్క సరళి, మారుతున్న పద్ధతులను పరిగణనలోకి తీసుకొని తయారు చేయబడుతుందన్నారు. ఆర్థిక సంవత్సరం 2024-25 లో ప్రాధాన్యతా రంగం కోసం మొత్తం ప్రొజెక్షన్ రూ. 1820405.04 లక్షలు, మొత్తం వ్యవసాయ అంచనా రూ. 1148246.56 లక్షలతో తయారు చేయబడింది, ఇది మొత్తం ప్రొజెక్షన్లో 63.07%. మొత్తం వ్యవసాయంలో, పంట రుణం రూ. 532648.37 లక్షలు, వ్యవసాయ టర్మ్ లోన్ రూ. 434730.47 లక్షలు, వ్యవసాయ మౌలిక సదుపాయాలు రూ. 50034.28 లక్షలు మరియు అనుబంధ కార్యకలాపాలు రూ. 130833.45 లక్షలు. రూ. 423468.50 లక్షలు %మీవీజు% లోన్ అంచనా వేయబడింది. ఎగుమతి క్రెడిట్ రూ. 21200.00 లక్షలు, విద్య రూ. 47 8478.00 లక్షలు, హౌసింగు రూ. 81990.00 లక్షలు, బ్యాంకు క్రెడిట్ రూ. 4378.50 లక్షలు, పునరుత్పాదక ఇంధనం, పునరుత్పాదక ఇంధనం, రూ. 1618.48 లక్షలు, ఇన్ఫర్మల్ క్రెడిట్ డెలివరీ (ఎస్హెచ్జిజి. ) రూ. 131025.00 లక్షలుగా చేర్చారు. పశ్చిమ గోదావరి జిల్లా కోసం 2024-25 ఆర్థిక సంవత్సరానికి పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ను నాబార్డు డిడియం టి.అనిల్ కాంత్



రూపొందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్ కైగాల శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జడ్. వెంకటేశ్వరావు, నాబార్డు టి.అనిల్ కాంత్, లీడ్ బ్యాంకు మేనేజరు ఏ. నాగేంద్ర ప్రసాదు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు కొట్టి. కుటుంబరావు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ లే అవుట్లు పై నిషేధం



చాట్రాయి, మార్చి5, ప్రభాతవార్త : అక్రమ లే అవుట్లు పై నిషేధం విధించినట్లు చాట్రాయి పంచాయితీ కార్యదర్శి నాగరాజు చెప్పారు. చాట్రాయి పోలీస్ స్టేషన్ పక్కన అక్రమంగా లేఅవుట్లు వేయడమే కాకుండా చెరువులో నుంచి మట్టిని కూడా అక్రమంగా తరలించారని దీనిపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన చెప్పారు. లేఅవుట్లో వేయాలంటే ముందుగా కమర్షియల్ గా ఆ భూమిని మార్పు చేసుకోవాలని ఆ విధంగా చేయకుండా అక్రమంగా లేఅవుట్లు వేసి అమ్మకాలు చేస్తున్నారని ఆయన చెప్పారు. దీనిపై నిషేధ ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు క్రయవిక్రయాలను నిలిపివేస్తున్నట్లు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి కూడా లేఖలు పంపినట్లు అని చెప్పారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా లేఅవుట్లు వేసి అక్రమంగా అమ్మకాలు జరిపితే పంచాయితీ రెవెన్యూ శాఖలు చర్యలు తీసుకుంటాయని ఆయన హెచ్చరించారు. ఆ అక్రమ లేఅవుట్లు వద్ద నిషేధ్యాలు విధిస్తూ బోర్డు కూడా పెట్టడం జరిగిందని అని చెప్పారు.

## సౌర శక్తి ద్వారా విద్యుత్ ఉత్పత్తి కోసం దరఖాస్తు చేసుకోండి.

అత్తిలి – మార్చి 5( ప్రభాత వార్త ): కేంద్రప్రభుత్వం కొత్తగా ప్రతిపాదించిన సౌర శక్తి ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసేవారి కోసం రాయితీలు ప్రకటించింది .ఆర్ సిసి స్లాబ్ ఉన్నవారు తమ గృహాలపైనా సోలార్ ప్యానల్ లు ఏర్పాటు చేసుకోవచ్చును 150 యూనిట్లు లోపు విద్యుత్ తయారు చేసేవారికి 30 వేలనుండి 60 వేల వరకు సబ్సిడీ ఇస్తుంది .300 యూనిట్లు లోపు విద్యుత్ తయారు చేసేవారికి 60 వేలనుండి 78 వేల వరకు సబ్సిడీ ఇస్తారు. 300 యూనిట్లు పైబడి విద్యుత్ తయారుచేసేవారికి 78 వేలు సబ్సిడీగా ఇస్తారు. విద్యుత్ ఉత్పత్తి చేసేవారు 300 యూనిట్ల వరకు వాడుకోవచ్చు ఆ పైబడి ఉత్పత్తి చేసిన విద్యుత్ ను డిస్కమ్ వారికి విక్రయించవచ్చని తణుకు పోస్టల్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ సూర్య ప్రకాష్ తెలిపారు. ఆసక్తి గలవారు తపాలా శాఖవారిని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## జయహో బీసీ విజయవంతం: ఆరిమిల్లి



అత్తిలి– మార్చి 5( ప్రభాత వార్త):జయహో బీసీ కార్యక్రమం విజయవంతం అయిందని తణుకు మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం, జనసేన ఉమ్మడి అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా తణుకు నియోజకవర్గం నుంచి అనేక మంది బీసీ సోదరులు తరలి వెళ్లారని చెప్పారు. . ఈ కార్యక్రమం వేదికగా బీసీ రక్షణ చట్టం రూపురేఖలు వెల్లడించారని, భవిష్యత్ లో బీసీలకు ఈ చట్టం ఒక రక్షణ కవచంలా ఉపయోగిస్తుందని ఆయన పేర్కొన్నారు. సకల జనుల చైతన్యం కోసం నిర్వహిస్తున్న రేపటికోసం పాదయాత్ర తణుకు రూరల్ మండలం తేతలి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ప్రారంభించారు. గ్రామంలోని అంబేద్కర్, ఎన్టీయార్, అల్లూరి సీతారామరాజు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్థానిక సమస్యల గురించి అడిగి తెలుసుకొన్నారు.రాధాకృష్ణ మాట్లాడుతూ వైసీపీ పాలన పట్ల జనం విసిగిపోయారని చెప్పారు. రైతులఅన్ని రకాలుగా మోసపోయారని పేర్కొన్నారు. ధరలు పెరిగిపోయి మహిళలు గగ్గోలు పెట్టేస్తున్నారని చెప్పారు. ఆదాయాలు లేక చిన్న దుకాణదారులు చితికిపోయారని వివరించారు. ఇంతటి ఇబ్బందులు పెట్టిన వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపాలని ప్రజలు నిర్ణయించుకొన్నారని రాధాకృష్ణ పేర్కొన్నారు. బీసీలకు, ఎస్సీలకు తెలుగుదేశం జనసేన అండగా ఉంటాయని వివరించారు. పైడిపర్రు లో వివిధ రోడ్లు, కాలనీల్లో ఆయన పర్యటించారు. మండపాక గ్రామం లో స్థానిక మహిళలు మంగళహారతులు ఇచ్చి పాదయాత్ర కు స్వాగతం తెలిపారు. పల్లె నిద్ర లో భాగంగా మండపాక లోనే ఆరిమిల్లి రాధాకృష్ణ బస చేశారు. ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బసవ రామకృష్ణ ,తణుకు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పితాని మోహన్, పట్టణ అధ్యక్షులు కలగర వెంకటకృష్ణ తణుకు మాజీ మున్సిపల్ చైర్మన్ పరిమి వెంకన్న, తణుకు మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు డిద్ల రవి కుమార్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండేటి శివ, అద్దాడ శ్రీనివాసరావు చింతల వెంకటేశ్వరరావు, మట్ట వెంకట్, కర్రెం సతీష్, పితాని గణేష్, మోపిదేవి శివ సిరిమల్లె సాంబశివరావు, ఆత్కూరు శివరామకృష్ణ ,మానే కోటేశ్వరరావు, నీలి సంఘం మాజీ అధ్యక్షుడు పెండాల ఎల్లపురాజు, మాజీ జడ్పీటిసి ఆత్కూరు బాలా త్రిపుర సుందరి, కార్య చిల్లి భాలు తెలుగుదేశం పార్టీ జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో చలో పోలవరం



చాట్రాయి, మార్చి 5, ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ చాట్రాయి మండల శాఖ ఆధ్వర్యంలో చలో పోలవరం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. చాట్రాయిలో వేంచేసి ఉన్న అభయ ఆంజనేయస్వామి విగ్రహం దగ్గర నుండి సుమారు 50 మంది భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా పోలవరం ప్రాజెక్టు సందర్శించడానికి తరలి వెళ్లారు. పోలవరం ప్రాజెక్టు నుండి గోదావరి జలాలను అనుసంధానం చేయాలని ఆలోచనతో నాడు భారతీయ జనతా పార్టీ ప్రధాన నాయకుడు ఇంద్రసేనారెడ్డి పోలవరం నుండి చాట్రాయి మీదుగా పాదయాత్రాన్ని నిర్వహించారు. గోదావరి జలాలను కృష్ణా జలాలకు అనుసంధానం చేయాలని ఆయన డిమాండ్ చేస్తూ1998లో పాదయాత్ర చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ కార్యకర్తలు బిజెపి జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. నాడు ఆయన చేసిన కృషి ఫలితంగా గోదావరి జలాలు పోలవరం ప్రాజెక్టు నుండి చింతలపూడి ఎత్తిపోతల పథకం ఫేజ్ 2 పనులు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా పనులు చేపట్టింది. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టు పనులను నిర్లక్ష్యం చేయడంతో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి బిజెపి ఏలూరు ఎంపీ అభ్యర్థి అయిన గారపాటి సీతారామాంజనేయ చౌదరి(తపన చౌదరి) కి విన్నవించనున్నట్లు జిల్లా కిషన్ మోర్చా నాయకులు కణమత రెడ్డి ముత్తారెడ్డి చెప్పారు. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చింతలపూడి ఎత్తిపోతల పథకం పేజ్2 పనులు సత్వరమే పూర్తిచేసేందుకు కృషి చేస్తామనిఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలోమండల బిజెపి అధ్యక్షులు ఓబిళ్ళలేని రాజా, ఆదిమూలం నాగమోహన శర్మ, పోతిరెడ్డిపల్లి చెన్నారావు, బుర్రి శ్రీకర్, గడ్డం సంజీవరెడ్డి,మందపాటి విద్యా ధర రెడ్డి, కలవల సుబ్బారావు, సూర్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## భువనపల్లిలో దొంగతనం

నిడమర్రు ప్రభత వార్త : నిడమర్రు మండలం భువనపల్లి గ్రామంలో సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాతభారీ దొంగతనం జరిగింది. గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సంకు శ్రీనివాసరావు ఇంట్లో దొంగలు పడి 65 కాసుల బంగారం 150 తులాల వెండి రెండు లక్షల పదకొండు వేలు రూపాయలు నగదు దోచుకుని వెళ్లారని నిడమర్రు పోలీసులకు ఫిర్యాదు చేశారు ఇంట్లో మేడ పైన శ్రీనివాసరావు నిద్రిస్తుండగా లోపల ఆయన భార్య పద్మ కుమార్తె నిద్రిస్తున్నారు. తలుపు గడియ బయటి నుండి లోపలికి ప్రవేశించారని కుటుంబ సభ్యులు తెలిపారు నిద్రలో ఉండగా ముగ్గరు ఆగంతకులు ఇంట్లోకి చొరబడి బీరువాలో ఉన్న నగదు వెండి బంగారపు వస్తువులు తీసుకెళ్లారని పోలీసులుకి ఫిర్యాదు చేశారు ఏలూరు నుండివచ్చిన డాగ్ స్క్వాడ్ బృందాలు పరిసరాలన్నీ గాలించాయి. క్లూస్ టీం దొంగతనం జరిగిన ప్రాంతంలో వేలిముద్ర సేకరణ చేశారు. ఏలూరు డి.ఎస్.పి శ్రీనివాసులు గణపవరం సిఐ ఎంవి సుభాష్ సంఘటన స్థలాన్ని పరిశీలించి దొంగలను త్వరలో పట్టుకునేందుకు టీములను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దొంగతనం జరిగిన ఇంట్లో ఎవరెవరు ఉంటున్నారు, ఇంటికి ఎవరెవరు వచ్చి వెళ్తున్నారు తదితర విషయాలపై కుటుంబ సభ్యుల వద్ద ఆరా తీస్తున్నామని పోలీసులు వెల్లడించారు. ఈ మధ్యకాలంలో భారీ స్థాయిలో దొంగతనం జరగడం ఇదేనని త్వరలోనే దొంగలను పట్టుకుంటామని వెల్లడించారు.

## చాట్రాయి మండల జనసేన నాయకులలో అసంతృప్తి

### - తెదేపా కలుపుకోవటం లేదని ఆరోపణ - కానరాని ఉమ్మడి కార్యాచరణ



చాట్రాయి, మార్చి 5, ప్రభాతవార్త : చాట్రాయి మండల జనసేన నాయకులు అసంతృప్తిగా ఉన్నట్టు తెలుస్తోంది.తెలుగుదేశం పార్టీతో జనసేన అధినేత పొత్తు పెట్టుకున్నప్పటికీ చాట్రాయి మండలంలో మాత్రం తెలుగుదేశం నాయకులు కలుపుకుపోవటం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రతిమండలంలో ఉమ్మడి కార్యాచరణ కార్యక్రమాలు చేపట్టాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చినప్పటికీ తెలుగుదేశం నాయకులు జనసేన నాయకులను దూరంగా పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా కొలుసు పార్థసారధిని నియమించగా ఇటీవల చాట్రాయి రాగా జనసేన నాయకులకు ఎటువంటి ఆహ్వానం లేదనివారు ఆరోపిస్తున్నారు. స్టేజి మీద నుండి జనసేన నాయకులు వేదిక మీదకు రావాలని పిలిచినప్పటికీ అక్కడకు ఒకరు కూడా హాజరు కాకపోవడంతో ఎవరు స్టేజి ఎక్కిన దాఖలాలు లేవు. ఈ కార్యక్రమానికి తమను ఆహ్వానించలేదని అందువల్లే హాజరు కాలేదని పలువురు నాయకులు తెలియజేస్తున్నారు. చాట్రాయి మండలంలో జనసేన పార్టీలో ఉత్సాహంగా పనిచేసే యువత ఉన్నప్పటికీ వారిని ప్రోత్సహించే విధంగా తెలుగుదేశం పార్టీ వ్యవహరించటం లేదని పలువురు విమర్శిస్తున్నారు. కనీసం నియోజకవర్గస్థాయి నాయకుడైన జనసేనకు ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న బర్మా ఫణి బాబును కూడా ఆహ్వానించకపోవడం పట్ల పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రస్థాయిలో తెలుగుదేశం పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమంలో జనసేన నేత పవన్ కళ్యాణ్ పాల్గొని పూర్తి మద్దతు ప్రకటించడమే కాకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ధైర్యంగా విమర్శిస్తున్నారని మండల స్థాయిలో నియోజకవర్గస్థాయిలో తెలుగుదేశం నాయకులు దూరంగా పెడుతున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జనసేన నాయకులను కలుపుకొని పోకపోతే చాట్రాయి మండలంలో మెజార్టీ సాధించి అవకాశాలు ఉండవని ఇది తెలుగుదేశం నాయకులు తెలుసుకోవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## మండల తెదేపా అధ్యక్షురాలుగా బాధ్యతలు స్వీకరించిన వరలక్ష్మి



చాట్రాయి, మార్చి 5, ప్రభాతవార్త : మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలుగా బొట్టు వరలక్ష్మి నూజివీడు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి కొలుసు పార్థసారధి సమక్షంలో మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు మండల అధ్యక్షుడిగా పని చేసిన మరిడి చిట్టిబాబును తొలగిస్తూ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు అచ్చెం నాయుడు ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు వెంటనే బొట్టు వరలక్ష్మిని నియమిస్తూ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో మంగళవారం నూజివీడులో పార్థసారధిని భారీ ర్యాలీతో వెళ్లి కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మండలంలో పార్టీలో గ్రూపు తగాదాలు లేకుండా సమన్వయం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఆమె వివరించారు. అక్కడి నుండి మంగళగిరిలో జరిగే బీసీ గర్జనకు తరలి వెళ్లారు.

## వీఆర్వే కొదమ సుబ్బారావుకు ప్రమాదం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెం వీఆర్వే కొదమసుబ్బారావుకు మంగళశారం గుర్వాయిగూడెంలో ప్రమాదం జరిగింది. జంగారెడ్డిగూడెం నుంచి గుర్వాయిగూడెం వెళ్తున్న వీఆర్వే సుబ్బారావును కామవరపుకోట నుంచి పూర్తిగా మద్యం సేవించి జంగారెడ్డిగూడెం వస్తున్న ద్విచక్రవాహనం ఢీకొంది. విషయం తెలుసుకున్న జంగారెడ్డిగూడెం తహసీల్దార్ స్లీవ జోజి తన సిబ్బందిని వెంటనే అప్రమత్తం చేశారు. 108 వాహనంలో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తలకు, కాళ్లకు, చేతులకు బలమైన గాయాలు కావడంతో సుబ్బారావును తహసీల్దార్ స్లీవ జోజి దగ్గర ఉండి 108 వాహనంలో ఏలూరు తరలించారు. ఆయన జిల్లా వైద్యాధికారులతో మెరుగైన వైద్య సేవలందించాలని ఫోన్ ద్వారా సమాచారం అందించారు. లక్కవరం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## నాణ్యతా ప్రమాణాలతో రోడ్డును నిర్మించాలి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : బుట్టాయగూడెం రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమణాలు పాటించాలని, నాణ్యతతో రోడ్డు నిర్మించాలని జంగారెడ్డిగూడెం మున్సిపల్ చైర్పర్సన్ బత్తిన నాగలక్ష్మి అన్నారు. బుట్టాయగూడెం రోడ్డును రూ. 1.72 కోట్లతో నిర్మాణం ప్రారంభించారు. ఈ రోడ్డు నాణ్యతను మంగళవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ నాగమణి మాట్లాడుతూ ఈ రోడ్డులో భారీ వాహనాలు తిరుగుతాయని, దాన్ని దృష్టిలో ఉంచుకుని రోడ్డును అత్యంత ప్రమాణాలతో నిర్మించాలన్నారు. అలాగే, ఈ రోడ్డు నిర్మాణాన్ని 20 రోజుల్లో పూర్తి చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వైస్చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, పట్టణ వైసీపీ అధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య, 2వ వార్డు కౌన్సిలర్ పెసరగంటి గంగ, వైసీపీ నాయకులు మేడవరపు విద్యాసాగర్, బత్తిన చిన్న, మానవత రమణమూర్తి, గెద్దాడ శ్రీనివాసరావు, చిప్పాడ వెంకన్న, నేత్రు గణేష్, షేక్ అమీర్, పి.త్రిమూర్తులు పాల్గొన్నారు.

## పుట్లగట్లగూడెంలో పారామిలటరీ బలగాలు కవాతు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మండలంలోని పుట్లగట్లగూడెంలో మంగళవారం పారామిలటరీ బలగాలు కవాతు ప్రదర్శన చేశారు. కవాతు ద్వారా రానున్న సార్వత్రిక ఎన్నికలకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలకు భరోసా కల్పించారు. ఈ కవాతు ప్రదర్శనలో జంగారెడ్డిగూడెం సీఐ రాజేష్, లక్కవరం ఎస్సై సుధీర్ పాల్గొన్నారు.

## చెరుకు వాడ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు.



ఉండి. మార్చి5. ప్రభాత వార్త :అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని చెరుకువాడ గ్రామంలో సచివాలయం దగ్గర ఉన్న అంగన్వాడీ కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వారోత్సవాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన అంగన్వాడి సూపర్వైజర్ పి. మేరీ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలన్నారు. స్త్రీ లేనిదే జననం లేదని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ స్త్రీని గౌరవించాలన్నారు. ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని స్త్రీలు అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. లింగ వివక్షత చూపించరాదన్నారు. లింగ పరీక్షలు చేయించుకోరాదని స్త్రీ పురుషుల వ్యత్యాసం ఉండరాదు అన్నారు. భేటీ బచావో భేటీ పడావో బాల్య వివాహాలు గురించి ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో జీఎంఎస్ కె .అలేఖ్య ఏఎన్ఎం. అనూష, ప్రధానం ఉపాధ్యాయురాలు మంగతాయారు, అంగన్వాడీ కార్యకర్తలు విజయ్, శాంతిరత్నం, విజయ రత్నకుమారి, కనకదుర్గ, పద్మ రాణి తదితరులు పాల్గొన్నారు.

## బలవంతంగా తాళికట్టి అత్యాచారం చేసిన వ్యక్తి అరెస్ట్.

అత్తిలి – మార్చి 5 (ప్రభాత వార్త ): అత్తిలి మండలం ఈదూరు గ్రామానికి చెందిన పూలవర్తి అయ్యప్ప అనే యువకుడు తాళి కట్టి అత్యాచారం చేసాడనే ఆరోపణపై పోక్సో చట్టం క్రింద అరెస్ట్ చేసినట్లు అత్తిలి పోలీసులు తెలిపారు. ఈదూరు గ్రామానికి చెందిన నిందితుడు అయ్యప్ప గతనెల 18 వ తేదీ రాత్రి ఇంట్లో మైనర్ బాలిక నిద్రిస్తున్న గదిలోకి చొరబడి అంగీకరించకపోతే చంపుతానని చెప్పి అత్యాచారం చేసాడని , తిరిగి 26 వ తేదీ రాత్రి బాలిక నిద్రిస్తున్న గదిలోకి వచ్చి బలవంతంగా తాళికట్టి అత్యాచారం చేసాడని తల్లి ఫిర్యాదు చేసింది .దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన ఎస్.ఐ వి. రాంబాబు నిందితుడిని అరెస్ట్ చేసి తణుకు కోర్టు లో రిమాండ్ నిమిత్తం హాజరు పరిచారు.

## రాష్ట్రంలో మహిళలకు ప్రాధాన్యత



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మహిళలకు రాష్ట్రంలో ప్రాధాన్యత లభించిందని, సీఎం జగన్మోహన్రెడ్డి అన్ని సంక్షేమ పథకాలను మహిళలకు అందిస్తున్నారని మున్సిపల్ చైర్పర్సన్ బత్తిన నాగలక్ష్మి అన్నారు. స్థానిక రెండవ సచివాలయ పరిధిలోని నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు పథఖం కింద మంజూరైన ఇంటి స్థలాలకు రిజిస్ట్రేషన్ పట్టాలను పంపిణీ చేశారు. ఈస ందర్భంగా జరిగిన సభకు మున్సిపల్ మేనేజర్ కేవీ.రమణ అధ్యక్షత వహించారు. చైర్పర్సన్ బత్తిన నాగలక్ష్మి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మహిళలంతా సీఎం జగన్కు ఓటేసి ఆయనకు అఖండ మెజార్టీ చేకూర్చాలని కోరారు. వైసీపీ నాయకుడు జెట్టి గుర్నాథరావు మాట్లాడుతూ జంగారెడ్డిగూడెంలో ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్రెడ్డి పాలనలో ఇళ్ళస్థలాలు మంజూరుచ ఏయించిన విషయాన్ని గుర్తు చేశారు. అన్ని హక్కులతో నేడు సీఎం జగన్మోహన్రెడ్డి మహిళలకు ఇళ్ళ స్థలాలు పట్టాలు మంజూరు చేయించడం, దేశంలోనే ప్రథమమని పేర్కొన్నారు. మహిళల అభ్యున్నతికి సీఎం జగన్ అన్ని విధాల సహకరిస్తున్నారని తెలిపారు. సమావేశంలో వైస్చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, పట్టణ వైసీపీ అధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య, షేక్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ షేక్ అక్బర్ తదితరులు ప్రసంగించారు. అనంతరం లబ్ధిదారులకు ఇళ్ళస్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు. కాగా, ఏలూరు ఎం.పీ అభ్యర్థి కారుమూరి సునీల్కుమార్ యాదవ్, చింతలపూడి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజులను గెలిపించాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పిపిఎన్.చంద్రరావు, మానవత రమణమూర్తి, నేకూరి కిషోర్, ఉగ్గం దుర్గాప్రసాద్, వైసీపీ నాయకులు మేడవరపు విద్యాసాగర్, బత్తిన చిన్న, చిప్పాడ వెంకన్న, పెసరగంటి గంగమ్మ, గెద్దాడ శ్రీను, పంది రాజా, నేత్రు గణేష్, షేక్ అమీర్, విష్ణు, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ అభ్యర్థి రోషన్కుమార్ విస్తృత పర్యటన



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలో మంగళవారం చింతలపూడి నియోజకవర్గ టీడీపీ – జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి సొంగా రోషన్కుమార్ విస్తృతంగా పర్యటించారు. పట్టణంలోని పలువురు ప్రముఖులను, రాజకీయ ప్రతినిధుల గృహాలకు స్వయంగా వెళ్ళి వారిని కలుసుకున్నారు. పట్టణంలోని పేరిచర్ల జగపతిరాజు, కర్పూరం నారాయణరావు, నడింపల్లి సత్యనారాయణరాజులను రోషన్ మర్యాదపూర్వకంగా కలిసి రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. స్థానిక అంబిక హోటల్లో టిఫిన్ తీసుకుని ఆయన హోటల్ కస్టమర్లను, సమీపంలోని దుకాణదారులు, యజమానులను కలిసి తనను గెలిపించాలని అభ్యర్థించారు.గరుడ పక్షి నగర్లో ఆయన ఇంటింటికి తిరిగి ఓటుతో టీడీపీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఈయనతో పాటు పట్టణ పార్టీ అధ్యక్షుడు రావూరి కృష్ణ, ప్రధాన కార్యదర్శి తూటికుంట రాము, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## భాష్యంలో కల్చరల్ డే వేడుకలు



కైకలూరు మార్చి 5 ( ప్రభాతవార్త) నియోజకవర్గ కేంద్రమైన కైకలూరు పట్టణంలోని భాష్యం పాఠశాలలో మంగళవారం “ కల్చరల్ డే సెలబ్రేషన్స్” ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భాష్యం వెస్ట్ జోన్ జెడీ.ఈ. ఓ. ఎ శ్రీమన్నారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉ న్నతమైన వ్యక్తిత్వాన్ని సాధించి, సమాజాభివృద్ధికి తోడ్పడడమే విద్య యొక్క పరమావధి అని తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్. బి. రామాంజనేయులు మాట్లాడుతూ ఎంత ఉన్నత విద్యావంతులైనా, తల్లిదండ్రులు ఋణం తీర్చలేనిది కాబట్టి వారిని జీవితంలో నిర్లక్ష్యం చేయరాదని తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో బోధన,బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు.



ఆగిరిపల్లి మార్చి 5 ప్రభాతవార్త. :స్థానిక వైఎస్ఆర్ క్రాంతి పదం కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు వైఎస్ఆర్ క్రాంతి పదం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం వైభవంగా నిర్వహించారు. సిడిపిఓ ఎస్ వైమురాణి మాట్లాడుతూ సృష్టికి మూలం మహిళ అని ఇంటికి దీపం ఇల్లాలు ఇల్లాలు చదువు ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అని అన్నారు. ప్రతివారు ఆడపిల్లలను వన్నాది చదువులకు చదివించినట్లయితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు అని బాల్యవివాహాలు లేకుండా చూడాలని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆటల పోటీలు పాటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. బాగా పనిచేసిన సీసీలకు వివోఏలకు ఎంఎస్ఓబి సభ్యులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎమ్ బోలగాని రామకృష్ణ ఎమ్మెస్ కార్యదర్శి సమ్మక్క సూపర్వైజర్లు వివో ప్రెసిడెంట్లు అంగన్వాడీ టీచర్లు వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లీమ్ సోదరుల నిజాయితికి సత్కారం



ప్రభాతవార్త నరసాపురం :స్థానిక శ్రీ వై ఎన్ కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డా. చినమిల్లి సత్యనారాయణ రావు ఈ రోజు సాయంత్రం పాస్ పోర్ట్ ను పోగొట్టు కోవడం జరిగింది. స్థానిక ముస్లిం సోదరులైన వల్లీ, బషీర్ లకు సౌభాగ్య హాస్పిటల్ వీధిలో అది దొరకడం, దానిని నేరుగా కళాశాలకు వచ్చి సత్యనారాయణ రావు కి అందజేయడం జరిగింది. దానికి డా. సత్యనారాయణ రావు మాట్లాడుతూ, నిజాయితీకి, మంచికి మారుపేరు మన నరసాపురం ముస్లిమ్ సోదరులంటారని అది నేడు మరొక సారి నిరూపణ చేశారని, వారిని అభినందించి శాలువాతో సత్కరించి, చిరు బహుమానాన్ని అంద చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కణకారావు, పి.జి. డైరెక్టర్ డా. నిమ్మల చింతా రావు పాల్గొని ఇరువురిని అభినందించారు.





నరసాపురం పట్టణంలో 2.12 కోట్ల రూపాయలతో నిర్మించి, త్వరలో ప్రారంభంకాబోతున్న మున్సిపల్ ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంను సందర్శించిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద రాజు నరసాపురం :

## జనసేన తెలుగుదేశం పార్టీలతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం



నిడమర్రు ప్రభతవార్త ఉంగు టూరు మండలం చే బోలు గ్రామం లో జనంలోకి జనసేన కార్యక్రమంలో పత్సమట్ల ధర్మరాజు జనసేన తెలుగుదేశం పార్టీలతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఉంగుటూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పత్సమట్ల ధర్మరాజు అన్నారు జనంలోకి జనసేనకార్యక్రమంలో భాగంగా ఉంగుటూరు మండలం చేబ్రోలు గ్రామంలో పత్సమట్ల ధర్మరాజు 4వ రోజు పర్యటించారు .గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి జనసేన పార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ ఆశయాలను వివరించారు.వారి యొక్క సమస్యలను ధర్మరాజు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ధర్మరాజు మాట్లాడుతూ జగన్ రెడ్డి నియంత పోకడలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని, ప్రతిపక్ష నాయకుల పై కక్ష పూరిత చర్యలకు పాల్పడుతున్న జగన్ రెడ్డిని ఇంటికి సాగనంపాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు.ప్రస్తుత వైసీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కనుచూపు మేర కూడా కనిపించటం లేదని తెలిపారు. మీ ఓటు అనే ఆయుధంతో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించి, జనసేన – టీడీపిల ప్రభుత్వాన్ని స్థాపించి రాష్ట్ర అభివృద్ధికి తొడ్పాడలని కోరారు. అనంతరం జనసైనికులు గ్రామంలో పారిశుద్ధ కార్మికులకు పత్సమట్ల ధర్మరాజు చేతులు మీదుగా వస్త్రాలను అందజేశారుగ్రామంలో యువత,మహిళలు,పెద్దలు ధర్మరాజు కి ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న నాయకులు, మండల అధ్యక్షులు,IT -WING కో ఆర్డినేటర్,గ్రామ అధ్యక్షులు, నియోజకవర్గం జనసేన నాయకులు, గ్రామ జనసైనికులు, గ్రామ టీడీపీ నాయకులు, వీర మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సంఘం నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలి.

### జాయింట్ కలెక్టర్ ఎస్. రామ సుందర్ రెడ్డి ఆదేశం...



ఉండి:మార్చి 05, ప్రభాత వార్త: ఎన్నికల సంఘం నియమ నిబంధనలు తుచ తప్పకుండా పాటించి, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అధికారులు సంసిద్ధులుగా ఉండాలని జిల్లా జాయింటు కలెక్టరు, ఉండి నియోజకవర్గ ఆర్వో ఎస్.రామ్ సుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. స్థానిక యంపిడివో కార్యాలయం సమావేశ మందిరంలో ఎఫ్ఎస్ టి (ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్), వి ఎస్ టి (వీడియో సర్వే లైన్స్ టీం), వివిటి (వీడియో వ్యూయింగ్ టీమ్), ఎస్ ఎస్ టి (స్టాటిక్ సర్వే లైన్స్ టీం) టీంలతో జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి మంగళవారం సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఒక్కో పార్లమెంటు నియోజకవర్గానికి పోటీ చేస్తున్న అభ్యర్థి 95 లక్షల రూపాయల వరకు ఖర్చు చేయుటకు అనుమతి ఉందని, అలాగే శాసనసభ నియోజకవర్గానికి పోటీ చేసే అభ్యర్థి 40 లక్షల రూపాయల వరకు ఖర్చు చేయుటకు అనుమతి ఉందన్నారు. అంతకుమించి ఖర్చు చేస్తే ఆయా అభ్యర్థులు అర్హత కోల్పోతారన్నారు. అన్ని బృందాలు వారికి అప్పగించిన విధంగా అభ్యర్థుల ఖర్చుల వివరాలను సంబంధిత రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. అభ్యర్థులు వారి ఖర్చులు నివేదికలను మూడుసార్లు వ్యయ పరిశీలకులకు చూపించాల్సి ఉంటుందన్నారు. ఎక్కడైనా అక్రమంగా నగదు గాని, వస్తువులు గాని, రవాణా చేస్తున్న, లేదా పంపిణీ చేస్తున్న వెంటనే ఎన్నికల సీజరు మేనేజ్మెంట్ సిస్టం ఈఎస్ఎంఎస్ యాప్ లో వివరాలు నమోదు చేయాలన్నారు. 10 లక్షల రూపాయలకు మించి ఎక్కడైనా నగదు పట్టుకున్న పక్షంలో ఆదాయపువన్ను అధికారి తెలియజేసి సీజ్ చేయించాలన్నారు. ఎవరైనా సరే 50 వేల రూపాయలకు మించి నగదు తీసుకెళ్తుంటే పట్టుకోవాలని, 10 వేల రూపాయల విలువ చేసే బహుమతులు, వివిధ రకాల వస్తువులు కాని ఉంటే సీజ్ చేయాలన్నారు. స్టార్ క్యాంపెనర్ వద్ద ఒక లక్ష రూపాయల వరకు ఉంచుకునేందుకు అనుమతి ఉందన్నారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచార ప్రకటనలు కోసం తప్పనిసరిగా మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ (ఎం సి ఎం సి)వద్ద ముందస్తుగా అనుమతి పొందాల్సి ఉంటుందన్నారు. చెల్లింపు వార్తలను గుర్తించి అభ్యర్థుల ఖాతాలో ఖర్చు కింద జమ చేయవలసి ఉంటుందని జిల్లా జాయింటు కలెక్టరు,ఉండి నియోజకవర్గం ఆర్వో ఎస్. రామ్ సుందర్ రెడ్డి తెలిపారు ఈ సమావేశం లో ఎఫ్ ఎస్ టి (ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్), వి ఎస్ టి (వీడియో సర్వే లైన్స్ టీం), వివిటి (వీడియో వ్యూయింగ్ టీమ్), ఎస్ ఎస్ టి (స్టాటిక్ సర్వే లైన్స్ టీం), తదితరులు పాల్గొన్నారు.

## 16వ తేదీన జాతీయ లోక్ అదాలత్

### న్యాయమూర్తి జి. రామకృష్ణ



నిడదవోలు మార్చి 5 (ప్రభాతవార్త): జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ సూచన మేరకు రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు నిడదవోలు కోర్టు ఆవరణలో ఈనెల తొమ్మిదవ తేదీన జరగాల్సిన జాతీయ లోక్ అదాలత్ ను 16వ తేదీ శనివారం నాటికి మార్చినట్లు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జి. రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడదగిన అన్ని రకాల సివిల్ క్రిమినల్ కేసులు ప్రీ లిటిగేషన్ కేసులు రాజీ చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. ఈ మార్పును గమనించి పోలీసులు కక్షిదారులు న్యాయవాదులు అత్యధిక కేసులు పరిష్కారానికి సహకరించాలని ఆయన కోరారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం



ఉండి. మార్చి5. ప్రభాతవార్త : లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్య నేరమని, వాటిని ప్రోత్సహించరాదని అంగనవాడి ఆకివీడు ప్రాజెక్టు సిడిపిఓ. వాణి విజయరత్నం, సూపర్వైజర్ కె. నాగలక్ష్మి అన్నారు. మండల పరిధిలోని పెద్దపుల్లేరు సచివాలయం దగ్గర ఉన్న అంగనవాడి కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఆరోత్సవాల్లో భాగంగా మహిళా దినోత్సవ వేడుకను అంగరంగ వైభవంగా మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాణి విజయరత్నం, నాగలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలను నిర్మూలించాలన్నారు. ప్రతి మహిళను గౌరవించాలన్నారు. లింగ బేధం పాటించరాదన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగుతున్నారు అన్నారు. మహిళలు సాధించలేనిది ఏదీ లేదని గుర్తు చేశారు. మహిళలకు చట్టసభలలో ప్రాతినిధ్యం పెంచాలన్నారు. మహిళలపై అగత్యాలను అరికట్టాలన్నారు. మహిళలకు రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉమ్మడి అభ్యర్థి రామరాజును గెలిపించాలి...

### మండలంలో సుడిగాలి పర్యటనలు...



ఉండి. మార్చి5. ప్రభాత వార్త :ఉండి నియోజకవర్గ టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థి మంతెన రామరాజును అత్యధిక మెజార్టీ గెలిపించుకోవడం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షులు మాజీ అధ్యక్షులు కరిమేరకు నాగరాజు, జుత్తుగా శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల పరిధిలో ఉన్న 19 గ్రామాలలో టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థి మంతెన రామరాజు, జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ జుత్తిగ నాగరాజు టిడిపి కార్యకర్తలు జనసేన కార్యకర్తలు సుడిగాలి పర్యటనలు చేశారు. పలు గ్రామాల్లో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోత్తూరి వెంకటేశ్వరరాజు నివాసం వద్ద విలేకరుల సమావేశం రామరాజు, నాగరాజు నిర్వహించారు. ఈ సమావేశంలో రామరాజు మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఉండి కంచుకోటలో తెలుగుదేశం జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తెలుగుదేశం జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని ఆకాంక్షించారు. జగన్ పాలనలో ఆక్వా రంగం కుదేలైంది అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన నాయకులు చెన్నం శెట్టి హరినాయుడు గు ల్లిబిల్లి సత్యనారాయణ, కట్ట రాంబాబు, ఉంగరాలు నాగేశ్వరరావు, ఇ రిమ్ కి బుజ్జి, ఎర్ర రవి ఎడవల్లి వెంకటేశ్వరరావు బలరామ కృష్ణ యాదవ్, బండారు వీర రాఘవులు, తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాలలో సచివాలయాలు ప్రారంభోత్సవాలు...



ఉండి. మార్చి5. ప్రభాత వార్త: మండల పరిధిలోని చిలుకూరు, పెదపులేరు, గ్రామాలలో నూతనంగా నిర్మించబడిన గ్రామ సచివాలయాలను రైతు భరోసా కేంద్రాలను ఉండి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ పివిఎల్ నరసింహారాజు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసింహ రాజు మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యానికి, రైతుల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా ప్రతి గ్రామంలో నూతన సచివాలయాలు రైతు భరోసా కేంద్రాలను నిర్మించిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి అనేక పథకాలు తీసుకురావడం జరిగిందన్నారు. జల జీవన మిషన్ ద్వారా మంచినీటి సమస్య పరిష్కారం జరుగుతుందన్నారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా పాలన సాగుతుందని వెల్లడించారు. ప్రజల ఆశీస్సులు జగన్మోహన్ రెడ్డి మీద నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు తన మీద ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ముదునూరి సోమరాజు, కరణం పార్వతి, జడ్పిటిసి రణస్థల కనకదుర్గ మహంకాళి, ఎంపీపీ ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు, అచ్చారావు, గూండా బత్తుల సుబ్బారావు, ఏఎంసీ చైర్మన్ బొక్క వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అరాచక పాలనకు చరమగీతం పాడాలి.ధర్మరాజు



గణపవరం ప్రభాతవార్త మార్చి 5: రాష్ట్రంలో ఆరాచక పాలనకు చరమ గీతం పడేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి జనంలోకి జనసేన కార్యక్రమంలో పత్సమట్ల ధర్మరాజు పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనకు చరమగీతం పాడాలని ఉంగుటూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పత్సమట్ల ధర్మరాజు అన్నారు గణపవరం మండలం అప్పన్న పేట మల్లపురాజపేట గ్రామాలలో ఉంగుటూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పత్సమట్ల ధర్మరాజు పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక జనసేన నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి వారి యొక్క సమస్యలను, గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో ఏ మాత్రం కూడా అభివృద్ధి జరగలేదని, కనీస సౌకర్యాలైన రోడ్లు, డ్రైనేజి వ్యవస్థ కూడా సరిగ్గ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు . రాష్ట్రంలో అరాచక పరిపాలన కొనసాగుతుందని దీనికి చరమగీతం పాడేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు జంపా శ్రీనివాస్, నిడమర్రు మండల అధ్యక్షులు నిమ్మల దొరబాబు, జిల్లా సంయుక్త కార్యదర్శి గంగుమోలు చిన రత్తయ్య,మండల నాయకులు తోట శ్రీను, తానేటి జోగేశ్వరావు,శివ, నాగార్జున,నియోజకవర్గం జనసేన నాయకులు, గ్రామ జనసైనికులు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడే మండల పరిషత్ సమావేశం

అత్తిలి – మార్చి 5( ప్రభాత వార్త ): అత్తిలి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షుడు మక్కా సూర్యనారాయణ అధ్యక్షతన బుధవారం జరుగుతుందని ఎంపిడిఓ వివి ఎస్ రామారావు తెలిపారు . మండలంలోని ఎంపిటిసిలు , సర్పంచ్లు , అధికారులు పాల్గొనాలని కోరారు.

## గుర్తుండిపోయే నేత సత్యనారాయణ



పాలకోడేరు ప్రభాతవార్త ( మార్చ్ 5).: లిడివైఎఫ్ఐ వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడుగా అనేక పోరాటాల్లో అలుపెరగని నాయకుడిగా కామ్రేడ్ చేబోలు సత్యనారాయణ గుర్తుండిపోతారని సిఐటియు జిల్లా అధ్యక్షులు జె ఎన్ వి గోపాలన్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కం శెట్టి సత్యనారాయణ అన్నారులి అమరజీవి కామ్రేడ్ చేబోలు సత్యనారాయణ నాలుగో వర్ధంతి సభ పాలకోడేరు ప్రజాసంఘాల కార్యాలయం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శేషపు ఆశ్రియ్య అధ్యక్షతన జరిగింది ఈ సభలో గోపాలన్ సత్యనారాయణ మాట్లాడుతూ నాడు కూలి పోరాటాల్లో ఇళ్ల స్థలాలు పోరాటాల్లో అలుపెరగని పోరాటం నిర్వహించారన్నారు మోగల్లు గ్రామంలో జన్మించిన సత్యనారాయణ యువజన సంఘం సేవకార్యక్రమాలకు ఆకర్షితులై సేవలందిస్తూ అనేకమంది ప్రజల మన్ననలు పొందారన్నారు చివరగా గరగపర్రు పోరాటంలో పాల్గొని చనిపోయే వరకు కేసుల్లో ఉన్నటువంటి వ్యక్తిగా గుర్తుండిపోతారన్నారు ఆయన మృతి ప్రజాసంఘాలకు తీరని లోటని వారన్నారు ఈ కార్యక్రమంలో సత్యనారాయణ సతీమణి చేబోలు దుర్గ కుమార్తెలు చంద్రకళ నిరీష మధ్యహాన బోజన కార్మిక సంఘ నాయకురాలు దున్న మరియమ్మ సిరాల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## బిసి డిక్లరేషన్ సభకు తరలి వెళ్లిన కార్యకర్తలు.



అత్తిలి – మార్చి 5( ప్రభాత వార్త ):మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలోజరుగుతున్న జయహో బీసీ, బీసీ డిక్లరేషన్ సభకు తణుకు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో అత్తిలి మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి రెండు బస్సులలో 120 మంది బీసీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సభలో బీసీలకు రక్షణకు, అభివృద్ధికి సంబంధించి డిక్లరేషన్ ప్రకటిస్తారని మండలం టిడిపి అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణ రావు తెలిపారు. కార్ల కు జెండా ఊపి ప్రారంభించారు . అత్తిలి మండల బీసీ సెల్ అధ్యక్షుడు వర్రి శ్రీను, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి ఆల్తి సత్యనారాయణ,తెలుగు యువత నియోజకవర్గ కార్యదర్శి కోరిపల్లి హరి, మన్యం దానయ్య, కడలి రామాంజనేయులు,షేక్ మస్తాన్ తదితరులు తరలి వెళ్లారు.

## నిడదవోలులో

### ఉచిత నేత్ర వైద్య శిబిరం



నిడదవోలు మార్చి 5 (ప్రభాతవార్త) : రోటరీ క్లబ్ నిడదవోలు ఆధ్వర్యంలో ఉజ్జిన జవహర్లాల్ నెహ్రూ ఆర్థిక సహకారంతో స్థానిక శ్రీ రామా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థల నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అన్నారు. ఈ వైద్య శిబిరంలో 256 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించి 52 మందికి ఉచితంగా కళ్ళజోళ్ళు అందజేస్తున్నట్లు అధ్యక్షులు కీర్తి ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలదాసు శ్రీనివాసరావు, గుంటుపల్లి శివకుమార్, చిక్కాల రాజా, కొత్తపల్లి నాగేశ్వరరావు, గొన్నబత్తుల రామారావు, కాళ్ల రాంబాబు, పొన్న సుబ్రహ్మణ్యం, గోపిరెడ్డి శ్రీనివాస్, ఏ .రామచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

## సంతాన గోపాలస్వామి వారి కల్యాణోత్సవాలు

అత్తిలి – మార్చి 5( ప్రభాత వార్త ): అత్తిలి నుండి తణుకు వెళ్లే రోడ్డులో గల సంతాన గోపాల స్వామి వారి కళ్యాణం బుధవారం జరుగుతుందని వంశ పారంపర్య ధర్మ కర్త లింగంపల్లి పాండురంగారావు తెలిపారు. ఉదయం కళ్యాణం మధ్యాహ్నం అన్నసమారాధన , సాయంత్రం లలితా , విష్ణు సహస్రనామ పారాయణం కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.

## ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించండి



పెనుమంట్ర, మార్చి–05, ప్రభాతవార్త: మండలంలో బ్రాహ్మణ చెరువులో ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని సిపిఎం పార్టీ పెనుమంట్ర మండల కార్యదర్శి కే.సుబ్బరాజు తెలిపారు. ఇదే విషయంపై గతంలో పెనుమంట్ర మండల తాసిల్దారు, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పెనుమంట్ర మండలంలో వివిధ గ్రామాల వివిధ సమస్యలపై స్పందనలో వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, స్థలాల సమస్యపై పెనుమంట్ర మండల తాసిల్దారుకు విచారణ చేయమని కలెక్టర్ గతంలో పంపించడం జరిగింది అన్నారు. స్థలాల సమస్యలపై పెనుమంట్ర మండల తాసిల్దార్ కు మరోసారి బుధవారం స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వాసంశెట్టి నాగమణి, బాలం సీత, బొంతు భవాని, జోగి అమ్మాజీ, బొక్క వెంకటలక్ష్మి, దమ్ము వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేస్తున్న

### రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి



మొగల్తూరు మార్చి 5 ప్రభాతవార్త :మొగల్తూరు మండలం గరువు పల్లవ పాలెం పాఠశాలను మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ నరసాపురం శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు ఆకస్మిక తనిఖీ చేశారు అనంతరం ప్రభుత్వ నిర్వహిస్తున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం సక్రంగా పరిశుభ్రంగా రుచిగా ఉన్నాయా లేదా అని మధ్యాహ్నం భోజనం పథకం పనితీరును ఆయన పరిశీలించారు కాగా విద్యార్థిని విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేస్తూ విద్యార్థిని విద్యార్థులను భోజన విధివిధాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ వండిన వంటలు రుచికరముగా ఉంటున్నాయా మీకు ఏమిపెడుతున్నారు అని పలు ప్రశ్నలను అడిగారు విద్యార్థులు చెప్పిన జవాబులకు ఆయన సంతృప్తి వ్యక్తం అయ్యారు నిర్వాహకులు మెనూ ప్రకారము భోజనం పెట్టాలన్నారు. పిల్లలకు పెట్టే ఆహారంలో ఏటువంటి పొరపాట్లు జరిగిన సహించేది లేద అన్నారు అలాగే పాఠశాల పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండాలని యాజమాన్యాన్ని ఆదేశించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు తిరుమణి బాపూజీ వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ బర్రె వెంకన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కర్రీ ఏసు బోనం నరసింహారావు కుక్కల కృష్ణమోహన్ కోణాల ప్రసాదు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఎంపీటీసీలు వార్డ్ మెంబర్లు వివిధ శాఖ అధికారులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## రామాలయంలో రాముని దర్శించుకున్న

### రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి

మొగల్తూరు మార్చి 5 ప్రభాతవార్త : మొగల్తూరు మండలం మొగల్తూరు గరువు పల్లి పాలెం గ్రామంలో రామాలయంను మంగళవారం మొగల్తూరు గరువుపల్లవ పాలెం లో నూతనంగా నిర్మించిన రామాలయంలో స్వామి వారిని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు దర్శించుకున్నారు. ఆలయ పూజారులు ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ముందుగా మెడలో పూలమాలవేసి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## కొండేపూడి గ్రామంలో నూతన సచివాలయం ప్రారంభించిన

### ముదునూరి ప్రసాద్ రాజు.

పాలకోడేరు మండలం కొండేపూడి గ్రామంలో 43.60 లక్షలు రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ మరియు నర్సాపురం శాసనసభ్యులు ముదునూరి ప్రసాద్ రాజు మరియు శాసనమండలి సభ్యుడు కౌరు శ్రీనివాస్ పాల్గొన్నారు. లిఈ కార్యక్రమంలో పాలకోడేరు మండలం ఎంపీపీ, జడ్పిటిసి, ఏఎంసీ చైర్మన్, డైరెక్టర్లు, సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు, డైరెక్టర్లు, మండల పార్టీ కన్వీనర్లు, గ్రామ పంచాయితీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు



కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రభుత్వ అధికారులు మీడియా మిత్రులు పాల్గొన్నారు.లి

## ట్రాన్స్‌జెండర్లుకు స్వీప్ పై అవగాహన కల్పించిన జిల్లా అధికారి జి.సి.హెచ్. ప్రభాకర్.



భీమవరం టౌన్ మార్చి 5 ప్రభాతవార్త :మంగళవారం జిల్లా కలెక్టరేటు కార్యాలయ ఆవరణలో ఎలక్ట్రానిక్ ఓటింగు మిషన్ ద్వారా ఓటు చేయు విధానం మరియు ఇవియం పని తీరును ట్రాన్స్‌జెండర్లు శ్రీ నిధి,మాగి లకు అవగాహన కల్పించారు.స్ఫూర్తి పొందిన ట్రాన్స్‌జెండర్స్ మాగి మరియు శ్రీనిది తాము తప్పక ఓటు వేస్తామని అందరూ తప్పకుండా ఓటు వేసి ఈ ఎన్నికల పండుగను అత్యంత సంతోషం గా జరుపుకోవాలని వారు కోరారు.

## బీసీలకు సమచిత స్థానం కల్పించిన ఘనత ప్రధాని మోడీదే



పెనుమంట్ర, మార్చి–05, ప్రభాతవార్త: బీసీలకు సమచిత స్థానం కల్పించిన ఘనత ప్రధాని మోడీదేనని, ఇందుకోసం జిల్లాలో ప్రతి గ్రామంలో బీసీల కోసం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలుపై బిసి సామాజిక సమావేశాలు నిర్వహిస్తామని బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గున్నేపల్లి పుల్లాజీ తెలిపారు. బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ నరేంద్రమోడీ ప్రధానమంత్రి అయ్యాక ఒబిసి సమాజం అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమం ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ఒబిసి కమీషన్ కి చట్టబద్ధత చేసి మోదీ ప్రభుత్వం జాతీయ వెనుకబడిన తరగతుల కమీషన్ కి రాజ్యాంగ హోదా కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వ రంగంలో ఓ బి సి కమ్యూనిటీకి సమగ్ర ప్రాతినిధ్యం కలిపించి ఆత్మగౌరవాన్ని కాపాడిందన్నారు. అన్ని కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థలలో బీసీ విద్యార్థులకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించిందన్నారు. 2022–23లో %వాదీజ% వర్గానికి రూ 1,083 కోట్ల పోస్ట్–మెట్రిక్ స్కాలర్షిప్ లు అందించారన్నారన్నారు. డా. బి. ఆర్ అంబేద్కర్ పథకంతో విదేశాల్లో చదువుతున్న ఒబిసి మరియు ఈ బీసీ విద్యార్థులకు విద్యా రుణాలపై రాయితీ, డా.బి.ఆర్. అంబేద్కర్ పథకంతో మహిళా విద్యార్థులకు 50% నిధులు రిజర్వ్ చేయబడినదని తెలిపారు. ఒబిసి సాధికారత దిశగా మోదీజీ ప్రభుత్వం పని చేసున్నదన్నారు. మరోమారు మోడీ సర్కారు నినాదంతో బిసి సమాజం నరేంద్రమోడీ కి అండగా నిలవాలని, ఒబిసి మోర్చా నిర్వహించే సామాజిక సమావేశాలు ,హాస్టల్ సమావేశాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## విపత్తులు ఎదుర్కోవటానికి మాక్ డ్రిల్ అవసరం :కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ



భీమవరం మార్చి 5 ప్రభాతవార్త :జిల్లాలోనీ కర్మాగారాలలో రసాయన విపత్తులు జరగకుండా ముందస్తు జాగ్రత్తలపై ఈ నెల 07వ తేదీన మాక్ డ్రిల్ జిల్లా అధికారులు సమన్వయంతో నిర్వహించి విజయవంతం చెయ్యాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. మంగళవారం విజయవాడ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయం నుండి జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ కమాండెంటు ఆదిత్య కుమార్, రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ డైరెక్టరు ఆర్ కుర్మనాధ్ వెబ్ఎక్స్ ద్వారా రాష్ట్రంలో జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టరేటు వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్, ఉభయ పశ్చిమ గోదావరి జిల్లాల కర్మాగారల ఇన్స్పెక్టరు త్రినాధ్, జిల్లా అగ్నిమాపక అధికారి బి శ్రీనివాస రావు, జిల్లా పరిశ్రమల అధికారి యు.మంగపతి రావు, తదితర అధికారులు పాల్గొన్నారు. జాతీయ విపత్తులు నిర్వహణ సంస్థ కమాండంట్ ఆదిత్య కుమార్, రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ డైరెక్టరు ఆర్. కుర్మనాధ్ మాట్లాడుతూ కర్మాగారాలలో రసాయన విపత్తులు సంభవించినప్పుడు ఏ విదంగా రక్షించుకోవాలి అనే దానిపై ఈ నెల 07 వ తేదీన మాక్ డ్రిల్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. కర్మాగారాలలో రసాయన విపత్తులు సంబవించినప్పుడు కార్మికులకు, ప్రజలకు మరియు ఆస్తి నష్టం జరగకుండా తగు భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాద%శీ% జరిగిన దగ్గరలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి, ప్రాణనష్టం, ఆస్థి నష్టం తగ్గించడానికి అన్ని ప్రయత్నాలు చేయాలన్నారు. రాష్టంలో మొదటి విడతగా 22 కర్మాగారాలు ఈ మాక్ డ్రిల్ లో పాల్గొంటున్నాయని అయన తెలిపారు. జిల్లాలో పోలీసు, అగ్నిమాపక, వైద్య ఆరోగ్య శాఖ, రెవెన్యూ, రవాణా శాఖ, కాలుష్య నియంత్రణ మండలి అందరి సహకారంతో సమన్వయం చేసుకొని కర్మాగారాలలో రసాయన విపత్తులు జరగకుండా ముందే జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. దురదృష్టవశాత్తు జరిగితే బాధితులకు సత్వరమే చికిత్స అందజెసి మొదటగా ప్రాణ నష్టం లేకుండా చూడాలన్నారు. ట్రాఫిక్ రసాయన విపత్తులు జరిగినప్పుడు పోలీసులు వెంటనే గ్రీన్ ఛానల్ ద్వారా బాధితులను అంబులెన్సు సహాయంతో దగ్గరలో ఉన్న హాస్పిటల్స్ కి తరలించి ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో తణుకు వెంకటరాయపురం ఆంధ్రా సుగర్స్ లిమిటెడ్, రెండవది పాలకొడేరు లో ఆనంద ఎంటర్ ప్రైజెస్ లో మాక్ డ్రిల్ ను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టరు తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ లో ఉభయ పశ్చిమ గోదావరి జిల్లాల ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టరు ఆర్.త్రినాథ రావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, జిల్లా అగ్నిమాపక దళ అధికారి బి.శ్రీనివాస రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.డి మహేశ్వర రావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.కె మురళీ కృష్ణ, జిల్లా సివిల్ సప్లై అధికారి యన్.సరోజ, జిల్లా ఆర్డబ్ల్యూయస్ అధికారి ఏ.రామ స్వామి, జిల్లా కార్మిక శాఖ అధికారి ఏ.లక్ష్మి, జిల్లా కలెక్టరు కార్యాలయ పర్యవేక్షకులు టి.యల్.యస్.యస్.ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి రాగానే వాలంటీర్ లకు జీతాలు పెంచుతాం: ఎమ్మెల్యే నిమ్మల

పోడూరు, మార్చి-05, ప్రభాతవార్త: రాష్ట్రంలో అధికారంలోకి రాబోయే టీడీపీ, జనసేన కూటమి ప్రభుత్వంలో వాలంటీర్ వ్యవస్థను కొనసాగించి, జీతాలు మరింత పెంచుతామని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు తెలిపారు. మంగళవారం పోడూరు మండలం పెనుమదం గ్రామంలో ఇంటింటి పాదయాత్ర నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఆశీర్వదించి గెలిపించాలంటూ అభ్యర్థించారు. ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవకునిగా పని చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో అన్ని రకాల ధరలు పెరిగాయన్నారు. చాలీచాలని రూ.5వేలు జీతంతో వాలంటీర్లు ఏ విధంగా బతుకుతారని ప్రశ్నించారు. టిడిపి జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే జీతం పెంపుతో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ప్రజలకు, పేదలకు మంచి సేవలు అందించాలని ఎమ్మెల్యే కోరారు. గత టీడీపీ ప్రభుత్వం లోనే పెనుమదం గ్రామంలో అభివృద్ధి పనులు జరిగాయంటూ రూ.8 కోట్లు తో ఎడ్ల బజార్ నుంచి పెనుమదం వరకు ప్రధాన రహదారి, ప్రతి పాలెం కు సిమెంట్ రహదారులు నిర్మాణాలని చేపట్టమని తెలిపారు. అనసూరి వారి వీధిలో రూ.35 లక్షలతో, అల్లంగుంటలో రూ.20.00 లక్షలతో బీసీ సామాజిక భవనాలను నిర్మాణం



చేశామన్నారు. రాబోయే టిడిపి, జనసేన ప్రభుత్వంలో గ్రామంలోని ప్రతి ఇంటికి సురక్షత తాగునీరు అందిస్తానని ఎమ్మెల్యే రామానాయుడు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తానేటి బాబురావు, గొట్టుముక్కల సూర్యనారాయణరాజు, పెన్మత్సా రామబద్రరాజు, కడలి ఆంజనేయులు, దేవరపు దొరబాబు, పాలా నాగలక్ష్మి, విప్పర్తి శారద, ఏళ్ళమిల్లి వెంకటరావు, జక్కంశెట్టి నాగరాజు, బోసుపముల నాగరాజు, గెద్దడ రాంబాబు, తంగెళ్ళ సత్యనారాయణ, జనసెన నాయకులు బోనం చిన్నబాబు, తుల రామలిగేశ్వరరావు, ఎంపీటీసీ మనేపల్లి శ్రీధర్, మైగాపుల శ్రీనివాస్, నామవరపు రవికుమార్ ( ఎన్ ఆర్ కె ) ఉన్నమాట్ల ప్రేమ్, జుత్తిగా రియ తదితర నాయకులు పాల్గొన్నారు.

## మహిళల పట్ల వివక్ష తగదు: ఐసిడిఎస్ సిడిపివో

వీరవాసరం, ప్రభాతవార్త ,మార్చి 5: మహిళల పట్ల వివక్ష తగదని బాలికావిద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని ఐసిడిఎస్ సిడిపిఓ టికే లక్ష్మీకాంతం అన్నారు. స్థానిక పల్లపు వీధి ప్రాథమిక పాఠశాల అంగన్వాడి కేంద్రం వద్ద జాతీయ మహిళా దినోత్సవం ను ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ లక్ష్మీకాంతం మాట్లాడుతూ బాలురు తో సమానంగా బాలికలకు అన్ని విషయాలలోను తల్లిదండ్రులు సమాన ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. శిశు గృహ మేనేజర్ జయలక్ష్మి మాట్లాడుతూ మన జిల్లాలో శిశు గృహ వన్ స్టాప్ సెంటర్ ను నూతనంగా ఏర్పాటు చేశారని దీనిలో తల్లిదండ్రులు లేని పిల్లలకు వసతి కల్పించబడుతుందన్నారు. అదేవిధంగా పిల్లలు ఉండి తల్లిదండ్రుల మధ్య ఏమైనా గొడవలు ఉంటే వారికి కౌన్సిలింగ్ ఈ సెంటర్లో ఇవ్వబడుతుందన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ వి కనక మహాలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్రి నాగేశ్వరరావు, రెడ్డి నిర్మల, అంగన్వాడి సిబ్బంది బి సత్యవతి, పి నాగరత్నం, జి నాగమణి తదితరులు పాల్గొన్నారు.



## 5 ఏళ్ల లోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలి

భీమవరం మార్చి 5 ప్రభాతవార్త : 5 ఏళ్ల లోపు పిల్లలకు తల్లిదండ్రులు తప్పకుండా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని రోటరీ క్లబ్ నాయకులు షేక్ బాబాజీ సాహెబ్ అన్నారు. డిఎంహెచ్ వో, రోటరీ క్లబ్, శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో నిర్వహిస్తున్న పల్స్ పోలియో ముగింపు కార్యక్రమాన్ని తటవర్తి మంగయ్య ప్రాథమిక పాఠశాలలో అంగన్ వాడి కేంద్రంలో నిర్వహించారు. జయ వర్మ, పిప్పళ్ల ప్రసాద్, మాధురి, చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ పోలియో రహిత సమాజం మనందరి బాధ్యత అని, ప్రభుత్వ కార్యక్రమాల్లో స్వచ్ఛంధ సంస్థలు భాగస్వాములై చేస్తున్నారని అన్నారు.



## జెట్టి గుర్నాథరావుకు పలువురు అభినందనలు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడిగా, కాంగ్రెస్ పార్టీలో ఎన్నో కీలక పదవులు పొందిన జెట్టిన గుర్నాథరావు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సమక్షంలో చేరడంతో సోమవారం రాత్రి నుంచి మంగళవారం వరకు చింతలపూడి, పోలవరం, గోపాలపురం నియోజకవర్గాల నుంచి పలువురు వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు అధిక సంఖ్యలో జంగారెడ్డిగూడెం విచ్చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం రాత్రి దేవులపల్లి సెంటర్ నుంచి బాణాసంచాతో ఆయనను ఊరేగిస్తూ ఇంటికి తీసుకొచ్చారు. చింతలపూడి వైసీపీ అభ్యర్థి కంభం విజయరాజు, మాజీ జెడ్పీటీసీ ముప్పిడి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీలతో కలిసి భారీ ప్రదర్శన జరిగింది. మంగళవారం ఆయన కార్యాలయానికి పలువురు అధిక సంఖ్యలో వచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, బత్తిన చిన్న, మేడవరపు విద్యాసాగర్,



షేక్ అక్బర్, పలువురు కౌన్సిలర్లు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు. ఆయనను రెండవ సచివాలయం పరిధిలో జరుగుతున్న కార్యక్రమానికి సాదరంగా ఆహ్వానించారు. జంగారెడ్డిగూడెం ఎంపీపీ కొదమ జ్యోతి, పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి గుర్నాథరావుకు శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని పలువురు సర్పంచ్‌లు, ఎమ్పీటీసీలు గుర్నాథరావుకు అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

## నామినేషన్ల ప్రక్రియ, పోస్టల్ బ్యాలెట్ నిర్వహణపై శిక్షణ

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రానున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్లు ఉపసంహరణ, పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియలను సమర్ధంగా నిర్వహించాలని ఐటీడీఏ పీవో సూర్యతేజ సంబంధిత అధికారులు, సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. మంగళవారం కేఆర్.పురం ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో నామినేషన్ల సమయంలో నిర్వర్తించవలసిన విధులు, మార్గదర్శకాలను ఆయన వివరించారు. గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, నియోజకవర్గంలోని తహసీల్దార్లు, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



## జయహో బీసీ సభకు తరలివెళ్ళిన టీడీపీ నేతలు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మంగళగిరిలో మంగళశారం జరిగిన జయహో బీసీ భారీ బహిరంగ సభకు చింతలపూడి నియోజకవర్గం నుంచి బీసీ నేతలు తరలివెళ్ళారు. ఈసభకు వెళ్ళిణ నాయకులలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్రశేషు, మండల అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ, చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, కొప్పెర్ల నాగరాజు, కొనకళ్ళ రాజు తదితరులు ఉన్నారు.



## మార్చి 16వ తేదీన లోక్ అదాలత్ నిర్వహణ

ప్రభాతవార్త–ఏలూరు : రాష్ట్రా న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల మేరకు ఈనెల 9వ తేదీన జరగాల్సిన జాతీయ లోక్ అదాలత్ 16వ తేదీకి మార్పు చేసినట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ చెప్పారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లుగా తెలియజేశారు. రాజీయోగ్యమైన అన్ని క్రిమినల్ కేసులు మరియు సివిల్ దావా కేసులను 16వ తేదీన హాజరై పరిష్కరించుకోవాలని



సూచించారు. అలాగే ప్రతిరోజు శాశ్వత లోక్ అదాలత్ చైర్ పర్సన్ ఆధ్వర్యంలో రాజీ యోగ్యమైన కేసులలో ఇరుపక్షాలకు మధ్యవర్తిత్వం నిర్వహించి రాజీ చేయడం జరుగుతుందని, కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఆటోలు, క్యాబ్ లపై ఇ-చలానాలను రద్దు చేయాలి
### ఏఐఆర్ టిడబ్ల్యూఎఫ్ డిమాండ్

ప్రభాతవార్త–ఏలూరు : ఏలూరు నగరంలో సీసీ–కెమెరాల ద్వారా విధించిన ఇ–చలానాలను రద్దు చేయాలని, స్టాప్ లైన్, జీబ్రా లైన్ క్రమబద్ధీకరించాలని, సాంకేతిక లోపాలతో ఉన్న సిగ్నల్స్ ను సరిచేయాలని ఏఐఆర్ టిడబ్ల్యూఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జే.గోపి డిమాండ్ చేశారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ కి, శాసనమండలి సభ్యులు కేఎస్ లక్ష్మణరావులకు ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ముజఫర్ అహ్మద్, ఏలూరు జిల్లా కమిటీ నాయకులు జె.గోపి, బి.సూరిబాబు, సిహెచ్ అమర్ కుమార్ వినతి పత్రాన్ని అందజేశారు. నేరస్తులను, నేరాలను అదుపు చేయడానికి వినియోగించాల్సిన సీసీ–కెమెరాలు ప్రజలపై భారాలను మోపేందుకు ఇ–చలానాల రూపంలో రాష్ట్ర ప్రభుత్వం సిద్ధపడిందని విమర్శించారు. ప్రతిరోజు ఇంధనం కొనుగోలు, రోడ్ టాక్స్, గ్రీన్ టాక్స్, ఫిట్నెస్ రెన్యువల్ వంటి రూపాలలో ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు పన్నులను చెల్లిస్తున్నారని, అయినప్పటికీ రవాణా రంగ కార్మికులకు ఎటువంటి సంక్షేమ చట్టాన్ని (వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు) చేయలేదని విమర్శించారు.



ఏలూరు నగరంలో ఆటో, క్యాబ్ వాహనాలపై 300 నుండి 30 వేల రూపాయల వరకు ఇ–చలానాలు విధించడం వలన దాదాపు 10 వేల మంది డ్రైవర్లు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇ–చలానాలను రద్దు చేయాలని, సీసీ–కెమెరాలు ద్వారా ఇ–చలానాలను విధించడాన్ని విరమించుకోవాలని, లేని పక్షంలో ఆటో, క్యాబ్, ట్రక్ డ్రైవర్లను సమీకరించి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

# 15 నెలల్లోగా 100 పడకల ఏరియా ఆసుపత్రి నిర్మాణం పూర్తి....

### 28 కోట్ల నిధులతో నిర్మించే పనులకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం టౌన్ మార్చి 5 ప్రభాతవార్త : భీమవరంలో శ్రీ గ్రంధి వెంకటరత్నం, వెంకటేశ్వరరావు వంద పడకల ఏరియా ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించి రెండో విడతగా మంజూరైన 28 కోట్ల నిధులతో చేపట్టే పనులకు ఆయన మంగళవారం సాయంత్రం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమవరం నియోజకవర్గ ప్రజలతోపాటుగా ఇతర నియోజకవర్గ ప్రజలకు కూడా ఉపయోగపడే విధంగా భీమవరంలో వంద పడకల ఆసుపత్రిని నిర్మించాలని 2004లో ఆలోచన చేయడం జరిగిందన్నారు. ఆనాడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి భీమవరం నగరబాటకు వచ్చిన సమయంలో భీమవరంలో వంద పడకల ఆసుపత్రి ఆవశ్యకతను ఆనాడు ఆయనకు వివరించడం జరిగిందన్నారు. ఆనాడే తన ప్రతిపాదనకు



ఆయన సానుకూలంగా స్పందించారని అన్నారు. అయితే ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన పాలకులు ఈ 100 పడకల ఏరియా ఆసుపత్రి మంజూరు పై కృషి చేయలేదని అన్నారు. తిరిగి తాను 2019లో రెండవసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన వెంటనే వంద పడకల ఏరియా ఆసుపత్రి మంజూరు, నిర్మాణానికి నిధులు కోసం అప్పటి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని ద్వారా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో వెంటనే ఆయన ఆస్పత్రిను మంజూరు చేయడంతో పాటుగా ముందుగా 50 పడకలకు సంబంధించి పది కోట్ల 15 లక్షల నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ నిధులతో మొదటి ఫ్లోర్ పనులు పూర్తవుతున్నాయని, ఇంకా 70 లక్షల నిధులు బ్యాలెన్స్ ఉన్నాయని అన్నారు. అయితే లక్ష్యం మేరకు వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించి రెండో విడతగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరో 28 కోట్ల నిధులు మంజూరు చేయడంపై ప్రజల తరఫున ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని అన్నారు.

## వికలాంగులు మహాగర్జన విజయవంతం చేయాలి

ఆచంట,(పోడూరు) మార్చి–05, ప్రభాతవార్త: ఈ నెల 9వ తేదీన అమరావతిలో జరగే వికలాంగుల సింహ గర్జన మహాసభలు విజయంతో చేయాలని ఆచంట నియోజవర్గ సమావేశం ఎం.ఎస్.పి నాయకులు తెలిపారు. బుధవారం . ఎం.ఆర్.పి.ఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాల సమావేశం ఆచంట పెద్దపేట చదలవాడ చంటిబాబు ఇంటి వద్ద నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిధిగా విచ్చేసిన వి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తానేటి చిన్న బ్బులియ్య మాట్లాడుతూ ఈనెల తొమ్మిదో తారీఖున విజయవాడలో జరగబోయే వికలాంగుల మహాగర్జన విజయంతం చేయాలని పిలుపు నిచ్చారు. వికలాంగులకు రూ. 3000 పెన్షన్ నుండి రూ. 6000/– డిమాండు చేస్తూ పెన్షన్ సాధించాలని కోరారు. మాదిగల అభివృద్ధి జరగాలంటే ఎస్సీ వర్గీకరణ జరగాలని మాదిగలంతా ఉద్యమమానికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తొత్తరమూడి శ్రీనివాస్ మాదిగ, దిగుమర్తి వెంకటేశ్వరరావు, కనపాల పెద్దిరాజు మాదిగ, యార్లగడ్డ రత్న రాజు మాదిగ, చదలవాడ రామారావు మాదిగ, చదలవాడ మనోహర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## సాంకేతిక ఉపాధి అవకాశాలు మరింత మెరుగుకు భవిత కార్యక్రమం : జెడ్పీ చైర్మన్ పద్మశ్రీ

ప్రభాతవార్త–ఏలూరు : సాంకేతిక పరిజ్ఞానం కలిగినటువంటి యువత అత్యధికంగా రాష్ట్రంలో ఉన్నారని వారందరికీ నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ అందించడం ద్వారా మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరచి ఉజ్వల భవిష్యత్తు అందించే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి మంచి సంకల్పంతో భవిత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ తెలిపారు. మంగళవారం వట్లూరు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ ఇండస్ట్రియల్ ఆవరణంలో ఆధునీకరణ భవితా కార్యక్రమం ద్వారా ఐటిఐ నిధులు 173.73 లక్షల వ్యయంతో చేపడుతున్న ఐటిఐ కాలేజీ ఆధునీకరణ పనులకు, శంకుస్థాపన మరియు స్కిల్ డెవలప్మెంట్ నిధులు 70 లక్షలతో నిర్మించిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ని జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రారంభోత్సవం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విశాఖపట్నంలో భవిత కార్యక్రమానికి శంకుస్థాపన ప్రత్యక్ష ప్రసారాన్ని విద్యార్థులతో ఆమె వీక్షించారు. అనంతరం ఐటిఐ కాలేజీ ప్రిన్సిపల్ పి.రజిత అధ్యక్షతన జరిగిన సభలో విద్యార్థులను ఉద్దేశించి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ సాంకేతిక



పరిజ్ఞాన నైపుణ్యాన్ని పెంపొందించడానికి స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిలోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. గత ఐదు సంవత్సరాల నుంచి యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధిని కల్పించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు ఆళ్ల సతీష్ మాట్లాడుతూ వట్లూరు ఐటిఐ కాలేజీ 60 సంవత్సరాల నుంచి మంచి పేరు సాధించి పెట్టిందని ఈ కాలేజీలో సీటు రావడం కూడా ఒకప్పుడు చాలా కష్టంగా ఉండేదని ఆయన తెలిపారు. ఈ కాలేజీలో విద్యను అభ్యసించిన విద్యార్థులు దేశంలోనే అనేక చోట్ల మంచి కంపెనీలలో మంచి హోదాల్లో ఉద్యోగాలు సంపాదించారని తెలిపారు. ఏలూరు జిల్లాలో 100 రైస్ మిల్లులను సాంకేతిక పరంగా మోడరన్ గా తీర్చిదిద్దడం జరిగిందని, రైస్ మిల్లుల్లో సాంకేతిక పరమైన ఉద్యోగాలకై 300 మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంటా ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు, నైపుణ్యా శక్తినీ కలిగి ఉన్నప్పుడు మంచి కంపెనీలో మంచి జీతాలతో ఉద్యోగాలు లభిస్తాయని దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు నైపుణ్య శిక్షణ పూర్తిగా పొంది మంచి భవిష్యత్తును పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ భవన నారాయణ, సర్పంచి జి.రత్నకుమారి, ఎంపీపీలు పి.అరుణ కుమారి, జె.మరియమ్మ, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిషోర్, అసిస్టెంట్ ఇంజనీర్ శేషు కుమార్ కుమార్, ఏపీ ఈడబ్ల్యూఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.సదాశివరావు డిఇ ఎ. కోటేశ్వరరావు, కాలేజీ అధ్యాపకులు, విద్యార్థులు, కాలేజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవలో వాలంటీర్ల పాత్ర కీలకం - మంత్రి కారుమూరి

అత్తిలి – మార్చి 5( ప్రభాత వార్త ):సమాజ సేవలో వలంటీర్లు కీలకభూమిక పోషిస్తున్నారని రాష్ట్ర పౌరసరఫరాల మరియు వినియోగదారులు వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు శ్రీబాలగంగాధర తిలక్ మునిసిపల్ ఆడిటోరియంలో మంగళవారం తణుకు రూరల్ పరిధిలోని వలంటీర్లకు నిర్వహించిన వలంటీర్లకు వందనం కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ప్రజాసౌకర్యార్థం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సృష్టించిన వలంటీరు వ్యవస్థ అవ్వాతాతలు, దివ్యాంగులకు అందిస్తున్న సేవలు మరువలేనివని అన్నారు. ఈ జన్మలో మనం చేసే మంచి ఈ జన్మలోనే మన పిల్లలకు అందుతుందని నమ్ముతానని వారి దీవెనలు మీ ఇంటిల్లిపాదికి మంచి చేకూరుతుందని స్పష్టం చేశారు. మీ నివాస పరిధిలోని మీకు కేటాయించిన ఇళ్లలో మీరు ఎంతో గౌరవింపబడుతున్నారని ఆ అదృష్టాన్ని మీకు అందించిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా కోవిడ్ రెండేళ్లు కూడా వలంటీర్లు అందించిన సేవలకు కొలమానం లేదని, ప్రజాదీవెనలే మీకు శ్రీరామరక్షగా పనిచేస్తాయని అన్నారు. కులం, మతం, పార్టీ బేధాల్లేకుండా సంక్షేమం అందించమన్న జగనన్న ఆదేశాలు తూచాతప్పకుండా పాటించి వలంటీర్లు అందరి మనసులు గెలుచుకున్నారని అన్నారు. 50 ఇళ్లకు ఒక వలంటీరును ఏర్పాటుచేసి వారికి సంక్షేమం అందించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చాలా గొప్ప ఆలోచన చేశారని ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో నూరు శాతం పారదర్శకంగా సంక్షేమం అందుతుందని స్పష్టం చేశారు. వలంటీరు చేస్తున్న సేవలకు వృద్ధులు, పింఛనుదారుల ముఖాల్లో చిరునవ్వు, సంతోషం కనిపిస్తోందని, పింఛన్లతోపాటు ఏ కుటుంబానికి ఏ సంక్షేమం ఇవ్వవచ్చో అనే విషయాన్ని లబ్దిదారులకు తెలియచెప్పి సదరు సంక్షేమాన్ని అందిస్తున్న వలంటీర్లు అభినందనీయులని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి, ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ సేవా మిత్ర, సేవారత్న, సేవావజ్ర అవార్డులు సాధించిన వలంటీర్లను ప్రత్యేకంగా సత్కరించి ధృవపత్రాలు, మెడల్స్ అందచేశారు. వైఎస్సార్సీపీ తణుకు మండల అధ్యక్షులు బోడపాటి వీర్రాజు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డి. శ్రీలలిత, ఎంపీపీ రుద్రా ధనరాజు, జెడ్పీటీసీ సభ్యురాలు ముళ్లపూడి అన్నపూర్ణాదేవి. ఏఎంసీ చైర్మన్ నత్తా కృష్ణవేణి, తణుకు నియోజకవర్గ



పరిశీలకులు జక్కంపూడి సత్యరాజేంద్రప్రసాద్, తణుకు మండల ఎస్సీసెల్ అధ్యక్షులు జంగం ఆనంద్ కుమార్, సర్పంచ్లు అడ్డా బాబు, చిన్నయ్య, కరిబండి రాజేష్, పాలా శ్రీను, సత్యనారాయణ, వేల్పూరు గ్రామ అధ్యక్షులు నున్న దుర్గాప్రసాద్, దువ్వ గ్రామ అధ్యక్షులు శిరిగినీడి గోపాలకృష్ణ, ముద్దాపురం గ్రామ అధ్యక్షులు బుల్లి నాగు, ఎంపీటీసీ సభ్యురాలు చంద్రు శ్యామల కుమారి, ఏఎంసీ మాజీ చైర్మన్ ఉండవలి జానకి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ వలంటీరుకు మంత్రి కారుమూరి సాయం.



అత్తిలి – మార్చి 5( ప్రభాత వార్త ):ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మానసపుత్రిక అయిన వ వాలంటీరు వ్యవస్థకు సంబంధించి తణుకు నియోజకవర్గంలో ఏ వలంటీరు ఇబ్బందుల్లో ఉన్నా అండగా నిలబడతానని రాష్ట్ర పౌరసరఫరాల మరియు వినియోగదారులు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకులో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఇరగవరం మండలం రేలంగి గ్రామానికి చెందిన వాలంటీరు నారపురెడ్డి మెంటరాజుకు మంత్రి కారుమూరి 20వేలు ఆర్థికసాయం అందచేశారు. మెంటరాజు రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇబ్బందుల్లో ఉన్నాడని కారుమూరి సేవాసమితి ఆధ్వర్యంలో ఈ సాయాన్ని అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ తణుకు మండల అధ్యక్షులు బోడపాటి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాలు, వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రం,వైఎస్ఆర్ హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవాలు

కాళ్ల మార్చి 5 (ప్రభాతవార్త) :మండలంలోని పలు గ్రామాల్లో యుద్ధ ప్రాతిపదికన సచివాలయాలు, వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రం,వైఎస్ఆర్ హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవాలు నిర్వహించారు. మండలం పెదఅమిరంలో 43.60 లక్షలు రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, 25.80 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన వైఎస్ఆర్ హెల్త్ సెంటర్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ,నర్సాపురం శాసనసభ్యులు ముదునూరి ప్రసాద్ రాజు, శాసనమండలి సభ్యుడు కావూరు శ్రీనివాస్ ఉండి నియోజకవర్గ వైసిపి ఇంఛార్జి డి.సి.సి.బి.చైర్మన్ పి.వి. ఎల్ .నరసింహారాజు, సర్పంచ్ డొక్కు సోమేశ్వరరావు లు ప్రారంభించారు. కాళ్లలో 43.60 లక్షలు రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం రాష్ట్ర ప్రభుత్వ విప్ భీమవరం శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్ క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్, పాలకొల్లు నియోజవర్గ పరిశీలకుడు పాతపాటి శ్రీనివాస్ రాజు భీమవరం నియోజవర్గ పరిశీలకుడు మోటుపల్లి గంగాధర్ ఉండి నియోజకవర్గ వైసిపి ఇంఛార్జి నరసింహారాజులు ప్రారంభించారు. సీసలి గ్రామంలో 43.60 లక్షలు రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, 23.94 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రం, 25.80 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన వైఎస్ఆర్



హెల్త్ సెంటర్ రాష్ట్ర ప్రభుత్వ విప్ భీమవరం శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్ క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్, పాలకొల్లు నియోజవర్గ పరిశీలకుడు పాతపాటి శ్రీనివాస్ రాజు, భీమవరం నియోజవర్గ పరిశీలకుడు మోటుపల్లి గంగాధర్, ఉండి నియోజకవర్గ వైసిపి ఇంఛార్జి డి.సి.సి.బి.చైర్మన్ పి.వి. ఎల్ .నరసింహారాజు,ఎంపీపీ, జడ్పిటిసి, ఏఎంసీ చైర్మన్, డైరెక్టర్లు, సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు, డైరెక్టర్లు, మండల పార్టీ కన్వీనర్లు, గ్రామ పంచాయితీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## మహిళల అన్ని రంగాల్లోనూ ముందుండాలి



కాళ్ల మార్చి 5(ప్రభాతవార్త): మహిళల అన్ని రంగాల్లోనూ ముందుండాలని అంగన్వాడి సూపర్వైజర్ కే. సూర్య కుమార్ అన్నారు. మండలంలోని కోపల్లె అంగన్వాడి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యకుమారి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఈ నెల 1వ తేదీ నుండి 8వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాలలోనూ మహిళా దినోత్సవ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నమన్నారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జోజికుమారి, ఏ.ఎన్.ఎం. కే. ధనలక్ష్మి, కె. అరుణ, అంగన్వాడి కార్యకర్తలు, కిషోర్ బాలికలు, తల్లుల్లు పాల్గొన్నారు.

## టిడిపి పార్టీ ని గెలిపించండి.
### టిడిపి అభ్యర్థి సొంగ రోషన్ కుమార్....

లింగపాలెం ప్రభాతవార్త మార్చ్5...లింగపాలెం, మండలంలోని బాదరాల, ఆసన్నగూడెం గ్రామం లో సూపర్ సిక్స్ పథకాలు మంగళవారం ప్రతి ఇంటింటికి వెళ్లి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రోషన్ కుమార్ వివరించారు .ముందుగా దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చింతలపూడి నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి సంక్షేమమే వచ్చే సార్వత్రిక ఎన్నికలు మనకు విజయం చేకూరుస్తుందని నియోజకవర్గ ఇంచార్జి సొంగా రోషన్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఓటు ఎంతో కీలకమని, అందరు సమిష్టి కృషితో పార్టీ గెలుపు కోసం ప్రతిఒక్కరు కష్టపడి పనిచేయాలని అన్నారు. చింతలపూడి నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో సమర్ధ వంతమైన నాయకులు ఉన్నారని,ప్రతి ఒక్కరిని సమన్వయం చేసుకుంటూ మెజారిటీయే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు.ప్రజల ఆశీర్వాదంతో మరల టిడిపి పార్టీని గెలిపించుకోవలసిన బాధ్యత మీ అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు గరిమళ్ళ చలపతిరావు, గ్రామ సర్పంచ్ బొల్లినేని శ్రీనివాసరావు, బలుసు శ్రీను, బొల్లిన పుల్లారావు, తాతిన రాధాకృష్ణ, తాడేపల్లి దాసుబాబు,పల్లి శ్రీను, మోరంపూడి ప్రసాద్ పరసా రాజారావు తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు



# రేపటి ధర్మశాల టెస్టు: టీమ్ఇండియా, ఇంగ్లండ్‌కు ప్రత్యేకం




**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** భారత్‌-ఇంగ్లాండ్ ధర్మశాల టెస్టు ఇరు జట్లకు ముఖ్యంగా ప్లేయర్లు అశ్విన్, జానీ బెయిర్‌స్టోకు ప్రత్యేకం కానుంది. ఈ ఇద్దరికీ ఈ టెస్టు తమ తమ కెరీర్‌లో 100వ మ్యాచ్ కానుంది. భారత్‌-ఇంగ్లాండ్ మధ్య ఆఖరి టెస్టు ఈ నెల 7వ తేదీన ప్రారంభం కానుంది. ఇక ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌ను ఒక మ్యాచ్ మిగిలి ఉండగానే భారత్ చేజిక్కించుకుంది. హైదరాబాద్‌లో జరిగిన తొలి టెస్టులో టీమ్ఇండియా ఓడినప్పటికీ, తర్వాత మ్యాచ్‌ల్లో పుంజుకుంది. వరుసగా విశాఖపట్నం, రాజ్‌కోట్, రాంచీ టెస్టుల్లో నెగ్గి హ్యాట్రిక్ కొట్టింది. భారత్ జట్టులో రోహిత్ శర్మ (కెప్టెన్), జస్ప్రిత్ బుమ్రా (వెస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, రజత్ పటిదార్, సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్, కేఎస్ భరత్, దేవదత్ పడిక్కల్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ముఖేశ్ కుమార్, ఆకాశ్ దీప్‌లు ఉన్నారు. ఈ క్రమంలో అశ్విన్ మాట్లాడుతూ 100వ టెస్టు నాకే కాదు, మా ఫ్యామిలీకి ఎంతో స్పెషల్ అన్నారు. తన తల్లిదండ్రులు, భార్య, పిల్లలు కూడా ఈ మ్యాచ్ కోసం ఎంతో ఇంట్రెస్టింగ్‌గా ఎదురు చూస్తున్నారని చెప్పారు. తన జర్నీలో కుటుంబీకుల కష్టం ఎంతో ఉంటుందని, క్రికెట్‌లో తాను ఏం చేశానో తన తండ్రి ఇప్పటికీ 40 మందికి జవాబివ్వగలరని ఎమోషనల్ అయ్యాడు. కాగా టీమ్ ఇండియా కెప్టెన్ రోహితశర్మ ఇంగ్లాండ్‌తో జరగనున్న ఐదో టెస్టు వేదిక ధర్మశాలకు హాలీవుడ్ హీరో లెవెల్‌లో ఎంట్రీ ఇచ్చాడు. గుజరాత్ జామ్‌నగర్‌లో ప్రముఖ వ్యాపారవేత్త ముఖేశ్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ, రాధికా మర్చంట్ ప్రీ వెడ్డింగ్ ఈవెంట్‌కు హాజరైన రోహిత్, మంగళవారం హెలికాప్టర్‌లో ధర్మశాలకు చేరుకున్నాడు. రోహిత్ ఎంట్రీతో స్థానికులు థ్రిల్లింగ్‌గా ఫీలయ్యారు. అక్కడ నుండి కెప్టెన్ వెళుతుండగా రోహిత్ సర్ ఆల్ ద బెస్ట్ అంటూ ఫ్యాన్స్ విషెస్ చెప్పారు. అయితే టీమ్ మేట్స్‌తో కలిసి రోహిత్ కూడా ఆదివారమే ధర్మశాలకు వెళ్లాల్సి ఉంది. కానీ అంబానీ కుమారుడి ప్రీ వెడ్డింగ్ వేడుకకు వెళ్లడం వలన్ల రోహిత్ మంగళవారం జట్టుతో కలిశాడు. ఇక భారత్‌-ఇంగ్లాండ్ మధ్య ఆఖరి టెస్టు ఈ నెల 7వ తేదీన ప్రారంభం కానుంది. ఇక ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌ను ఒక మ్యాచ్ మిగిలి ఉండగానే భారత్ చేజిక్కించుకుంది. హైదరాబాద్‌లో జరిగిన తొలి టెస్టులో టీమ్ఇండియా ఓడినప్పటికీ, తర్వాత మ్యాచ్‌ల్లో పుంజుకుంది. వరుసగా విశాఖపట్నం, రాజ్‌కోట్, రాంచీ టెస్టుల్లో నెగ్గి హ్యాట్రిక్ కొట్టింది.



# రసవత్తర పోరులో రంజీ ఫైనల్ చేరేదెవరు?

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** విదర్భ-మధ్యప్రదేశ్ మధ్య నాగ్‌పూర్ వేదికగా జరుగుతున్న రంజీ ట్రోఫీ తొలి సెమీస్ పోరు రసవత్తరంగా సాగుతోంది. నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి విదర్భ విజయానికి 4 వికెట్ల దూరంలో ఉండగా, మధ్యప్రదేశ్ 93 పరుగులు చేయాల్సి ఉంది. మరో రోజు ఆట మిగిలి ఉన్న ఈ మ్యాచ్‌లో ఏ జట్టును గెలుపు వరించేనన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. 321 పరుగుల లక్ష్య ఛేదనలో భాగంగా నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి మధ్యప్రదేశ్ 228 పరుగులకు 6 కీలక వికెట్లు కోల్పోయింది. నాగపూర్‌లోని విదర్భ క్రికెట్ అసోసియేషన్ గ్రౌండ్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో విదర్భ 170 పరుగులకు ఆలౌట్ అవగా మధ్యప్రదేశ్ 252 పరుగులు చేసింది. 82 పరుగుల తొలి ఇన్నింగ్స్ లోటుతో రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన విదర్భ 402 పరుగుల భారీ స్కోర్ సాధించింది. యశ్ రాథోడ్ (141), ఆకాశ్ వాడ్కర్ (77), అమన్ మోఖాడె (59)లు రాణించారు. ఫలితంగా విదర్భ, మధ్యప్రదేశ్ ఎదుట 321 పరుగుల లక్ష్యాన్ని నిలిచింది. భారీ ఛేదనలో భాగంగా బ్యాటింగ్ ఆరంభించిన మధ్యప్రదేశ్‌కు ఆరో ఓవర్లలోనే తొలి షాక్ తాకింది. హిమాన్షు మంత్రి (8) త్వరగానే ఔటయ్యాడు. కానీ రెండో వికెట్‌కు యశ్ దూబే (94), హర్ష్ గాలి (67)లు రెండో వికెట్‌కు 106 పరుగులు జోడించారు. ఈ జోడీని యశ్ ఠాకూర్ విడదీశాడు. ఆ తర్వాత వచ్చిన ఆటగాళ్లలో ఒక్కరు కూడా 20 పరుగులు కూడా చేయ లేదు. సాగర్ సోలాంకి (12), శుభ్‌మన్ ఎస్ శర్మ (6), వెంకటేశ్ అయ్యర్ (19)లు విఫలమయ్యారు. నాలుగో రోజు ఆట మరో మూడు ఓవర్లలో ముగుస్తుందనగా 94 పరుగులు చేసి సెంచరీ దిశగా సాగుతున్న యశ్ దూబేను సర్వతె ఔట్ చేయడంతో మధ్యప్రదేశ్ ఆరో వికెట్ కోల్పోయింది. ఇక ఆ జట్టులో మిగిలింది టెయిల్‌ఎండర్లే. ఈ నాలుగు వికెట్లను ఎంత త్వరగా తీయగలిగితే విదర్భకు అంత మంచిది. రంజీ రెండో సెమీలో తమిళనాడును ఓడించిన ముంబై ఇప్పటికే ఫైనల్ చేరిన విషయం విదితమే.

## సిక్సర్ క్యాచ్‌పట్టిన పాక్ బాల్ బాయ్!



**కరాచి:** పాకిస్థాన్ సూపర్‌లీగ్‌లో బాల్‌బాయ్ సెన్సేషనల్ క్యాచ్ పట్టాడు. బౌండరీ రోప్ ఆవతల డైవ్‌చేస్తూ ప్రొఫెషనలఖ్ క్రికెటర్ రీతిలో అద్భుతంగా బంతిని ఒడిసిపట్టాడు. ఆ క్యాచ్‌ను చూసి ఫిదా అయిన స్టార్‌క్రికెటర్ కొలిన్‌మన్రో బాల్‌బాయ్‌ను హగ్‌చేసుకుని మెచ్చుకున్నాడు. ఇస్లామాబాద్ యునైటెడ్ వర్సెస్ పెషావర్ జల్మీ మ్యాచ్‌లో ఈఘటన చోటుచేసుకుంది. పెషావర్ జల్మి ఇన్నింగ్స్‌లో రుమ్మన్ రయీస్ 19వ ఓవర్ బౌలింగ్‌చేసాడు. స్లోగా వచ్చిన ఐదో బంతిని ఆరిఫ్ యాకూబ్ డీప్ బ్యాక్‌వర్డ్ స్క్వేర్‌లెగ్ మీదుగా సిక్సర్‌గా మలిచాడు. అదేప్లేస్‌లో మన్రో ఫీల్డింగ్‌చేసాడు. బంతిని ఆపడానికిప్రయత్నించాడు. కానీ అందనంత ఎత్తులో వెళ్లింది. మరోవైపు మన్రోకు సమాంతరంగా బాల్‌బాయ్‌కూడా క్యాచ్‌కు ట్రైచేసాడు. డైవ్‌చేస్తూ క్యాచ్‌పట్టాడు. ఎంతో ఆనందంతో మునిగిపోయిన ఆ కుర్రాడితోకలిసి మన్రోకూడా సంబరాలుచేసాడు. దీనికి సంబంధించిన విడియోఎ ఇపుడు నెట్టింట్లో వైరల్ అయింది. బాల్‌బాయ్ ట్యలెంట్‌ను ప్రోత్సహించినమన్రోను నెటిజన్లు ప్రశంసిస్తున్నారు.



## మసాలా టీపై మనసుపారేసుకున్న ఎలీసాపెర్రీ!

**బెంగళూరు:** భారతీయ వంటకాల రుచికి ఫిదా కాని విదేశీయులు ఎవ్వరూ ఉండరు. ఇక్కడి బిర్యానీ, చాయ్ ఏదైనాసరే లొట్టలేసుకుని మరీ లాగించేస్తారు. ఇక క్రికెటర్లు అయితే ఇండియన్‌ఫుడ్‌ను మరీ ఇష్టంగా తింటారు. భారతీయ టీ రుచికి ఫిదా అయిన వారి జాబితాలో ఆర్సీబీ ఆల్‌రౌండర్ ఎలీసా పెర్రీకూడా చేరింద.ఇ చిన్న స్వామి స్టేడియంలో గ్లాస్‌బ్రేకింగ్ ఇన్నింగ్స్ ఆడిన పెర్రీకి ఇష్టమైన భారతీయ తేనీరు మసాలా చాయ్ అంటే పడిచచ్చిపోతోంది. ఈ స్టార్ ఆల్‌రౌండర్‌మసాలా టీపై మనసుపడింది. ఈ అంశాన్ని ఆర్సీబీ కెప్టెన్ స్మృతి మంధాన వెల్లడించింది. యూపీ వారియర్స్‌పై 23 పరుగుల విజయం తర్వాత మంధాన పెర్రీతో ముచ్చటించింది. ఆ సందర్భంగా పెర్రీమసాలా చాయ్‌తాగడనికి మంచి టైమ్ ఏదీ అంటూ మంధానను అడిగింది. నువ్వు 12 కప్పుల మసాలా చాయ్ తాగుతావేమో. భారతీయులు ఉదయం 9.30, సాయంత్రం 4 గంటలకు ఒకసారి మసాలాటీ తాగుతారు. రోజుకు రెండుకప్పులు సరిపోతుంది. కానీ నువ్వేమో 12 కప్పులు స్వాహాచేస్తున్నావ్.చలకిపై అన్ని కప్పులు మసాలా చాయ్ తాగబాకు ప్లీజ్ అంటూ మంధాన చెప్పింది. దాంతో పెర్రీసైతం ఒకే అన్నట్లు నవ్వేసింది.ఆమె కొట్టిన సిక్సర్ ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌కు ఇచ్చే కారు అద్దాన్ని పగులగొట్టింది.



## రెండోరౌండ్‌కు దూసుకువెళ్లిన భారత్ బ్యాడ్మింటన్ స్టార్లు!

**ప్యారిస్:** ఫ్రెంచ్ ఓపెన్ సూపర్ 750 బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత పురుషులజోడీ సాత్విక్ చిరాగ్‌లతోపాటు మహిళల ద్వయం ట్రీసా జాలీ గాయత్రి గోపీచంద్‌ల జోడీ రెండో రౌండ్‌కు దూసుకువెళ్లింది. ప్యారిస్ వేదికగా జరుగుతున్న ఈ సూపర్750 ఛాంపియన్‌షిప్‌లో తొలిరౌండ్‌లో పురుఝుల సోడీ మలేసియా ప్లేయర్లను ఓడించింది.

మహిళా జోడీ భారత్‌కే చెందిన క్రాస్టో, పొన్నప్పలనే ఓడించింది. పురుషుల డబుల్స్‌లో వరల్డ్‌నంబర్‌వన్ జోడీ చిరాగ్ సాత్విక్‌లు తొలిరౌండ్‌లో 21-13, 24-22 తేడాతోమలేసియాకు చెందినమ్యాన్‌వీ చోంగ్ కైవున్ టీలను ఓడించింది. గత ఎనిమిది మ్యాచ్‌లలో మలేసియా ఆటగాళ్లతో చిరాగ్ సాత్విక్‌లకు ఇది ఐదో గెలుపు. ఇకట్రీసా గాయత్రి ద్వయం 16-21, 21-19, 21-17 తేడాతో తనీషా క్రాస్టో పొన్నప్పలను ఓడించింది. తొలిరౌండ్‌లో ఓడిన ట్రీసాగాయత్రిలు తర్వాత రెండు రౌండ్లలో పుంజుకుని విజయం సాధించింది. సింగిల్స్ ఈవెంట్స్‌లో భారత్ తరపున లక్ష్యసేన్, ప్రియాన్షుఉ రజావత్‌లు తొలిరౌండ్ ఆడనున్నారు.

## అండర్-13లో చెలరేగుతున్న రొనాల్డో జూనియర్!

**లిస్బన్:** స్టార్ ఫుట్‌బాలర్ క్రిస్టియానో రొనాల్డో తన ఆటతో కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకుంటే ఆతడి కుమారుడు క్రిస్టియానో జూనియర్‌కూడా సాకర్ ఆటలో ఆరితేరాడు. క్రిస్టియానో జూనియర్ ఆల్‌నస్రీ క్లబ్ తరపున తొలి టైటిల్ గెలిచాడు. ఆల్‌నస్రీజట్టు అండర్13 క్లబ్ ట్రోఫీ గెలవడంలో కీలకపాత్రపోషించాడు. దాంతో రొనాల్డో పుత్రోత్సాహంతో పొంగిపోతున్నాడు. అభిమానులు కూడా తండ్రీ కొడుకులు ఒకే క్లబ్‌తరపున ఇరగదీస్తున్నారు అంటూ కామెంట్లు పెడుతున్నారు. తండ్రి లాగానే క్రిస్టియానో జూనియర్ కూడా ఏడో నంబర్ జెర్సీతో ఆడాడు. అండర్13 జట్టులో కీలక ఆటగాడిగా ఎదిగాడు. ఈ మధ్యే ఒహద్‌జ ట్టుతో జరిగిన మ్యాచ్‌లోక్రిస్టియానో అదరగొట్టాడు. దాంతో అల్‌నస్రీక్లబ్ 4-1తో గెలుపొంది అండర్ 13 టైటిల్ విజేతగా వచ్చింది. ప్రపంచంలోని మేటి సాకర్ ఆటగాడయిన రొనాల్డోకు ఈమధ్య భారీ షాక్ తగిలింది.మైదానంలో అసభ్యంగా ప్రవర్తించినందుకుగాను ఆతడిపై ఒక మ్యాచ్ నిషేధం పడింది. అంతేకాకుండా రెండు లక్షల జరిమానా కూడా చెల్లించనున్నాడు. సౌదీ అరేబియా లీగ్‌లోభాగంగా ఫిబ్రవరి 25న ఆల్‌నస్రీ ఆల్‌షాబాద్‌జ ట్లు తలపడ్డాయి. మ్యాచ్‌సమయంలో కొందరు మెస్సీ మెస్సీ అంటూ నినాదాలుచేసారు. కోపంతో ఊగిపోయిన రొనాల్డో వారివైపు తన పురుషాంగంచూపిస్తూ మీరు ఏమీ పీకలేరనే అర్థం వచ్చేటట్లు ఫోజులిచ్చాడు. దీనితో ఆల్‌షాదాబ్‌క్లబ్ ఆతడిపై సౌదీ లీగ్‌క్రమశిక్షణ, ఎథిక్స్‌కమిటీకి ఫిర్యాదుచేసింది. రొనాల్డోపై ఒకమ్యాచ్ నిషేధంతోపాటు పదివే లసౌదీ రియాల్స్‌ను జరిమానాగా విధించింది. అలాగే అల్‌షాబాద్‌జట్టుకు 20 వేల సౌదీ రియాల్స్ చెల్లించాల్సిందిగా రొనాల్డోను ఆదేశించింది.

# చైనా రక్షణ బడ్జెట్ రూ.18.66 లక్షల కోట్లు

**బీజింగ్, మార్చి 5:** చైనా తమ రక్షణ బడ్జెట్‌ను వార్షిక ప్రాతిపదికన 7.2 శాతం నుంచి 232 బిలియన్ డాలర్లకు చేర్చింది. తైవాన్‌తో ఘర్షణ వాతావరణం, భారత సరిహద్దుల్లో ఉద్రిక్తతలు, దక్షిణ చైనా సముద్రంలో ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో రక్షణ శాఖకు కేటాయింపులు పెంచడం విశేషం. క్రితం యేడాది చైనా ఈ రంగానికి 225 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.18.66 లక్షల కోట్లు కేటాయించింది. భౌగోళిక విస్తరణ కాంక్షతో దురాక్రమణలకు పాల్పడుతున్న చైనా పలు పొరుగు దేశాలతో సరిహద్దు వివాదాలు ఎదుర్కొంటున్న విషయం విదితమే. మరోవైపు ప్రస్తుతం స్వతంత్రంగా ఉన్న తైవాన్‌ను తమ భూభాగంలో కలిపేసుకోవాలని ఉవ్విళ్లూరు తోంది. అందుకోసం సైనిక చర్యకైనా సిద్ధమంటూ పలుసార్లు స్పష్టమైన సంకేతాలిచ్చింది. దక్షిణ చైనా సముద్ర జలాల్లో మెజారిటీ వాటా తమదేనని వాదిస్తోంది. ఫిలిప్పీన్స్, వియత్నాం, మలేషియా, బ్రూనై, తైవాన్ దీన్ని తోసిపుచ్చుతున్నా యి. దీనిపై ఇటీవల ఫిలిప్పీన్స్, చైనా మధ్య ఉద్రిక్తతలు కూడా చెలరేగాయి. ప్రపంచంలో రక్షణ రంగానికి అత్యధిక కేటాయింపులు చేస్తున్న దేశంగా అమెరికా కొనసాగుతోంది. ఈ యేడాది అగ్రరాజ్యం 840 బిలియన్ డాలర్లు కేటాయించింది. తర్వాత స్థానం చైనాదే. భారత్ ఇటీవల ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్‌లో రక్షణ శాఖకు రూ.6,21,541 కోట్లు కేటాయించింది. ఈ యేడాది చైనా ఆర్థిక వృద్ధి లక్ష్యాన్ని ఐదు శాతంగా నిర్దేశిస్తున్నట్లు ప్రీమియర్ లీ కియాంగ్ వెల్లడించారుఅందుకు ఊతమిచ్చేలా ప్రభుత్వ వ్యయాలు ఉంటాయని స్పష్టం చేశారు. మూలధన ఖర్చుల కోసం 2024 సహా వచ్చే కొన్నేళ్ల పాటు యేటా దీర్ఘకాల ప్రత్యేక ప్రభుత్వ బాండ్ల ద్వారా 139 బిలియన్ డాలర్లు సమీకరిస్తామని చెప్పారు.



దాదాపు మూడు వేల మంది 'నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్' ప్రతినిధులు, 2వేల మంది అడ్వైజరీ బాడీ సభ్యులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. నేషనల్ కాంగ్రెస్ సమావేశాలు యేటా వారం పాటు జరుగుతాయి. దీంట్లో చైనా కమ్యూనిస్టు పార్టీ తమ విధానాలు, లక్ష్యాలను తెలియచేస్తుంది.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ సూచీలు

**ముంబై, మార్చి 5:** దేశీయ స్టాక్ సూచీలు మంగళవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం ఒడుదుడుకుల్లో ప్రారంభమైన సూచీలు, చివరికి అదే ధోరణిని కనబరచాయి. ప్రధాన సూచీలు నష్టాల్లో ముగియగా, ఐటి, ఎఫ్ఎంసిజి కంపెనీల షేర్లు మార్కెట్లను కిందకు లాగాయి. ఇదే క్రమంలో ఆటో, రియాల్టీ స్టాక్స్ ర్యాలీని కొనసాగించాయి. చివరికి సెన్సెక్స్ 195 పాయింట్లు క్షీణించి 73,677 పాయింట్లకు చేరగా, నిఫ్టీ 49 పాయింట్లు నష్టపోయి 22,356 పాయింట్ల వద్ద నిలిచింది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంకు సూచి మాత్రం 125 పాయింట్ల పురోగతితో పాజిటివ్ క్లోజ్ నమోదు చేయగా, నిఫ్టీ మిడ్‌క్యాప్‌సూచి స్వల్పంగా 134 పాయింట్లను కోల్పోయింది. మార్కెట్లు ముగిసే సమయానికి కీలక సూచీలు మంగళవారం తమ నష్టాలను తగ్గించుకున్నాయి. ఎన్ఎస్ఇలో టాటా మోటార్స్, ఎయిర్‌టెల్, బజాజ్ ఆటో, ఎస్‌బిఐ, ఒఎన్‌జిసి, సన్‌ఫార్మా, కోల్ ఇండియా, ఎన్‌టిపిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐషర్ మోటార్స్, బిపిసిఎల్, మారుతి సుజుకి, ఇండస్ ఇండ్ బ్యాంకు, సిప్లా, టైటాన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, అదానీ ఎంటర్ ప్రైజెస్, అపోలో హాస్పిటల్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, దివీస్ ల్యాబ్ కంపెనీల షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇదేక్రమంలో బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, ఇన్ఫోసిస్, నెస్లే ఇండియా, టిసిఎస్, ఎస్‌బిఐ లైఫ్, ఎల్‌టిఐఎమ్, విప్రో, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, అల్ట్రాటెక్ సిమెంట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, టెక్ మహీంద్రా, ఎల్‌టి, టాటా స్టీల్, ఐటిసి, రిలయన్స్ ఇండస్ట్రీస్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హీరో మోటార్స్, ఏసియన్ పెయింట్స్, యాక్సిస్ బ్యాంకు వంటిషేర్లు నష్టాల్లో ముగిసాయి.



## స్వచ్ఛంద లేఆఫ్స్ దిశగా ఐబిఎం..

**ముంబై, మార్చి 5:** కరోనా తర్వాత ఉద్యోగుల పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. ఉద్యోగం ఎప్పుడు ఊడుతుందో తెలియని సందిగ్ధంలో కొనసాగుతు న్నారు. అంతర్జాతీయ దిగ్గజ సంస్థల నుంచి స్టార్టప్స్ వరకు పలు సంస్థలు సిబ్బందికి ఉద్వాసన పలికి ఖర్చులు మిగుల్చుకోవాలని చూస్తున్నాయి. తాజాగా ఐబిఎం ఓ కొత్త కాన్సెప్ట్‌తో ముందుకొచ్చింది. ఐబిఎం తీసుకున్న నిర్ణయం ఇప్పుడు ఐటి రంగంలో సంచలనంగా మారింది. భవిష్యత్తులో గొప్ప మార్పుకు ఇది నాందిగా భావిస్తున్నారు. ఉద్యోగుల తొలగింపులపై ఇష్టారీతిగా వ్యవహరించకుండా, స్వచ్ఛంద లేఆఫ్స్ దిశగా సిబ్బందిని ప్రోత్సహిసోంది. కంపెనీ ప్రకటించనున్న మరో రౌండ్ లేఆఫ్స్‌కు బాధితులను ఇదే పద్ధతిలో సెలక్ట్ చేస్తోంది. ఈ తొలగింపుల వల్ల యూరప్ ఉద్యోగులు ప్రభావితం అవుతారని తెలుస్తోంది. గతనెలలో నాలుగు త్రైమాసిక ఫలితాల సమయంలో కంపెనీ లేఆఫ్స్ ప్రకటించింది. ఇది కేవలం ఆర్థికపరమైన నిర్ణయంగానే కాకుండా వనరుల సమతుల్యతగా చూడాలని పేర్కొంది. ఐబిఎం సిఎఫ్ఒ జేమ్స్ కవనాగ్ మాట్లాడుతూ, 2024 చివరి నాటికి మూడు బిలియన్ డాలర్ల వార్షిక సేవింగ్స్ కంపెనీ లక్ష్యమని తెలిపారు. ఈ కోతల్లో 80శాతం ఎంటర్‌ప్రైస్ ఆపరేషన్స్ అండ్ సపోర్ట్ మరియు



క్యు2సి మిషన్‌లతో పాటు ఫైనాన్స్ అండ్ ఆపరేషన్స్ విభాగాల్లో ఉండనున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. దాదాపు 50శాతం వర్క్‌ఫోర్స్ తగ్గింపు లక్ష్యంతో యూరప్ అంతటా పలు స్థాయిల్లో సిబ్బందిని ఐబిఎం నిర్ణయం ప్రభావితం చేయనుంది. తొలగింపుల విషయంలో మొదట స్వచ్ఛందంగా ముందుకొచ్చే వారిని పరిగణనలోకి తీసుకోవాలని కంపెనీ భావిస్తోంది. ఎఐ సహా హైబ్రిడ్ క్లౌడ్ విభాగాల్లో సిబ్బందిని సమలేఖనం చేసే దిశగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు సంస్థ తెలిపింది.

## ఇకపై చాట్‌జిపిటిలో సమాధానాలూ వినొచ్చు!

**ముంబై, మార్చి 5:** ప్రముఖ కృత్రిమ మేధ చాట్‌బాట్ చాట్‌జిపిటి ప్లాట్‌ఫామ్‌లో ఓపెన్‌ఏఐ మరో ఫీచర్‌ను ప్రవేశపెట్టింది. 'రీడ్ ఏ లౌడ్' పేరిట వచ్చిన ఈ ఫీచర్ సమాధానాలను బయటకు పెద్దగా చదువుతుంది. ఫోన్ చూసి టెక్ట్స్ చదవలేని పరిస్థితిలో ఉన్నప్పుడు ఇది ఉపయోగకరంగా ఉంటుంది.వెబ్ వెర్షన్‌తో పాటు ఐఒఎస్, ఆండ్రాయిడ్ యాప్స్‌లోనూ ఇది అందుబాటులోకి వచ్చింది. 'రీడ్ ఏ లౌడ్' ఫీచర్ జిపిటి-4, జిపిటి-3.5 మోడళ్లలోనూ పనిచేస్తుంది. మొత్తం 37 భాషల్లోని టెక్ట్స్‌ను ఇది చదవగలదు. భాషను తనకు తానే గుర్తించగలుగుతుంది. మొబైల్ యాప్‌లలో టెక్ట్స్‌పై క్లిక్ చేసి పట్టుకుంటే ఆప్షన్స్‌లో 'రీడ్ ఏ లౌడ్' ఆప్షన్ కనిపిస్తుంది. దాన్ని ఎంపిక చేసుకుంటే ఫీచర్ యాక్టివేట్ అవుతుంది. వెబ్‌వెర్షన్‌లో చాట్‌జిపిటి ఇచ్చే సమాధానం కింద స్పీకర్ గుర్తు కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేస్తే సరిపోతుంది. చాట్‌జిపిటి వాడుకను మరింత సులభంగా మార్చడంలో భాగంగా ఓపెన్‌ఏఐ అనేక ఫీచర్లను తీసుకొస్తోంది. ఇప్పటికే వాయిస్‌తో కమాండ్లను ఇచ్చే ఆప్షన్‌ను ప్రవేశపెట్టిన విషయం విదితమే. తాజాగా వచ్చిన 'రీడ్ ఏ లౌడ్'తో వాటిని వినవచ్చు. ఇతర ఏఐ మోడళ్లు కూడా క్రమంగా ఈ తరహా ఫీచర్లను తీసుకొస్తున్నాయి.



## వాణిజ్యం

## మస్క్‌ను దాటేసిన బెజోస్

**వాషింగ్టన్, మార్చి 5:** టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ప్రపంచ కుబేరుల జాబితాలో తొలి స్థానాన్ని కోల్పోయారు. దాన్ని అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ దక్కించుకున్నారు. గత తొమ్మిది నెలలుగా సంపన్నుల జాబితాలో మస్క్ మొదటి స్థానంలో ఉన్నారు. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్ ఇండెక్స్ తాజా నివేదిక ప్రకారం జెఫ్ బెజోస్ సంపద విలువ 200 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇక మస్క్ సంపద 198 బిలియన్ డాలర్లుగా పేర్కొంది. మూడో స్థానంలో ఫ్రెంచ్ వ్యాపారవేత్త బెర్నార్డ్ ఆర్నాల్ట్, నాలుగులో మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్, ఐదులో బిల్ గేట్స్ ఉన్నారు. గతేడాది మస్క్ 31 బిలియన్ డాలర్ల సంపదను కోల్పోగా, అదే సమయంలో బెజోస్ సంపద విలువ 23 బిలియన్ డాలర్లు పెరిగింది. మరోవైపు టెస్లా షేర్ల విలువ 2021తర్వాత 50శాతం మేర తగ్గింది. షాంఘైలోని ఫ్యాక్టరీ ఆశించిన స్థాయిలో ఎగుమతులు చేయలేకపోవడంతో సోమవారం మరోసారి కంపెనీ షేర్లు నష్టాలను చవిచూశాయి. గత నెలలో టెస్లా బోర్డు డైరెక్టర్లు నిర్ణయించిన 55 బిలియన్ డాలర్ల భారీ వేతన ప్యాకేజీ అందుకునేందుకు మస్క్ అనర్హుడని డెలావేర్ కోర్టు ఆదేశాలిచ్చింది. ఇది ఆయన సంపద విలువ తగ్గ డానికి మరో కారణ మని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అమెజాన్‌లో 9శాతం వాటా బెజోస్ సొంతం. గత నెలలో ఆయన 8.5 బిలియన్ డాలర్ల విలువ కలిగిన 50 మిలియన్ షేర్లను అమ్మేశారు. కరోనా సమయం నుంచి ఆన్‌లైన్ షాపింగ్ చేసే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. దీంతో అప్పటి నుంచి అమెజాన్ క్రమంగా వృద్ధిని సాధిస్తోంది. ఈ జాబితాలో భారతీయ బిలియనీర్ ముఖేష్ అంబానీ 115 బిలియన్ డాలర్ల సంపదతో 11వ స్థానంలో, 104 బిలియన్ డాలర్లతో గౌతమ్ అదానీ 12వ స్థానంలో ఉన్నారు.



## ప్లాటినం ఇండస్ట్రీస్ లిస్టింగ్ భేష్

**ముంబై, మార్చి 5:** బిఎస్ఇలో కంపెనీ షేర్లు బలమైన ఆరంభాన్ని నమోదు చేశాయి. ఈ క్రమంలో ఒక్కో షేర్ 33శాతం కంటే ఎక్కువ ప్రీమియంరేటు రూ.228 వద్ద జాబితా అయ్యి మొదటి రోజే పెట్టుబడిదారులకు సూపర్ లాభాలను అందించింది. అలాగే ఎన్ఎస్ఇలో 31 శాతం కంటే ఎక్కువ ప్రీమియంతో రూ.225 వద్ద జాబితా చేయపడ్డాయి. ఇష్యూ సమయంలో కంపెనీ దరఖాస్తుదారులకు షేర్లను గరిష్ట ప్రైస్ బ్యాండ్ ధర రూ.171 వద్ద విక్రయించింది. మార్కెట్‌లో అద్భుతమైన లిస్టింగ్ తర్వాత ప్లాటినం ఇండస్ట్రీస్ షేర్లలో మరింత పెరుగుదల కనిపించింది. లిస్టింగ్ తర్వాత బిఎస్ఇలో షేర్లు 3శాతం కంటే ఎక్కువ పెరిగి రూ.237కి చేరుకున్నాయి. ఎన్ఎస్ఇలో కూడా 3శాతం కంటే ఎక్కువ పెరుగుదలతో రూ.233 వద్ద కొనసాగుతున్నాయి. ఇన్వెస్టర్ల కోసం లాట్ పరిమాణాన్ని కంపెనీ 87షేర్లుగా నిర్ణయించింది. ఈ క్రమంలో ఒక లాట్ కొనుగోలుకు వాస్తవానికి రిటైల్ పెట్టుబడిదారులు ఏకంగా రూ.14,877 పెట్టుబడిగా పెట్టారు. ప్లాటినం ఇండస్ట్రీస్ ఐపిఒ మొత్తం 98.99 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. కంపెనీ ఐపిఒలో రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 50.92 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ కేటగిరీ 141.79 రెట్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్స్‌కోటా 151 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ప్లాటినం ఇండస్ట్రీస్ పబ్లిక్ ఇష్యూ మొత్తం పరిమాణం 235.32 కోట్ల రూపాయలు విజయవంతంగా మంగళవారం పూర్తైంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.